/manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్ | ఆదివారం • 12-3-2023 • సంపుటి:7 • సంచిక:41 • పేజీలు:12 • వెల:రూ.5

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

ఫాల్గుణ మాసం, ఆదివారం, తిథి : పంచమి రా.10.01 వరకు, నక్షత్రం: స్వాతి, ఉ :8.00 వరకు, వర్జ్యం: మ.01.41-03.18 వరకు, దుర్ముహూర్తం: సా.04.46-05.34 వరకు, రాహుకాలం: సా.4.52-6.21 వరకు


## తండ్రి చేతిలో లైంగిక వేధింపులకు గురయ్యా

ఢిల్లీ మహిళా కమిషన్ అధ్యక్షురాలు స్వాతి మాలివాల్



2

## జమ్మూలో ఆస్తిపన్ను వివాదం

జమ్మూ బంద్ పాటించిన ప్రజలు

లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా తీరుపై ఆగ్రహం

2




# ముగిసిన ఈడి విచారణ

## లిక్కర్ స్కామ్‌లో ఈడీ ముందుకు ఎమ్మెల్సీ కవిత

- తిరిగి 16న మరోమారు విచారణకు రావాలని ఆదేశాలు
- దాదాపు ఎనిమిదిన్నర గంటలపాటు విచారణ
- పిళ్లై తదితరుల సమాచారం మేరకు ప్రశ్నల పరంపర
- లిక్కర్ స్కామ్‌తో సంబంధం లేదని స్పష్టం చేసిన కవిత?
- విచారణ అనంతరం నేరుగా కెసిఆర్ నివాసానికి పయనం
- కవితకు మద్దతుగా ఢిల్లీలోనే మకాం వేసిన మంత్రులు, బిఆర్ఎస్ నేతలు



న్యూఢిల్లీ, మార్చి 11 (మనం న్యూస్): దేశ వ్యాప్తంగా ప్రకంపనలు సృష్టించిన ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఈడీ విచారణ ముగిసింది. ఈ నెల 16న మళ్లీ విచారణకు రావాలని కవితకు నోటీసు లిచ్చినట్లు సమాచారం. సాయంత్రం 5.30 గంటలకే విచారణ ముగియాల్సి ఉండగా.. అనూహ్యంగా ఆ సమ యాన్ని పెంచారు. రూల్ ప్రకారం మహిళలను సాయంత్రం 6 వరకు మాత్రమే విచారించాల్సి ఉన్నా, సమయం దాటి నా కవితను ఈడీ బయటకు పంపలేదు. ఈడీ వైఖరితో బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళనలో పడ్డాయి. అయితే.. కవిత బయటికి రాగానే.. బీఆర్ఎస్ శ్రేణులు హ్యాపీగా ఫీలయ్యి ఈలలు, కేకలు, నినాదాలతో హోరెత్తించాయి ..మిగతా 2లో

## ఇంటి నుంచే ఓటు

తొలిసారిగా కర్ణాటక ఎన్నికల్లో ప్రారంభం

సీనియర్ సిటిజన్లు, వికలాంగులు ఇంటి నుంచే ఓటేయవచ్చు!

కావాలనుకునేవారు ఈ వెసలు బాటును వినియోగించుకోవచ్చు: రాజీవ్ కుమార్



బెంగళూరు, మార్చి 11 : ఇంటి నుంచే ఓటేసే సదుపాయాన్ని ప్రవేశపెట్టిన కేంద్ర ఎన్నికల సంఘం ఇకపై కొన్ని వర్గాల ప్రజ లు ఇంటి నుంచే ఓటు వేసే అవకాశాన్ని కల్పించబోతోంది భారత ఎన్నికల సంఘం. 80 ఏళ్లకు పైబడిని వారు ఇకపై ఇంటి నుంచే ఓటేసే విధంగా నిర్ణయం తీసుకుంది. ఈ పద్ధతిని తొలిసారిగా కర్ణాటక ఎన్నికల్లో తీసుకురాబోతున్నారు. మరికొన్ని రోజుల్లో కర్ణాటక ఎన్నికలు జరగబోతున్నాయి. ఈ నేపథ్యంలో 80 ఏళ్లకు పైబడిన వారు, వికలాంగులకు ఇంటి నుంచే ఓటేసే సదుపాయాన్ని ప్రవేశపెట్టినట్లు కేంద్ర ఎన్నికల ..మిగతా 2లో

## దానికి ఏదైనా మందు ఉందా?..

### రాహుల్‌కు ఉపరాష్ట్రపతి స్ట్రాంగ్ కౌంటర్!



న్యూఢిల్లీ, మార్చి 11: పార్లమెంటు ప్రతిష్ట పునరుద్ధరణకు ఏదైనా మెడిసన్ ఉందా? అని ఉపరాష్ట్రపతి, రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్ఖడ్ కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీని పరోక్షంగా ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఉత్తరప్రదేశ్‌లోని మీరట్‌లో శనివారం నాడు జరిగిన ఆయుర్వేద ఈవెంట్లో ఆయన మాట్లాడుతూ, పార్లమెంటులో కొన్ని మైక్రోఫోన్లను స్విచ్ఆఫ్ చేస్తున్నారనడం పూర్తిగా అవాస్తవమని చెప్పారు. కొందరు వ్యక్తులు ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలోని పార్లమెంటులో మైకులు పని చేయవంటూ మాట్లాడుతున్నారని, ఇంత కంటే అసత్యం మరొకటి ఉండదని రాహుల్ పేరును నేరుగా ప్రస్తావించకుండా ధన్ఖడ్ అన్నారు. ఇటీవల లండన్ హౌస్ ఆఫ్ కామన్స్‌లోని గ్రాండ్ కమిటీ రూంలో భారత్ సంతతికి చెందిన ప్రతిపక్ష లేబర్ పార్టీ ఎంపీ వీరేంద్ర శర్మ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో రాహుల్ మాట్లాడుతూ, మోదీ ప్రభుత్వం పార్లమెంటులో విపక్షాల గొంతు నొక్కేస్తోందని ఆరోపించారు. ''మా మైకులు పని చేయవా అంటే చేస్తాయి. అవి అవుట్ ఆఫ్ ఆర్డర్ కాదు. కానీ వాటిని స్విచాన్ చేయలేం. నేను మాట్లాడేటప్పుడు ఈ అనుభవం నాకు చాలాసార్లే ఎదురైంది'' అని తెలిపారు. నోట్ల రద్దు, జీఎస్టీ, చైనా సైన్యం చొరబాటు ఇలా అనేక అంశాలపై పార్లమెం టులో మాట్లాడడానికి తమను అనుమతించలేదని చెప్పారు. లోతైన చర్చలు జరిగే వేదికగా పార్లమెంటు తనకు గుర్తుందని, కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదని తెలిపారు. భారతదేశానికి చెందిన ఓ నాయకుడు కేంబ్రిడ్జి యూనివర్సిటీకి వచ్చి మాట్లాడగలడని, కానీ భారత్లోనే ఓ యూనివర్సిటీలో మాత్రం మాట్లాడలేడని అన్నారు. కాగా, రాహుల్ గాంధీ భారతదేశ ప్రతిష్టను విదేశాల్లో దెబ్బ తీసేలా మాట్లాడారంటూ పలువురు బీజేపీ నేతలు విమర్శలు సంధించగా, ఉపరాష్ట్రపతి సైతం తాజాగా విరుచుకుపడ్డారు.''రాజ్యసభ ..మిగతా 2లో

## ప్రతిపక్షమే లేని దేశమే బీజేపీ లక్ష్యం

అధికార పార్టీపై ఆప్ ఎంపీ ఆగ్రహం




న్యూఢిల్లీ, మార్చి 11: దేశవ్యాప్తంగా ప్రతి పక్ష నేతలను తప్పుడు కేసుల్లో ఇరికిస్తూ వారిపైకి కేంద్ర దర్యాప్తు సంస్థలను ఉసిగొల్పుతున్న కేంద్రంలోని బీజేపీ సర్కారుపై ఆమ్ ఆద్మీ పార్టీ మరోసారి విరుచుకుపడింది. దేశంలో ప్రతిపక్షం అనేదే లేకుండా చేయాలన్నదే బీజేపీ ప్రధాన లక్ష్యమని ఆప్ ఎంపీ రాఘవ్చద్దా మండిపడ్డారు. దేశంలో ఒకటే పార్టీ, ఒకే నాయకుడు ఉండాలని బీజేపీ కోరుకుంటున్నదని ఆయన ..మిగతా 2లో

# బండి సంజయ్ వ్యాఖ్యల దుమారం

- మండిపడ్డ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు
- సుమోటాగా స్వీకరించిన మహిళా కమిషన్
- ఢిల్లీలో బండి దిష్టిబొమ్మ దహనం చేసిన శ్రేణులు
- రాజ్‌భవన్ ముందు మేయర్ తదితరుల ఆందోళన
- రాజ్‌భవన్ గేటుకు వినతిపత్రం అతికింపు
- అంబేడ్కర్ విగ్రహానికి వినతి పత్రం అందచేత
- తక్షణం క్షమాపణలు చెప్పాలని మహిళా నేతల డిమాండ్



హైదరాబాద్/న్యూఢిల్లీ, మార్చి 11 (మనం న్యూస్): బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితపై తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారాన్ని రేపుతున్నాయి. సంజయ్ చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నాయకులు తీవ్రస్థాయిలో మండిపడు తున్నారు. ఈ నేపథ్యంలోనే రాష్ట్ర మహిళా కమిషన్ బండి సంజయ్ పై సీరియస్ అయ్యింది. బండి చేసిన వ్యాఖ్యలను సుమోటోగా తీసుకుంటున్నట్లు మహిళా కమిషన్ తెలిపింది. దీనిపై వెంటనే విచారణ ప్రారంభించాలని డీజీపీని ఆదేశించింది. బండి చేసిన వ్యాఖ్యలు మహిళల గౌరవాన్ని కించపరిచేలా ఉన్నాయని మండిపడింది. ఈ మేరకు ఆయనకు నోటీసులు జారీ చేసి.. వ్యక్తిగతంగా హాజరు కావాలని ఆదేశించనున్నట్లు తెలుస్తోంది ..మిగతా 2లో

# బిజెపిలోకి మాజీ సీఎం.. !

## ఢిల్లీ అగ్రనేతలతో చర్చలు.. జాతీయ స్థాయిలో కీలక పదవి?



హైదరాబాద్/న్యూఢిల్లీ, మార్చి 11 : తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లో కీలక మలుపు చోటు చేసు కుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత కిరణ్ కుమార్ రెడ్డి ఆ పార్టీని వీడనున్నారనే ప్రచారం జోరందుకుంది. కొంత కాలంగా ఆయన రాజకీయాలకు దూరంగా ఉంటూ వస్తున్నారు. తిరిగి ఆయన క్రియాశీలక రాజకీయాల్లోకి రావాలని భావిస్తున్నారు. ఈ క్రమం లోనే కాంగ్రెస్‌కు గుడ్ బై చెప్పి బిజెపిలోకి చేరను న్నట్టు తెలుస్తోంది. ఈ విషయం సోషల్ మీడియా లో ప్రముఖంగా మారింది. ఆదివారం హైదారాబాద్‌కు బిజెపి అగ్రనేత అమిత్ షా రానున్నారు. ఇప్పటికే బిజెపి అగ్రనేతలు కిరణ్ కుమార్ రెడ్డితో చర్చలు జరిపినట్టుగా సమాచారం. అమిత్‌షాతో మాజీ సిఎం కిరణ్ కుమార్‌రెడ్డి భేటీ అయ్యే అవకాశం ఉంది. ఆయన సమక్షంలోనే కిరణ్కుమార్ రెడ్డి కాషాయ కండువా కప్పుకోనున్నారు. కిరణ్ కుమార్ రెడ్డికి పార్టీలో ఏ పదవి ..మిగతా 2లో

## మహారాష్ట్రలో ప్రతిరోజు ఎనిమిది మంది రైతులు మృతి

ఎన్సిపి నేత అజిత్ పవార్ ఆవేదన



ముంబై : మహారాష్ట్రలో ప్రతిరోజూ ఎనిమిది మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుని మృతి చెందుతున్నారని ఎన్సిపి నేత అజిత్ పవార్ ఆవేదన వ్యక్తం చేశారు. గత బిజెపి ప్రభుత్వం కన్నా ఏక్నాథ్ షిండే ప్రభుత్వం లోనే రైతుల ఆత్మహత్యలు పెరిగాయని, తక్షణమే షిండే ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయన శాసనసభా సమావేశాల్లో ..మిగతా 2లో

# నోటీసులు వస్తే హాజరవుతా

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్

హైదరాబాద్, మార్చి 11 (మనం న్యూస్) : బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితపై బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ వ్యాఖ్యలను సుమోటోగా స్వీకరించిన రాష్ట్ర మహిళా కమిషన్.. విచారణ జరపాలని డిజిపిని ఆదేశించింది. ఈ మేరకు ఆయనకు నోటీసులు జారీ చేసి.. వ్యక్తిగతంగా హాజరుకావాలని ఆదేశించనున్నట్లు తెలిపింది. ఈ నేపథ్యంలో బండి సంజయ్ స్పందించారు. తనకు ఇంకా మహిళా కమిషన్ నుంచి నోటీసులు అందలేదన్నారు. ఒకవేళ నోటీసులు వస్తే.. తప్పకుండా కమిషన్ ఎదుట విచారణకు హాజరవుతానని ప్రకటించారు. మరోవైపు బిఆర్ఎస్ నేతల ఆందోళనల నేపథ్యంలో నాంపల్లిలోని బిజెపి రాష్ట్ర కార్యాలయం వద్ద పోలీసులు పెద్ద ఎత్తున మోహరించారు.



### వందల కోట్ల అవినీతి జరిగింది : తరుణ్‌చుగ్

మద్యం కుంభకోణంలో వందల కోట్ల అవినీతి జరిగిందని బిజెపి రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్ తరుణ్ చుగ్ ఆరోపించారు. దర్యాప్తు సంస్థలకు సోనియాగాంధీ అయినా, ..మిగతా 2లో

# 16నుంచి భట్టి పాదయాత్ర



హైదరాబాద్, మార్చి 11 (మనం న్యూస్):హాథ్ సే హాథ్ జోడో యాత్రలో భాగంగా కాంగ్రెస్ నేత, సీఎల్పీ లీడర్ భట్టి విక్రమార్క పాదయాత్ర చేపట్టనున్నారు. ఈ మేరకు షెడ్యూల్ రిలీజ్ అయింది. మార్చిల 16 నుంచి భట్టి పాదయాత్ర మొదలు కానుంది. జూన్ 15 వరకు పాదయాత్ర కొన సాగుతుంది. నిర్మల్ జిల్లా బజార్ హత్నూర మండలం పిర్పి నుంచి ప్రారంభమై.. ఖమ్మం జిల్లాలో ముగియనుంది. మొత్తం 91 రోజులు, 39 నియోజకవర్గాలు, 1,365 కిలోమీటర్లు భట్టి విక్రమార్క పాదయాత్ర చేయనున్నారు.

## రావణాసురుడిగా నరేంద్ర మోడీ

### పోస్టర్లతో విమర్శలకు తెరతీసిన బిఆర్ఎస్




హైదరాబాద్, మార్చి 11 (మనం న్యూస్): బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఇడి విచారణకు వ్యతిరేకంగా ఆ పార్టీ నేతలు వినూత్నంగా నిరసన తెలిపారు. టీవీలో వచ్చే అడ్వర్టైజ్‌మెంట్ మాదిరిగా బిఆర్ఎస్ నేతలు వాల్‌పోస్టర్లను అంటించారు. ఇక ఏకంగా ప్రధాని నరేంద్ర మోడీని రావణాసురుడిగా చూపిస్తూ పెద్ద కటౌట్ పెట్టారు. ఆ కటౌట్‌లో 'ప్రజాస్వామ్యాన్ని నాశనం చేసేవాడు, వంచనకు తాత లాంటివాడు' అని కొటేషన్స్ ఉన్నాయి ..మిగతా 2లో

## మంచిమాట

జీవితం ఎల్లప్పుడూ ఒక్కలా ఉండదు. దారి పొడవునా పూలు, ముళ్ళు ఉంటూనే ఉంటాయి తప్పించుకోవడం ఎవరికీ సాధ్యం కాదు.

శుభోదయం

## కేసీఆర్ ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే

# ఆత్మగౌరవంతో బతికే రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు

- చక్కెర ఫ్యాక్టరీ నడపలేని వారు రాష్ట్రాన్నెలా పాలిస్తారు
- పసుపు బోర్డు తెస్తానన్న వాళ్లు శంకరగిరి మాన్యాలు పట్టారు
- కాంగ్రెస్‌తోనే సంక్షేమం
- అధికారంలోకి రాగానే షుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తాం
- టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి



మెట్‌పల్లి, మార్చి 11 (మనం న్యూస్): కెసిఆర్ ప్రభుత్వ హయాంలో ఆత్మగౌరవంతో బతికే రైతులు ఆత్మహత్యలు చేసుకునే స్థితికి వచ్చారని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ..మిగతా 2లో

## కవిత విషయంలో ఇరు పార్టీల డ్రామాలు

ఈడి తలచుకుంటే గంటలోపే అరెస్ట్ చేయొచ్చు: రేవంత్ 2

## కెసిఆర్ కుటుంబాన్ని టార్గెట్ చేశారు: ఓవైసీ



హైదరాబాద్, మార్చి 11 (మనం న్యూస్): తెలంగాణ ప్రభుత్వాన్ని, సీఎం కేసీఆర్ ఫ్యామిలీని మోడీ సర్కార్ టార్గెట్ చేసిందని ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ ఆరో పించారు. దేశంలోని ముస్లింలను ఆర్థికంగా వెలివేయాలని బీజేపీ ఎంపీలు పిలుపునిచ్చినట్లు ఓవైసీ తన ట్వీట్ లో ఆరోపించారు. ముస్లింలను ఎదురుకునేందుకు ప్రజలు తమ ఇళ్లలో ఆయుధాలు పెట్టుకోవాలని పిలుపునిచ్చినట్లు ఓవైసీ ఆరోపించారు. వీరిపై ఎలాంటి చర్యలు తీసుకొని మోడీ ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి పాటుపడుతున్న కేసీఆర్ కుటుంబాన్ని టార్గెట్ చేయడంలో మాత్రం బీజీగా ఉందని ఆయన ట్వీట్ చేశారు.

## తండ్రి చేతిలో లైంగిక వేధింపులకు గురయ్యా

న్యూఢిల్లీ, మార్చి 11 : బాల్యంలో నా తండ్రి నాపై పలుమార్లు లైంగిక దాడికి పాల్పడినట్లు ఢిల్లీ మహిళా కమిషన్(డిసిడబ్ల్యు) చైర్పర్సన్ స్వాతి మలివాల్ శనివారం వెల్లడించారు. డిసిడబ్ల్యు వార్షిక అవార్డుల ప్రదానోత్స వంలో ఆమె మాట్లాడుతూ తన కన్నతండ్రే నాపై లైంగిక దాడి పాల్పడ్డాడని, తనను తరచు కొట్టేవాడని ఆమె చెప్పారు. తండ్రి నుంచి దెబ్బలను తప్పించుకోవడానికి తాను మంచం కింద దాక్కునేదానినని ఆమె తెలిపారు. తన తండ్రి తనను జుట్టు పట్టుకుని ఈడ్చి గోడకేసి కొట్టడం తనకింకా గుర్తుందని ఆమె పేర్కొన్నారు. మంచం కింద దాక్కుని మహిళలు తమ హక్కులను సాధించుకోవడానికి తాను ఎలా సాయపడగలనని, మహిళలు, ఆబాలికలపై దాడి చేసేవారికి ఎలా గుణపాఠం చెప్పాలనే విషయమై ఆలోచించేదాన్నని స్వాతి తెలిపారు. నాలుగవ తరగతి చదివే వరకు తన తండ్రి వద్ద తాను ఉన్నానని, ఆ కాలంలో ఆయన తనపై చాలాసార్లు దాడి చేశాడని మీడియాతో మాట్లాడుతూ ఆమె వెల్లడించారు. అవార్డుల ప్రదానోత్సవంలో ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ పాల్గొన్నారు. డిసిడబ్ల్యు అంతర్జాతీయ మహిళా దినోత్సవ అవార్డుల విజేతలను ఆయన సత్కరించారు. ఈ సందర్భంగా 100 మంది మహిళలకు అవార్డులను ప్రదానం చేశారు.

## జమ్మూలో ఆస్తిపన్ను వివాదం

జమ్ము, మార్చి 11 : కేంద్ర పాలిత ప్రాంతమైన జమ్ముకశ్మీర్‌లో ఇటీవల భూ ఆక్రమణల డ్రైవ్ చేపట్టిన పాలక యంత్రాంగం తాజాగా ప్రజలపై పన్నుల భారం మోపేందుకు సిద్ధమైంది. నివాస, వాణిజ్య ఆస్తులపై ఏప్రిల్ నుంచి ఆస్తి పన్ను విధించనున్నట్లు లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా నేతృత్వంలోని పరిపాలనా యంత్రాంగం ఇటీవల నోటీసు జారీ చేసింది. ఈ నేపథ్యంలో జమ్ముకశ్మీర్ ప్రజలు ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నారు. శనివారం జమ్ములో పూర్తి స్థాయి బంద్ పాటించారు. జమ్మూ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ పిలుపునిచ్చిన బంద్‌కు అనేక సంఘాలు మద్దతు ఇచ్చాయి. షాపులు, వ్యాపార సముదాయాలను మూసివేశారు. కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దిష్టి బొమ్మలను దహనం చేశారు. జమ్ముకశ్మీర్ హైకోర్టు బార్ అసోసియేషన్ కూడా ఈ బంద్‌కు మద్దతు తెలిపింది. దీంతో శనివారం కోర్టు వ్యవహారాలు నిలిచిపోయాయి. కేంద్ర పాలిత ప్రాంతమైన జమ్ముకశ్మీర్‌లో లెఫ్టినెంట్ గవర్నర్ (ఎల్జీ) మనోజ్ సిన్హా తీసుకుంటున్న ఏకపక్ష నిర్ణయాలపై ప్రజలతోపాటు రాజకీయ పార్టీల నేతలు విమర్శిస్తున్నారు. గత ఐదేళ్లుగా ఎన్నికైన ప్రభుత్వం లేకుండా ఎల్జీ తీసుకుంటున్న నిర్ణయాలను ప్రశ్నిస్తున్నారు. జమ్ముకశ్మీర్‌ను బలవంతంగా విభజించడంతోపాటు కేంద్ర పాలిత ప్రాంతంగా చేసిన కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీరుపై మండిపడుతున్నారు. ఏకపక్ష నిర్ణయాల వల్ల ప్రజలపై ప్రభావం చూపుతున్నదని ఆరోపిస్తున్నారు. ఎన్నికైన ప్రజాప్రతినిధులు లేకుండా ప్రజలపై ఆస్తి పన్ను భారం మోపడం సరికాదని మాజీ సీఎం, ఎన్సీ నేత ఒమర్ అబ్దుల్లా దుయ్యబట్టారు. జమ్ముకశ్మీర్‌ను అక్రమంగా విభజించిన కేంద్ర ప్రభుత్వం తన ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. మరోవైపు ఆస్తి పన్ను విధింపుపై లెఫ్టినెంట్ గవర్నర్ (ఎల్జీ) మనోజ్ సిన్హా తీసుకున్న నిర్ణయాన్ని జమ్మూ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ అధ్యక్షుడు అరుణ్ గుప్తా తప్పుపట్టారు. ఎవరినీ సంప్రదించకుండానే ఏకపక్షంగా ఈ నిర్ణయం తీసుకున్నారని విమర్శించారు. సామాన్య ప్రజల మనోభావాలు, బాధల గురించి కేంద్ర పరిపాలనా యంత్రాంగానికి పట్టడం లేదని దుయ్యబట్టారు. కాగా, జమ్ము బంద్‌పై లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా స్పందించారు. కేంద్ర పాలిత ప్రాంతమైన జమ్ము కశ్మీర్‌లో దేశంలోనే చాలా తక్కువగా ఆస్తి పన్నులు ఉన్నాయని తెలిపారు. ప్రజల ప్రయోజనాలు తమకు ముఖ్యమని చెప్పారు. ఆస్తి పన్ను విధింపుపై చర్చకు తాను సిద్ధమేనని ఆయన అన్నారు.

## ఇంటి నుంచే ఓటు

(మొదటిపేజీ తరువాయి)

సంఘం శనివారం వెల్లడించింది. తమ ఎన్నికల బృందాలు ఫారం–12డిలో ఓటర్ ఉన్న ప్రాంతానికి వెళ్తాయని ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ తెలిపారు. 80 ఏళ్లకు పైబడిన వారు పోలింగ్ కేంద్రానికి రావాలని ప్రోత్సహిస్తున్నామని, అయితే అలా రాలేని వారు ఈ సదుపాయాన్ని వినియోగించుకోవచ్చని తెలిపారు. ఈ ఓటింగ్ మొత్తం సీక్రెట్ గా నిర్వహించబడుతుందని, మొత్తం ప్రక్రియను వీడియో తీయబడుతుందని ఆయన వెల్లడించారు. ఇంటి నుంచి ఓటేసే విధానం వచ్చినప్పుడు అన్ని పార్టీలకు సమాచారం ఇస్తామని ఆయన వెల్లడించారు. వికలాంగుల కోసం 'సాక్షం' అనే మొబైల్ యాప్ ప్రవేశపెట్టామని, ఇందులో లాగిన్ అయి ఓటేసే సదుపాయాన్ని ఎంచుకోవచ్చని సీఈసీ తెలిపింది. అభ్యర్థులు నామినేషన్లు, అఫిడవిట్లను దాఖలు చేయడానికి ఆన్లైన్ పోర్టల్ అయిన 'సువిధ' అనే మరో మొబైల్ అప్లికేషన్ అభివృద్ధి చేశామని, సమావేశాలు, ర్యాలీల అనుమతి కోసం అభ్యర్థులు సువిధ పోర్టల్ ఉపయోగించుకోవచ్చని ఎన్నికల అధికారి తెలిపారు. ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా(ఈసీఐ) ఓటర్ల ప్రయోజనం కోసం 'నో యువర్ కంటెస్టెంట్( మీ అభ్యర్థిని తెలుసుకోండి) అనే ప్రచారాన్ని ప్రారంభించింది.ఇదిలా ఉంటే కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలు గురించి మాట్లాడిన రాజీవ్ కుమార్.. 24 నియోజకవర్గాలు ఉన్న రాష్ట్రంలో ఎస్సీలకు 36, ఎస్టీలకు 15 సీట్లు రిజర్వ్ చేయబడ్డాయని, 2.59 మంది మహిళా ఓటర్లతో కలిపి 5.21 కోట్ల మంది ఓటర్లు ఉన్నారని, వీరిలో 16,976 మంది 100 ఏళ్లకు పైబడిన వృద్ధులు, 4,699 మంది థర్డ్ జెండర్లు, 9.17 లక్షల మంది ఫస్ట్ టైమ్ ఓటర్లు ఉన్నారని వెల్లడించారు. 80 ఏళ్ల పైబడిన ఓటర్లు 12.15 లక్షల మంది, వికలాంగులు (పీడబ్ల్యూడీ) 5.55 లక్షల మంది ఉన్నారని తెలిపారు. ప్రస్తుత అసెంబ్లీ పదవీకాలం ముగిసే సమయానికి మే 24 లోపు నిర్వహించాలని భావిస్తున్నట్లు వెల్లడించారు.

## ప్రతిపక్షమే లేని దేశమే బీజేపీ లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి)

విమర్శించారు అందుకే ఎదిరించిన ప్రతీ ప్రతిపక్ష నాయకుడిని బీజేపీ జైల్లో పెడుతున్నదని రాఘవ్ చద్దా ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తూ ప్రతిపక్ష పార్టీలను వేధింపులకు గురిచేస్తున్నదని ఆయన ఫైరయ్యారు. మొత్తానికి దేశాన్ని ఒక నియంతృత్వ దేశంగా మార్చాలన్నదే బీజేపీ అభిమతంగా కనిపిస్తున్నదని చద్దా ఆరోపించారు.

## దానికి ఏదైనా మందు ఉందా?

(మొదటిపేజీ తరువాయి)

చైర్మన్‌గా ఒక మాట చెప్పదలచుకున్నాను. మీరు ఓ మందు కనిపెట్టండి. దానివల్ల పార్లమెంటు ప్రతిష్ట పునరుద్ధరణ జరుగుతుంది'' అని కార్యక్రమంలో పాల్గొన్న యోగాగురు రాందేవ్ బాబా సహచరుడైన పతంజలి మేనేజింగ్ డైరెక్టర్ బాలకృష్ణను కోరారు. పార్లమెంటు, లెజిస్లేటివ్ అసెంబ్లీల నిర్వహణ అసాధారణమైనవని, వాటికి ఎలాంటి అవాంతరాలు ఉండరాదని ధన్ఖడ్ అన్నారు.

## రావణాసురుడిగా నరేంద్ర మోడీ

(మొదటిపేజీ తరువాయి)

టైడ్ సర్ఫ్ యాడ్ మాదిరిగా.. రైడ్ అనే యాడ్ పేరుతో పోస్టర్లనంటించారు. ఈ పోస్టర్లలో ప్రస్తుత కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా, అస్సాం ముఖ్యమంత్రి హిమంతబిశ్వ శర్మ, పశ్చిమబెంగాల్ బెజిపి నేత సువేందు అధికారి, ఏపీ ఎంపి సుజనా చౌదరి, కేంద్ర మాజీ మంత్రి నారాయణ్ రాణె ఫొటోలున్నాయి. వీరందరూ సోదాలకు ముందు.. ఆ తర్వాత అన్నట్టుగా పోస్టర్లలో అర్థం వచ్చేలా ఫ్లెక్సీలను ఏర్పాటుచేశారు. అయితే ఇందులో కవితకు మాత్రం రైడ్‌కు ముందు ఆ తర్వాత ఎలాంటి మరకలు అంటకుండా ఉన్నారనే అర్థం వచ్చేలా పోస్టర్లు ఏర్పాటు చేశారు. ఈ పోస్టర్లలోనే బై.. బై మోడీ అనే హ్యాష్ ట్యాగ్ పెట్టారు. ఈ పోస్టర్లు ప్రస్తుతం సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి.

# ముగిసిన ఈడీ విచారణ

(మొదటిపేజీ తరువాయి)



ఎమ్మెల్సీ కవిత ఈడీ విచారణ ముగియడంతో ఆనందం వ్యక్తం చేశారు. దాదాపు 8:30 గంటల పాటు కవితను ఈడీ అధికారులు విచారించారు. విచారణ ముగిసిన అనంతరం తుగ్లక్ రోడ్డులోని కేసీఆర్ నివాసానికి కవిత బయల్దేరారు. అయితే ఈడీ ఆఫీసు నుంచి కవిత బయటకు రాగానే ఆమె మద్దతుదారులు జై బీఆర్ఎస్.. జై కవితక్క అంటూ నినదించారు. ఇదిలా ఉంటే.. ఈడీ ఆఫీసు దగ్గర పోలీసులు హై అలర్ట్ ప్రకటించడం, మీడియాను, బీఆర్ఎస్ కేడర్‌ను ఈడీ కార్యాలయం పరిసర ప్రాంతాల్లో లేకుండా పోలీసులు దూరంగా పంపారు. దీంతో.. కవిత బయటికి రాగానే అరెస్ట్ చేస్తారని ఢిల్లీలో వార్తలు చక్కర్లు కొట్టాయి. కార్యాలయం దగ్గర వాతావరణాన్ని చూసిన బీఆర్ఎస్ కార్యకర్తలు, మంత్రులు ఒకింత టెన్షన్ పడ్డారు. ఇకపోతే ఏం విచారించారన్న దానిపైనే ఇప్పుడు అందరూ అంచనా వేస్తున్నారు. ఢిల్లీ మద్యం పాలసీలో మార్పులు, ఈ మార్పులు చేర్పులు వెనుక ఎవరెవరి పాత్ర ఉంది.. మనీష్ సిసోడియాతో (ఓజీనితిబతరాతిబనీటతిజీ) పరిచయం ఎలా ఏర్పడింది..!? ఢిల్లీ గవర్నమెంట్‌కు సౌత్ గ్రూప్‌నకు మధ్యవర్తి మీరేనా.. వంటి ప్రశ్నలతో సమాధానాలు రాబట్టారని సమాచారం. ఢిల్లీ మద్యం వ్యాపారంతో మీకున్న సంబంధం, లిక్కర్ స్కామ్‌లో మీ పాత్ర ఉందా.. లేదా., అరుణ్ రామచంద్ర పిళ్ళై మీకు బినామీనా కాదా..?, మీ ప్రతినిధని పిళ్ళై చెప్పిన దాంట్లో నిజమెంత..? అతనితో ఆర్థిక లావాదేవీలు ఏమైనా జరిగాయా..?,రామచంద్రతో వ్యాపారం చేస్తే నాతో చేసినట్లే అని మీరు చెప్పలేదా..?, సౌత్‌గ్రూప్ తో మీకున్న సంబంధాలేంటి..?.. ఛార్టెడ్ ఫ్లైట్‌లో వెళ్లి రూ. 130 కోట్లు లంచం ఇచ్చారా..? 30 కోట్లు డబ్బు ఎక్కడ్నుంచి వచ్చింది.. ఎవరిచ్చారు..?, ఫ్లైట్‌ను ఎవరు సమకూర్చారు..?, ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిని ఎప్పుడైనా కలిశారా.. వంటి ప్రశ్నలతో ఉక్కిరిబిక్కిరి చేశారని అంటున్నారు. ఫేస్‌టైమ్‌లో మీరు సమీర్ మహేంద్రుతో మాట్లాడారా.. లేదా..? శరత్ చంద్రారెడ్డిని ఎన్నిసార్లు కలిశారు..? శరత్ చంద్రాతో తరుచూ మాట్లాడాల్సిన అవసరం ఏంటి..? ఆధారాలు మాయం చేసేందుకు సెల్‌ఫోన్లు ధ్వంసం చేశారా..?. సెల్‌ఫోన్లు ఎందుకు ధ్వంసం చేశారు..? . గోరంట్ల బుచ్చిబాబుకు మీకున్న సంబంధ మేంటి..?ఈ ప్రశ్నలతో పాటు వీటితో ముడిపడిన పలు అనుబంధ ప్రశ్నలను సంబంధిత వివరాలను కవితను ఈడీ అధికారులు ప్రశ్నించినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ప్రధానంగా శనివారం జరిగిన విచారణ మొత్తంలో కవిత మొబైల్ ఫోన్లు ధ్వంసం చేస్తున్నట్లు వచ్చిన ఆరోపణలు, స్కామ్‌లో సౌత్ గ్రూప్ పాత్రపై విచారించారని సమాచారం. అంతేకాకుండా అరుణ్ పిల్లై రిమాండ్ రిపోర్ట్ ఆధారంగా కవితపై ప్రశ్నల వర్షం కురిపించారని తెలుస్తోంది. మాజీ ఆడిటర్ బుచ్చిబాబు వాట్సాప్ చాట్ ఆధారంగా కూడా ప్రశ్నలు అడిగారని సమాచారం. కవితపిళ్ళై ఇద్దర్నీ కాన్‌ఫ్రాంటేషన్ ఇంటరాగేషన్ ద్వారా అధికారులు విచారించారని తెలుస్తోంది. కవితతో పాటు మొత్తం 9 మందిని ఈడీ అధికారులు ప్రశ్నించినట్లు తెలుస్తోంది. మనీష్ సిసోడియా, కవిత, అరుణ్ రామచంద్రన్ పిళ్ళై, దినేష్ అరోరా, బుచ్చిబాబు, సిసోడియా మాజీ కార్యదర్శి అరవింద్, ఎక్సైజ్ శాఖ మాజీ అధికారులు కుల్దీప్ సింగ్, నరేంద్ర సింగ్‌లను విడివిడిగా, కలిపి ఈడీ ప్రశ్నించినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. మొత్తంగా కవితను అనేక ప్రశ్నలు అడగడం ద్వారా ఆమె చెప్పిన సమాధానాలు రికార్డు చేశారు. సౌత్ గ్రూప్ ద్వారా 100 కోట్ల రూపాయల ముడుపులను ఆప్ పార్టీకి ఇచ్చినట్లు సిసోడియా, పిళ్లయ్, బుచ్చిబాబు, మాగుంట రాఘవరెడ్డిలు ఇచ్చిన సమాచారం ఆధారంగా కవితను ప్రశ్నించారు. ప్రివెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్ సెక్షన్ 50 కింద కవిత స్టేటమేంట్ రికార్డ్ చేశారు. విచారణ సందర్భంగా లిక్కర్ స్కాం గురించి నాకేం తెలియదని.. నేను కుట్రదారుని కాదు అని స్పష్టం చేశారని అన్నట్లు తెలుస్తోంది. ఎలాంటి ఆధారాలు ధ్వంసం చేయలేదంటూ ఈడీ ప్రశ్నలకు సమాధానం ఇచ్చారని అంటున్నారు. కవితను ప్రశ్నించే సమయంలో.. అరుణ్ పిళ్లయ్ కూడా అక్కడే ఉన్నారు. గత విచారణలో కవిత బినామీ అంటూ ఆయన ఇచ్చిన స్టేట్ మెంట్ ఆధారంగా.. రిమాండ్ రిపోర్టులో కవిత పేరును ప్రస్తావించారు. ఆ తర్వాత తన స్టేట్ మెంట్ ఉపసంహరించుకుంటు న్నట్లు పిళ్లయ్ రిట్ పిటీషన్ దాఖలు చేశారు. ఇప్పుడు. ఆయన సమక్షంలోనే కవితను ఇంటరాగేషన్ చేయటం విశేషం. ఇకపోతే కవిత ధర్నా కోసం 9ననే ఢిల్లీకి చేరుకున్నారు. 10న ధర్నా చేపట్టిన తరవాత 11న హాజరువతానని చెప్పి హాజరయ్యారు. ఆమెకు అండగా మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు, లీగల్ టీమ్ ఢిల్లీలోనే మకాం వేసింది. మంత్రి కెటిఆర్, హరీష్ రావులు ముందుగానే కవితతో చర్చించి ప్రిపేర్ చేసి విచారణకు పంపారని తెలుస్తోంది. దేనికైనా ధైర్యంగా సమాధానం చెప్పాలని సూచించారని సమాచారం. మొత్తంగా తొలిరోజు విచారణ తరవాత ఇక 16న మరోమారు విచారణలో మరిన్ని విషయాలు రాబట్టే అవకాశం ఉంది.

## కేసీఆర్ ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే ఆత్మగౌరవంతో బతికే రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు

(మొదటిపేజీ తరువాయి)

ఎనుముల రేవంత్ రెడ్డి ఆరోపించారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర వహించిన రైతుల పరిస్థితి ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు అనంతరం దిక్కు తోచని విధంగా తయారైందన్నారు. కాంగ్రెస్ ఆధ్వర్యంలో కొనసాగుతోన్న హాత్ సే హాత్ జోడో పాదయాత్రలో భాగంగా రేవంత్ రెడ్డి శనివారం మల్లాపూర్ మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా మండలంలోని ముత్యంపేటలోని మూసివేసిన షుగర్ ఫ్యాక్టరీని సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలోని షుగర్ ఫ్యాక్టరీ ఉమ్మడి రాష్ట్ర పాలనలో జరగలేదని, కెసిఆర్ అధికారంలోకి వచ్చిన అనంతరమే దీన్ని మూసివేశారన్నారు. షుగర్ ఫ్యాక్టరీని నడిపించలేని కెసిఆర్ రాష్ట్రాన్ని ఎలా పాలిస్తారని వ్యాఖ్యానించారు. గతంలో ఈ ప్రాంతంలో పర్యటించిన కవిత వంద రోజుల్లో షుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తామని ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. ఈ ప్రాంత రైతుల జీవనాధారమైన ఫ్యాక్టరీని తెరిపించాల్సిన కెసిఆర్, అసెంబ్లీ సాక్షిగా చక్కెర కర్మాగారం ముగిసిన అధ్యాయమని నిర్లక్ష్యపు ప్రకటన చేశారని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. ఇక్కడి రైతుల ఆత్మగౌరవం ముగిసిన అధ్యాయమవుతే, కెసిఆర్ అధికారం కూడా ముగిసిన అధ్యాయమే కానుందని వ్యాఖ్యానించారు. మూడు లక్షల కోట్ల రూపాయల బడ్జెట్ ఉన్న రాష్ట్రంలో కేవలం చక్కెర ఫ్యాక్టరీని నడిపించేందకు వచ్చిన ఇబ్బందులేమిటో ప్రకటించాలని సవాల్ విసిరారు. అలాగే ఈ ప్రాంత రైతుల చిరకాల కోరిక అయిన పసుపు బోర్డును తీసుకువస్తానని హామీలిచ్చిన వ్యక్తి శంకరగిరి మాన్యాలు పట్టి తిరుగుతున్నారని ఎద్దేవా చేశారు. అన్నదాతలు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాల్సిన పాలకులు వరి వేస్తే ఉరి అని ప్రకటించడం సిగ్గుపడాల్సిన విషయమన్నారు. కెసిఆర్ ప్రకటిస్తున్న అబ్ కీ బార్ కిసాన్ సర్కార్‌కు అర్థం ఇదేనా అని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. తెలంగాణలో వ్యవసాయాన్ని చంపేయాలని కెసిఆర్ కుట్ర పన్నుతున్నారని, సీడ్ బౌల్ అని చెప్పిన ఆయన ఇప్పుడు పరిశ్రమలను మూసివేయిస్తున్నారని ఆరోపించారు. కెసిఆర్ చేపడుతోన్న ప్రజా వ్యతిరేక విధానాలపై కోపంతో ప్రజలు బిజెపి వైపు వెళ్తే మరింత సంక్షోభంలో కూరుకుపోతారన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధే లక్ష్యంగా పని చేసే కాంగ్రెస్ పార్టీకి ఈ ఎన్నికల్లో అవకాశమివ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో చక్కెర కర్మాగారాన్ని తెరిపిస్తామని హామీనిచ్చారు. మోడీ ప్రవేశపెట్టిన రైతు వ్యతిరేక నల్ల చట్టాలపై పోరాడి, వాటిని వెనక్కు తీసుకునేలా చేసిన ఘనత రైతులదని కొనియాడారు. మోదీ మెడలు వంచిన హర్యానా రైతుల స్ఫూర్తితో ఈ ప్రాంత రైతులంతా ఏకం కావాలని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. రైతులెవరూ రాజకీయ పార్టీల వెంట తిరగనవసరం లేదని, అన్నదాతలంతా ఏకంగా ఉంటే పార్టీలు రైతన్నల వెంట తిరుగుతాయని తెలిపారు. రైతన్నలు చేసే ప్రతి పోరాటంలో కాంగ్రెస్ పార్టీ వెన్నంటి ఉంటుందని, రాజకీయ ప్రయోజనాల కంటే రైతుల మేలుకే తమ పార్టీ ప్రాధాన్యత నిస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు జువ్వాడి నరసింహారావు, జువ్వాడి కృష్ణారావు, కొమిరెడ్డి కరం, కొమిరెడ్డి లింగారెడ్డి, జెట్టి లింగం, అందె మారుతి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి, వేంపేట ఉప సర్పంచ్ గోరుమంతల ప్రవీణ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

## మహారాష్ట్రలో ప్రతిరోజు ఎనిమిది మంది రైతులు మృతి

(మొదటిపేజీ తరువాయి)

రైతు ఆత్మహత్యలపై మాట్లాడారు. ఈ సందర్భంగా షిండే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి 1,203 మంది రైతులు ప్రాణాలు కోల్పోయారని ఆయన ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. 'మహారాష్ట్రలో అకాల వర్షాల కారణంగా పంట నష్టపోతుంది. పండిన పంటకు మంచి ధర లభించడం లేదు. దాంతో రైతులు ఆవేదనతో పండించిన పంటను రోడ్డుపై పడేస్తున్నారు. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు తెగిపోతున్నాయి. ఎరువుల ధరలు పెరిగిపోతున్నాయి. షిండే– ఫడ్నవీస్ల ప్రభుత్వం రైతులకు ఏమాత్రం ప్రయోజనం చేకూర్చడం లేదు' అని పవార్ శాసనసభా సమావేశాల్లో మాట్లాడారు. అలాగే ఈ సమావేశాల్లో ఇండియన్ ఎక్స్‌ప్రెస్ నివేదికను ఉటంకిస్తూ.. గత రెండు నెలల్లో మరత్వాడా ప్రాంతంలో 62 మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని, ఇక బీడ్ జిల్లాలో 22 మంది రైతులు చనిపోయారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.కాగా, రైతుల ఆత్మహత్యలపై.. 'మేము ఏ వ్యక్తిని లేదా ముఖ్యమంత్రిని నిందించడం లేదు. కానీ షిండే ప్రభుత్వంలో రైతులు పెద్ద సంఖ్యలో తమ జీవితాల్ని అంతం చేసుకుంటున్నారనేది కఠినమైన వాస్తవం. రైతుల ఆత్మహత్యలకు ఆర్థిక కష్టాలు కూడా ఓ ప్రధాన కారణం' అని పవార్ అన్నారు. ఈ ఏడాది పత్తి, ఉల్లి, సోయాబీన్ పండించిన పంటలకు గిట్టుబాటు ధర లభించలేదు. గిట్టుబాటు ధర లేకపోవడంతో ఈ పంటలను పండించిన రైతులు వాటిని రోడ్డుపైన ఎలా పడేశారో చూశాం. పంటకు పెట్టిన పెట్టుబడి ఖర్చులు కూడా రైతులకు దక్కడం లేదు.' అని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇక కనీసం రైతులు ఎరువులు కొనుగోలు చేయడానికి వెళితే.. వారి కులాల ఆధారంగానే వారికి ఎరువులివ్వడం జరుగుతుందని.. ఎరువులు ఇచ్చే దగ్గర కూడా వారు రైతులు వివక్షకు గురవుతున్నారని ఇలాంటి సంఘటనే ఒకటి సాంగ్లీ జిల్లాలో జరిగిందని ఆయన ప్రస్తావించారు. ఇక ఈ సమావేశాల్లో ఎన్సిపికి చెందిన మరో నేత జయంత్ పాటిల్ మాట్లాడుతూ.. 'ప్రభుత్వ స్థలంలో ఎరువు కొనుగోలు చేస్తున్నప్పుడు రైతుల కులం అడిగి వారిని అవమానించడం విచిత్రం. దయచేసి రైతులను కులం, మతం ఆధారంగా విభజించవద్దు' అని అన్నారు. వ్యవసాయాభివృద్ధి కోసం రైతుకు లబ్ధి చేకూర్చేందుకు షిండే ప్రభుత్వం ఈ ఏడాది బడ్జెట్ కేటాయింపులు చేసింది. కొన్ని పథకాలను ప్రవేశపెట్టింది. ప్రతి రైతుకు సంవత్సరంలో రూ. 6000 నగదు అందించేలా పథకం ప్రవేశపెట్టింది. అయితే రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే వార్షిక సహాయం కన్నా.. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే వార్షిక సహాయమే ఎక్కువగా ఉందని షిండే ప్రభుత్వంపై ప్రతిపక్ష పార్టీ ఎన్సిపి విమర్శలు గుప్పించింది. ఇక ఇండియన్ ఎక్స్‌ప్రెస్ నివేదిక ప్రకారం షిండే ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఏడునెలల కాలంలో 1,203 మంది రైతులు చనిపోయారు. షిండే ప్రభుత్వం కంటే ముందు ఉద్దవ్థాక్రే, ఎన్సిపి పార్టీల (మహావికాస్ అగాఢి) ప్రభుత్వం అధికారంలో ఉన్న రెండున్నర సంవత్సరాల కాలంలో 1,660 మంది రైతులు మృతి చెందారు. మహావికాక్ అగాడి కంటే ముందు ఫడ్నవీస్ ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఆయన ప్రభుత్వ హయాంలో అంటే 2014–19ల మధ్య కాలంలో 5,601 మంది రైతులు మృతి చెందినట్లు ఇండియన్ ఎక్స్ప్రకెస్ నివేదించింది.

## బండి సంజయ్ వ్యాఖ్యల దుమారం

(మొదటిపేజీ తరువాయి)

సంజయ్ వ్యాఖ్యలను సుమోటోగా స్వీకరించిన కమిషన్.. ఆ వ్యాఖ్యలపై విచారణ జరపాలని డీజీపికి ఆదేశించింది. బండి వ్యాఖ్యలపై మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ సునితా లక్ష్మా రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక బండి వ్యాఖ్యలపై బీఆర్ఎస్ పార్టీ మహిళా నాయకులు సైతం ఆగ్రహం వెళ్లగక్కారు. బండి వ్యాఖ్యలు సమాజం తలదించుకునేలా ఉన్నాయని మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు.. బండి సంజయ్‌ని పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఈడీమోదీలకు తెలంగాణ సమాజం భయపడే పరిస్థితిలో లేదన్నారు. విపక్షాలపై ఈడీనీ వేటకుక్కల్లా ఉసిగొల్పుతున్నారని మంత్రి సత్యవతి రాథోడ్ ఆరోపించారు. కవితను అరెస్ట్ చేయకపోతే.. ముద్దు పెట్టుకుంటారా అంటూ బండి సంజయ్ అనుచిత వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. ఈ మాటలకు నిరసనగా బీఆర్ఎస్ శ్రేణులు ఢిల్లీలోని తెలంగాణ భవన్ ముందు బండి సంజయ్ దిష్టిబొమ్మ ను దహనం చేశారు. జాతీయ మహిళా కమిషన్‌కు ఫిర్యాదు చేయను న్నారు. బండి తీరుపై ఎంపీ మాలోతు కవిత తీవ్రస్థాయిలో మండి పడ్డారు. ఆయన్ను వెంటనే ఆస్పత్రిలో చేర్పించాలని డిమాండ్ చేశారు. కవితకు క్షమాపణలు చెప్పకపోతే తీవ్ర పరిమాణాలు ఉంటాయని హెచ్చరించారు. ఎమ్మెల్సీ కవితపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ వ్యాఖ్యలకు నిరసనగా బీఆర్ఎస్ కార్యకర్తలు ఆందోళన చేపట్టారు. ఢిల్లీలోని తెలంగాణ భవన్ ముందు బీజేపీ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు.

బీజేపీకి వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేశారు. కవితపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. సంజయ్ వ్యాఖ్యలపై బీఆర్ఎస్ మహిళా ప్రజాప్రతినిధులు జాతీయ మహిళా కమిషన్‌కు ఫిర్యాదు చేయనున్నారు. మ్మెల్సీ కల్వకుంట్ల కవితపై బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలును ఉపసంహరించు కోవాలని మహబూబాబాద్ ఎంపీ కవిత డిమాండ్ చేశారు. వెంటనే క్షమాపణ చెప్పాలన్నారు. బండి సంజయ్‌కి అక్కా చెలలెలు లేరా అని నిలదీశారు. ఆయనను వెంటనే మెంటల్ హాస్పిటల్ జాయిన్ చేయాలన్నారు. మరోసారి పిచ్చిపిచ్చిగా మాట్లాడితే చెప్పుతో కొడతామని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఆయనను వెంటనే బీజేపీ నుంచి బహిష్కరించాలన్నారు.

## నోటీసులు వస్తే హాజరవుతా

(మొదటిపేజీ తరువాయి)

కెసిఆర్ అయిన ఒక టేనని అన్నారు. కుంభకోణంలో కవిత నిజాలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కవితపై బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను వక్రీకరిస్తు న్నారని తరుణ్ చుగ్ తెలిపారు. హవాలా మార్గంలో ఆప్కి రూ.వంద కోట్లు ఎలా ఇచ్చారు అని ఆయన ప్రశ్నించారు.

### తెలంగాణలోని ఓ నానుడిని సంజయ్ చెప్పారు : డికె అరుణ, గీతామూర్తి

బండి సంజయ్ వ్యాఖ్యల్లో తప్పు లేదని పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ, మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు గీతామూర్తి అన్నారు. తెలంగాణలోని ఓ నానుడిని సంజయ్ చెప్పారని వారు తెలిపారు. ఈ చిన్న విషయాన్ని బిఆర్ఎస్ రాద్దాంతం చేస్తుందని మండిపడ్డారు. బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి గవర్నర్ను తిట్టినప్పుడు ఏం చేశారని ఆమె ప్రశ్నించారు. కెసిఆర్ కూతురు తప్పా మిగతావాళ్లు ఆడబిడ్డలు కాదా? అని అరుణ నిలదీశారు. రాష్ట్రంలో వైద్య విద్యార్థిని ప్రీతి ఘటనపై ఎందుకు బిఆర్ఎస్ స్పందించడం లేదని వారు ప్రశ్నించారు. అదే విధంగా రాష్ట్ర పార్టీ కార్యాలయంలో బిజెపి మహిళా మోర్చా నాయకులు జయశ్రీ, ఆకుల విజయ మాట్లాడారు.

## 16నుంచి భట్టి పాదయాత్ర

హైదరాబాద్, మార్చి 11 (మనం న్యూస్):హాథ్ సే హాథ్ జోడో యాత్రలో భాగంగా కాంగ్రెస్ నేత, సీఎల్పీ లీడర్ భట్టి విక్రమార్క పాదయాత్ర చేపట్టనున్నారు. ఈ మేరకు షెడ్యూల్ రిలీజ్ అయింది. మార్చిల 16 నుంచి భట్టి పాదయాత్ర మొదలు కానుంది. జూన్ 15 వరకు పాదయాత్ర కొనసాగుతుంది. నిర్మల్ జిల్లా బజార్ హత్నూర మండలం పిర్పి నుంచి ప్రారంభమై.. ఖమ్మం జిల్లాలో ముగియనుంది. మొత్తం 91 రోజులు, 39 నియోజకవర్గాలు, 1,365 కిలో మీటర్లు భట్టి విక్రమార్క పాదయాత్ర చేయనున్నారు.

## కవిత విషయంలో ఇరు పార్టీల డ్రామాలు

జగిత్యాల, మార్చి 11 (మనం న్యూస్): ఢిల్లీ లిక్కర్ స్కాంలో అంతా డ్రామా నడుస్తోందని పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి అన్నారు. బిఆర్ఎస్, బిజెపిలు డ్రామాను ఆడుతున్నాయని మండిపడ్డారు. నిజానికి ఈడీ తలుచుకుంటే ఎమ్మెల్సీ కవితను గంటలోపే అరెస్ట్ చేయొచ్చని రేవంత్ రెడ్డి అన్నారు. కవితను జైల్లో వేయడానికి ఇంత సేపా అని వ్యాఖ్యానించారు. ఇందంతా బీజేపీ, బీఆర్ఎస్ కలిసి ఆడుతున్న డ్రామాలని అన్నారు. జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం ముత్యంపేట చెరుకు ఫ్యాక్టరీ సందర్శన అనంతరం రేవంత్ మీడియాతో మాట్లాడారు. కవిత అరెస్ట్ అయితే కేసీఆర్ వీధుల్లోకి వచ్చి ఆందోళన చేస్తారని.. బీఆర్ఎస్ ఆందోళనతో బీజేపీ కూడా రోడ్డెక్కుతుందన్నారు. ఇదంతా ప్రశాంత్ కిషోర్ స్ట్రాటజీ అని విమర్శించారు. ఇకపోతే పసుపు రైతులను బీజేపీ ఎంపీ అర్వింద్ మోసం చేశారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. పసుపు బోర్డు తీసుకొస్తామని చెప్పి బాండ్ పేపర్ రాసిచ్చిన అర్వింద్ ఇచ్చిన హామీ అమలు చేయలేదన్నారు.

చెరుకు ఫ్యాక్టరీ రీ ఓపెన్ చేయకుంటే ఫ్యాక్టరీ గేటుకు ఉరేసుకుంటానని చెప్పిన ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు మాట తప్పారని ఎద్దేవా చేశారు. రైతులను మోసం చేసిన బీఆర్ఎస్, బీజేపీలను వచ్చే ఎన్నికల్లో భూస్థాపితం చేయాలన్నారు.

## బిజెపిలోకి మాజీ సీఎం.. !

(మొదటిపేజీ తరువాయి)

ఇస్తారనేది సైతం ఆసక్తికరంగా మారింది. మరోవైపు ఎపి బిజెపి వ్యవహారాలు అప్పగించే అవకాశం ఉందనే ప్రచారం నడుస్తోంది. 2014లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజనను వ్యతిరేకిస్తూ కిరణ్ కుమార్ రెడ్డి కాంగ్రెస్‌కు గుడ్ బై చెప్పారు. ఆ తర్వాత సమైక్య ఆంధ్ర పార్టీ పెట్టారు. ఆ పార్టీ అంతగా ఆదరణకు నోచుకోలేదు. దీంతో ఒక్క సీటు కూడా గెలవలేకపోయారు. ఆ తర్వాత మళ్లీ కాంగ్రెస్‌లో చేరినా ఎప్పుడూ క్రియాశీలకగా ఆ యన కొనసాగలేదు. రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఆయన బిజెపిలో చేరనున్నట్లు తెలుస్తోం ది. మరోవైపు రాయలసీమలో తమ పార్టీని బలోపేతం చేసుకునేందుకు బిజెపి సైతం ఆయనను ఆహ్వానిస్తున్నట్టు సమాచారం.

### కాంగ్రెస్‌లో కీలక పదవులు..

కాంగ్రెస్ పార్టీతో రాజకీయ జీవితం ప్రారంభించిన కిరణ్ కుమార్ రెడ్డి.. పార్టీలో పలు పదవులు చేపట్టారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభపతిగా పనిచేశారు. 2010 నవంబర్లో ఉమ్మడి ఎపి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చివరి ముఖ్యమంత్రిగా రాష్ట్ర విభజనను తీవ్రంగా వ్యతిరేకించారు. ఇదిలా ఉంటే తెలంగాణ ఉద్యమ సమయంలో తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేసిన మాజీ సిఎం కిరణ్‌కుమార్‌రెడ్డి .. బిజెపిలో చేరడం ఖాయం కావడంతో.. ఆయన లక్షంగా రానున్న రోజుల్లో బిఆర్ఎస్ నేతలు విమర్శలు చేసేందుకు సన్నద్ధమవుతున్నారు.

## కాసాని వీరేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఇంటింటికి తెలుగుదేశం





హైదరాబాద్, మార్చి 11, మనం న్యూస్ : తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గారి ఆదేశాల మేరకు శనివారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రగతి నగర్ ఎన్టీఆర్ చౌరస్తా లో ఎన్టీఆర్ గారికి నివాళులు అర్పించి అన్నగారి ఆశీస్సుల తో ఇంటింటి తెలుగుదేశం మరియు పార్టీ సభ్యత నమోదు కార్యక్రమం మొదలు పెట్టడం జరిగింది. ప్రగతి నగర్, నిజాంపేట్, బాచుపల్లిలో 33 వార్డులో పెద్ద ఎత్తున కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాసాని వీరేష్ ముదిరాజ్ మరియు టిడిపి సీనియర్ నాయకులు లీడర్ నరసింహారెడ్డి మరియు పార్టీ సీనియర్ నాయకులు అబురి సాయి, నగేష్ ముదిరాజ్, మాజీ ఎంపిటిసి సత్యనారాయణ, చంద్రహాస్, వారణాసి రాము, దూసకంటి వెంకటేష్, పి. ఉపేంద్ర, వి.శ్రీనివాస్ ,పల్చురి కోటేశ్వరరావు, కమిటీ సభ్యులు వివిధ డివిజన్లో అధ్యక్షులు, అభిమానులు, కార్యకర్తలు ,పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో కాసాని వీరేష్ ముదిరాజ్ మాట్లాడుతూ ఇంటింటి తెలుగుదేశం కార్యక్రమంకి విశ్లేషణ స్పందన రావటం చాలా శుభ పరిణయం మరియు ప్రతి కార్యకర్త నాయకులు ఇంతే ఉత్సాహంతో ముందుకు వెళితే తెలంగాణలో టిడిపి జెండా ఎగరడం ఖాయం అని అన్నారు ఉత్సాహంతో ప్రతి ఇంటికి టిడిపి సైనికులు తిరుగుతారని ప్రజలకు దిశా నిర్దేశం చూస్తారని తెలియజేశారు.

## బిఆర్ఎస్ నుండి టిడిపిలోకి చేరికలు



హైదరాబాద్, మార్చి 11, మనం న్యూస్ : బిఆర్ఎస్ నుండి టిడిపిలోకి 20 డివిజన్ నుండి పరమేష్ నాయక్ శనివారం కాసాని వీరేష్ ముదిరాజు మరియు లీడర్ నరసింహ రెడ్డి ఆధ్వర్యంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 20 డివిజన్ ఇండిపెండెంట్ కాండిడేట్ పరమేష్ నాయక్ ఈ కార్యక్రమంలో అబురి సాయి , నాగేష్ ముదిరాజ్ , మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ , చంద్రహాస్ , వారణాసి రాము , దోసకంటే వెంకటేష్ , మరియు టిడిపి నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అధ్వానంగా గార్ల బాస్కెట్ బాల్ కోర్టు

**- నేతలు వాగ్ధానాలకే తప్ప కార్యచరణ శూన్యం**

**- జాతీయ స్థాయి క్రీడాకారులను అందించిన కోర్టు నేడు వెలవెల బోతుంది**



గార్ల, మార్చి 11 (మనం న్యూస్) : నిత్యం క్రీడా కారులతు కల కలలాడిన గార్ల బాస్కెట్ బాల్ కోర్టు నేడు వెల వెల బోతు అద్వనంగా మారిపోయింది. గతంలో ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం కోరకు సంబంధిత కాంట్రాక్టర్ సిమెంట్ కోర్టు వేస్తానని హామీ ఇచ్చి బిల్డింగ్ పూర్తి కాగానే విస్మరించాడని దానితో కోర్టు పూర్తిగా ధ్వంసమైయిందని క్రీడాకారులు వాపోయారు.ఎన్నికలు రాగానే సిమెంట్ కోర్టు మేము వేయిస్తామంటే మీము వేయిస్తామని హామీలు వాగ్దానములు చేసిన నేతలు కార్యచరణలో మాత్రం ముఖంచాటేశారని తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతో మంది జాతీయ ,రాష్ట్ర స్థాయి క్రీడాకారులను అందించిన గార్ల బాస్కెట్ బాల్ కోర్టు నేడు వెల వెల బోతున్నదని క్రీడాకారులు పేర్కొన్నారు. కొంత మంది బాస్కెట్ బాల్ క్రీడలో జాతీయ స్థాయిలో అర్హత పొంది ఉద్యోగాలు చేస్తున్న కొంత ఆర్థిక సహాయం చేయగా సంగం కోర్డు వరకు కొంత మెరుగు పరుచుకొని ఆడుకోవలసిన దుస్థితి ఏర్పడిందని క్రీడాకారులు తమ మనోభావాలను వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన ఇల్లందు నియోజకవర్గ శాసన సభ్యురాలు బానోత్ హరిప్రియ హరిసింగ్ నాయక్ గార్ల బాస్కెట్ బాల్ కోర్టుపై దృష్టి పెట్టి సిమెంట్ కోర్టుకు సహాయ సహకారాలు అందించి కోర్టు పూర్వవైభవం సంతరించుకోవడానికి కృషి చేయాలని క్రీడాకారులు కోరుతున్నారు.

## 13న తొర్రూర్ ప్రజావాణికి కలెక్టర్ రాక



మహబూబాబాద్, మార్చి 11 (మనం ప్రతినిధి): మార్చి 13వ తేదీన తొర్రుర్ ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణిలో పాల్గొని విజ్ఞప్తులను స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ శశాంక తెలిపారు. తేదీ.13-3-2023న సోమవారం తొర్రుర్ ఆర్డీఓ కార్యాలయంలో ఉదయం 10.30 గంటల నుండి 12.30 గంటల వరకు నిర్వహించే ప్రజావాణిలో పాల్గొంటునట్లు తెలియజేస్తూ...తొర్రుర్ డివిజన్ పరిధిలోని అధికారులు తప్పనిసరిగా పాల్గొనాలని ఆదేశించారు. తొర్రుర్ డివిజన్ లోని మండలాల ప్రజలు తమ దరఖాస్తులను అందజేసి సమస్యలను పరిష్కరించుకోవాలని, ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా నడిపిన

# 1743 వాహనాలు స్వాధీనం

### వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్



వరంగల్, మార్చి 11, మనం న్యూస్ : ఏలాంటి డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా నడిపిన 1743 వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారని వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్ తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణతో పాటు, ట్రాఫిక్ క్రమ బద్ధీకరణకై తీసుకుంటున్న చర్యల్లో భాగంగా ట్రాఫిక్‌నిబంధనలను అతిక్రమించే వా హనదారులపై ప్రత్యేక దష్టి సారించడం జరిగింది. ఇందులో భాగంగా గత జనవరి మాసం నుండి కమిషనరేట్ పరిధిలో లైసెన్స్ లేకుండా వాహనాలు వాహనదారులపై పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఈ చర్యల్లో భాగంగా ఈ సంవత్సరం ప్రారంభం నుండి ఈనెల 9 వ తేది వరకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడిపిన వాహనదారులకు చెందిన 1743 వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకోవడం జరిగిందని, జనవరి మాసంలో 471 వాహనాలు, ఫిబ్రవరిలో మాసంలో 944, మార్చి లో నేటి వరకు 294 వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకోని కేసులను నమోదు చేసామన్నారు. స్వాధీనం చేసుకున్న వాహనాల్లో మైనర్ డ్రైవర్లకు చెందిన 98 వాహనాలను కూడా పోలీసులు స్వాధీనం చేసుకోవడంతో పాటు, వాహన యజమానులపై పోలీసులు కేసులను నమోదు చేయడం జరిగింది. ముఖ్యంగా వరంగల్ ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ అదనపు డిసిపి పుష్పా, ఏసిపి మధుసూధన్ అధ్వర్యంలో చేపట్టిన ప్రత్యేక తనీఖీల్లో వరంగల్ ట్రాఫిక్ విభాగంలో 505, హనుమకొండ 300, కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో 320 వాహనాలను ట్రాఫిక్ పోలీసులు స్వాధీనం చేసుకోని కేసులను నమోదు చేసారు.స్వాధీనం చేసుకున్న వాహనాలను వాహన యజమాని తిరిగి పొందాలంటే లైసెన్స్ లేకుండా వాహనం నడిపిన డ్రైవరుకు రోడ్డు రవాణా శాఖ నుండి జారీ కాబడిన లర్నింగ్ లైసెన్స్ కాపీని కోర్టులో సమర్పించడంతో పాటు వాహన యజమానికి కోర్టు విధించిన జరిమానాను చెల్లించి, ట్రాఫిక్ పోలీసులు పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో నిర్వహించే కౌన్సిలింగ్ తరగతులకు వాహన డ్రైవర్ ప్రత్యక్షంగా హజరయిన అనంతరం వాహన యజమానికి వాహనం అందజేయబడుతుందని, ఒకవేళ మైనర్ డ్రైవర్ అయితే జువైనల్ కోర్టు ముందు మైనర్ డ్రైవరును హజరుపర్చడంతో పాటు, వాహన యజమానికి కోర్టు విధించిన జరిమానాను చెల్లించి కౌన్సిలింగ్ కు హజరు కావలసి ఉంటుందని పోలీస్ కమిషనర్ వెల్లడించారు. ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగివుండాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ పోలీసులు తీసుకుంటున్న చర్యలు ప్రతి వాహనదారుడు తమ వంతు సహకారాన్ని అందించాల్సిన బాధ్యత వాహనదారులపై వుందనీ, ఎలాంటి వాహన డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ వాహనదారులకు తెలియజేసారు.





## పోక్సో యాక్ట్ , ఎస్సీ, ఎస్టీ కేసుల్లో

# విచారణ వేగవంతం చేయాలి

**- వ్యవస్థీకృత నేరాలపై నిరంతరం నిఘా**

**- సీసీ కెమెరాల ఆవశ్యకత, ఏర్పాటుపై క్షేత్ర స్థాయిలో దృష్టి**

**- నేర సమీక్షలో పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్**



ఖమ్మం, మార్చి 11 (మనం బ్యూరో) : పోక్సో యాక్ట్ , క్రైమ్ ఎగినెస్ట్ ఉమెన్ , ఎస్సీ ఎస్టీ , గ్రెవ్ కేసుల్లో విచారణ వేగవంతం చేసి చార్జ్ షీట్ సకాలంలో దఖాలు చేసేలా పోలీస్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ తెలిపారు. శనివారం పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన నేర సమీక్షసమావేశంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ....ఖమ్మం కమిషనరేట్ అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో సీసీ కెమెరాల ఏర్పాటు పై విస్తృతంగా ప్రచారం చేయాలని, ప్రతీ గ్రామంలో ప్రజలు స్వచ్ఛందం గాభాగస్వామ్యమై సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేందుకు ముందుకు వచ్చేలా అవగాహన కల్పించాలని సూచించారు. కాలేజీలలో సైబర్ అవేర్నెస్ ప్రోగ్రాం, యాంటీ ర్యాగింగ్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. చట్టవిరుద్ధంగా వ్యవహరించే క్రిమినల్స్, తీవ్రమైన నేరాలకు పాల్పడే నిందుతులపై పిడీ యాక్ట్ అమలు కోసం ప్రతిపాదన పంపాలని, ఆయా కేసుల్లో నిందుతులకు శిక్ష పడేలా చట్టపరమైనకఠిన చర్యలు చేపట్టాలని సూచించారు. పటిష్టమైన నిఘా వ్యవస్థ రూపొందించి జిల్లా సరిహద్దుల నుండి వచ్చే గంజాయి సరఫరా చేసే మూలాలను, కీలక వ్యక్తులను గుర్తించి తీవ్రమైన కేసులు నమోదు చేసి అక్రమ రవాణాను పకడ్బందీగా నియంత్రించే ందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. ఆనంతరం పోలీస్ స్టేషన్ వారిగా పలు నేరాలపై సమీక్ష జరిపారు. నేర సమీక్ష సమావే శంలో అడిషనల్ డిసిపి (ఏఆర్) సుభాష్ చంద్రబో స్, అడిషనల్ డిసిపి (ఎల్అండ్ఓ) కుమారస్వామి, ఏసీపీలు గణేష్, రామోజీ రమేష్, రెహమాన్, ప్రసన్న కుమార్, రామానుజన్, వెంకటస్వామి, రవి, పాపారావు, సిసి ఆర్బిసిఐ గోపి వ మరియు వివిధ పోలీస్ స్టేషన్‌ల సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

## ప్రమాదాలకు నిలయాలు ఈ రోడ్లు

**- కారు, ఆటో ఢీ**

**- ప్రమాదంలో యువకుడికి తీవ్ర గాయాలు**

**- పట్టించుకోని ఆర్ అండ్ బి శాఖ**



దుమ్ముగూడెం, మార్చి 11 (మనం న్యూస్) : మండల పరిధిలోని నరసాపురం తూరుబాక గ్రామాల మధ్యలో ప్రధాన రహదారి మరమ్మత్తులకు గురైంది. అధిక లోడుతో ప్రయాణిస్తున్న ఇసుక లారీలు, ఇతరత్రా వాహనాలు వలన ప్రధాన రహదారి పగిలి గుంతల మయంగా మారింది. ప్రధానంగా మలుపుల వద్ద ఈ రోడ్డు పూర్తిగా ధ్వంసం అయింది.దీంతో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. శనివారం తూర్భాక బ్రిడ్జి వద్ద ప్రమాదవశాత్తు కారు,ఆటో ఢీ కొట్టుకున్నాయి. ఈ ప్రమాదంలో ఓ యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. పలువురికి స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రులను వైద్య సేవ నిమిత్తం భద్రాచలంకు తరలించారు. పొంచి ఉన్న ప్రమాదాలకు నిలవగా ఈ రహదారి ఉన్నా కూడా ఆర్ అండ్ బి శాఖ అధికారులు ఈ రహదారుల వైపు కన్నెత్తి కూడా చూడటం లేదు. ఈ రహదారుల గురించి అనేకమార్లు పత్రికల్లో కథనాలు వచ్చిన ఆర్ అండ్ బి శాఖ అధికారుల తీరు మారడం లేదు. అంతేకాకుండా మండలంలో పర్ణశాల పుణ్య క్షేత్రంలోని సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవం దగ్గర పడుతుండ డంతో, స్వామి వారి కళ్యాణ మహోత్సవ సమయం లో యాత్రికుల వాహనాల వల్ల రద్దీ ఎక్కువై ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి. నిత్యం వాహనాలు రద్దీగా తిరిగే ఈ రహదారిలో ఇటీవల కాలంలో ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయి. ఈ రోడ్డు పూర్తిగా శిథిలావస్థకు చేరుకోవడంతో ప్రయాణికులు, యాత్రికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా ఆర్ అండ్ బి అధికా రులు ఈ ప్రధాన రహదారిపై ఇకనైనా దృష్టి సారించి రహదారికి మరమ్మత్తులు చేసి ప్రమాదాలను అరికట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు.



## మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**- దుబ్బాక జూనియర్ సివిల్ జడ్జి సల్మా ఫాతిమ**



దుబ్బాక టౌన్, మార్చి 11, మనం న్యూస్: మహిళలకు రాజ్యాంగం ద్వారా కల్పించబడిన హక్కుల పట్ల మహిళలు పూర్తి అవగాహన కలిగి ఉండాలని దుబ్బా జూనియర్ సివిల్ జడ్జి సల్మాఫాతిమ అన్నారు. శనివారం స్థానిక కోర్టు ఆవరణలో జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన న్యాయపరమైన అవగాహన ద్వారా మహిళా సాధికారత కల్పించడం అనే కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మహిళలపై జరుగుతున్న ఆకృత్యాలకు అడ్డుకట్ట వేసేందుకు అనేక చట్టాలు రూపొం దించబడ్డాయన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కుల గురించి మహిళలకు అవగాహన ఉండాలని, నేటి మహిళలు అన్ని రంగాల్లో దూసుకు పోతున్నప్పటికీ మహిళలకు ఆయా చట్టాలపై పూర్తి అవగాహన లేకపోవడం చాలా బాధాకరమన్నారు. గృహహింస చట్టం, డివిసి, భరణం కోరే కేసులకు సంబంధించిన వాటిపై మహిళలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత పోలీసులు, న్యాయవాదులపై ఉందన్నారు. మహిళలు, చిన్నారులపై లైంగిక దాడులు జరిగినపుడు భయపడకుండా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని, వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ సమావేశంలో దుబ్బాక సిఐ మున్నారు కృష్ణ, నాయవాదులు, ఎస్ఐ, మెప్మా, అంగన్ వాడి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## బ్యాంకు వినియోగదారుల గోస..

**- డబ్బులు తీసుకుంటాం...కానీ ఇవ్వము**

**- యాభైవేల రూపాయలలోపు తీసుకోవాలంటే సర్వీస్ కేంద్రాల చుట్టూ తిరగవలసిందే**



వీణవంక-మార్చి11 మనంన్యూస్: ఎస్‌బిఐ బ్యాంకు అధికారుల తీరుపై వినియోగదారులు మండిపడుతున్నారని, స్టేట్‌బ్యాంకు ఆఫ్ఇండియా(ఎస్‌బిఐ)లోని వినియోగదారులు వారి అవసరాల నిమిత్తం 50వేల రూపాయల లోపు డబ్బులు తీసుకోవాలంటే సర్వీస్ కేంద్రాల చుట్టూ తిరుగవలసి వస్తుందని వీణవంక మండల భారతీయ జనతా పార్టీ యువ మోర్చానాయకులు మోర్తాల రఘువరణ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన హిమ్మత్‌నగర్‌లో మాట్లాడుతూ జమ్మికుంట పట్టణంలో ఉన్న ఎస్‌బిఐ రెండు బ్రాంచిలలో పలు గ్రామాల నుండి వినియోగదారులు వివిధ రకాల లావాదేవీల నిమిత్తం నిత్యం వేలసంఖ్యలో బ్యాంకు కు వస్తుంటారని, సేవింగ్ ఖాతాలో ఉన్న డబ్బులను తీసుకుందామని వృద్దులు, మహిళలు, వికలాంగులు గంటల తరబడి బ్యాంకులో వేచి ఉండి తీరా కౌంటర్ దగ్గరకు పోయి అడిగితే బ్యాంకు ఉద్యోగులు 50వేల రూపాయల పైన అయితే ఇక్కడ ఇస్తున్నాము కానీ ఆ లోపు డబ్బులు తీసుకోవాలనుకుంటే సర్వీస్ కేంద్రాలకు వెళ్లాలని చెప్పడంతో వినియోగదారులు రోజంతా డబ్బుల కోసం తమ పనులు వదిలేసి సేవా కేంద్రాల చుట్టూతిరుగుతున్నారని అన్నారు. బ్యాంకు ఓ చోట, సర్వీస్ ప్యాంట్ మరోచోట ఉండడంతో అడ్రస్ తెలియక వినియోగదారులు గందరగోళానికి గురవుతున్నారని, అడ్రస్ చెప్పాల్సిన బాధ్యతగల ఉద్యోగులు, సిబ్బంది వినియోగదారులను ఈసడించుకోవడం అత్యంత బాధాకరమని అన్నారు. సేవాకేంద్రా లను బ్యాంకుకు సమీపంలో ఏర్పాటు చేసుకుంటే వినియోగదా రులకు ఇక్కట్లు తప్పేవి గదా అని అన్నారు. ఈ విషయమై జిల్లా ఎస్‌బిఐ ఉన్నాతాధికారులు వినియోగదారులకు అవసరమున్నా మేరకు నగదును బ్యాంకులో అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఘనంగా వెంకటేశ్వర స్వామి వారి వార కళ్యాణం



చిల్పూర్, మార్చి 11, మనం న్యూస్ : చిల్పూర్ మండల కేంద్రంలోని శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామి వారి వార కళ్యాణం శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు రవీందర్ శర్మ సౌమితి రంగాచార్యులు నేతత్వంలో స్వామివారి కల్యాణాన్ని భక్తజనుల సమక్షంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామివారి కల్యాణ కార్యక్రమానికి ఆలయ అభివద్ధి కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు కార్యనిర్వాహణాధికారి వెంకట్రావు కమిటీ సభ్యులు హాజరు కాగా కళ్యాణాన్ని వేద పండితుల మంత్రోత్సవాలతో ఘనంగా నిర్వహించారు కళ్యాణ మెత్సవం అనంతరం మండలంలోని చిన్న పెండల గ్రామానికి చెందిన గజవెల్లి వెంకన్న సింధు కళాకారుల బందం ఆధ్వర్యంలో సతి తులసి నాటకాన్ని ప్రదర్శించారు స్వామి వారి కళ్యాణ మెత్సవంసందర్భంగా హనుమకొండకు చెందిన గుండ్రాతి ప్రతిమ రవి ప్రసాద్ సూర్య కళ ప్రశాంత్ రుక్మిణిలు స్వామివారి కళ్యా ణానికి హాజరైన భక్తజరులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



## ప్రభుత్వ జూనియర్ కళాశాల పేరు సవరిస్తూ జీఓ జారీ

రాయపర్తి, మార్చి 11, మనం న్యూస్ : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల పేరును రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివద్ధి ఆర్డబ్ల్యూఎస్ శాఖామాత్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు సవరిస్తూ రాష్ట్ర ఉన్నత విద్యా శాఖ-బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ కార్యదర్శి వాకాటి కరుణ శనివారం జీఓ జారీ చేశారు. మండల కేంద్రంలో 2001 లో ఏర్పాటైన ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనాల నిర్మాణం కోసం ఇదే గ్రామానికి చెందిన మల్లెల వెంకట రామారావు, పంచాయతీ రాజ్ జిల్లా స్థాయి అధికారి మల్లెల శ్రీనివాసరావు సోదరులు ఎకరం భూమిని ప్రభుత్వానికి భూదానం చేశారు. సదరు భూమిలో జూనియర్ కళాశాలకు శాశ్వత భవనాల నిర్మాణం చేపట్టారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాలు, భూదాతల విజ్ఞప్తి మేరకు మల్లెల వెంకట రామారావు, శ్రీనివాసరావు తండ్రి అయిన మల్లెల వెంకటేశ్వరరావు స్మారక ప్రభుత్వ జూనియర్ కళాశాల గా నామకరణం చేస్తూ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ కార్యదర్శి వాకాటి కరుణ జీఓ ను వెలువరించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇకనుండి మల్లెల వెంకటేశ్వరరావు స్మారక ప్రభుత్వ జూనియర్ కళాశాల గా రికార్డులలో నమోదు కానుంది. ప్రభుత్వం వెలువరించిన ఉత్తర్వులతో భూదాతల కుటుంబం హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన మంత్రి ఎర్రబెల్లి



రాయపర్తి, మార్చి 11, మనం న్యూస్ : వరంగల్ జిల్లా రాయపర్తి మండలం గన్నరం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు, గ్రామ ఉప సర్పంచ్ మండల శ్రీలత - శ్రీనివాస్ గౌడ్ ల కుమారుడు రాజశేఖర్ గౌడ్ - సౌమ్య వివాహం పాలకుర్తి మంగళ్య గార్డెన్స్ లో జరుగగా శనివారము ఈ వివాహ వేడుకలో పాల్గొని నూతన వధువరులను రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివద్ధి, ఆర్ డబ్ల్యూ ఎస్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆశీర్వదించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నూతన వధూవరులు అష్టైశ్వర్యాలతో జీవితం గడపాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గన్నవరం గ్రామ సర్పంచ్ భాస్కర్, వార్డు సభ్యులు, గ్రామస్తులు, టిఆర్ఎస్ కార్యకర్తలు, బంధువులు, స్నేహితులు పాల్గొన్నారు.

## పుస్తె మట్టెలు అందజేత



నర్మెట్ట, మార్చి 11, మనం న్యూస్ : మండల కేంద్రానికి చెందిన వంగ మాధవి సుధాకర్ దంపతుల కుమార్తె స్వాతి అమ్మపురానికి చెందిన కుంటి విజయ పరిషయ్య కుమార్తె ల వివాహాలు శనివారం జరిపించారు కాగా బిజెపి రాష్ట్ర నాయకులు ముక్కెర తిరుపతిరెడ్డి అందించిన పుస్తె మట్టెలను బిజెపి పార్టీ మండల శాఖ అధ్యక్షుడు రాజు వివాహానికి హాజరై పుస్తె మట్టెలు అందించి నూతన వధూవరులను ఆశీర్వదించారు. వివాహ కార్యక్రమాలకు హాజరైన వాటిలో పార్టీ ప్రధాన కార్యదర్శి పెన్నింటి శ్రీనివాసరెడ్డి, కార్యదర్శి గంగం ప్రభాకర్ రెడ్డి, నాయకులు ఆంజనేయులు, కందకట్ల ఉపేందర్, రాజు, గోలి రాజు, వ్యాగల రమేష్, కొమురెల్లి మోహన్, బ్రహ్మచారి, చిలుక కష్ణ, అశోక్ తదితరులున్నారు

## ఎర్రగట్టు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే అరూరి



హసన్‌పర్తి, మార్చి 11, మనం న్యూస్ : హసన్‌పర్తి ఎర్రగట్టు గుట్ట శ్రీ వెంకటేశ్వర స్వామి వారి బ్రమ్హోత్సవాల జాతరలో భాగంగా స్వామి వారిని బీఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్దన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, పూజారులు ఎమ్మెల్యే కు స్వాగతం పలికి స్వామి ఆశీర్వచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగులకు అన్నదానం చేసిన శరత్



స్టేషన్ ఘన్పూర్, మార్చి 11, మనం న్యూస్ : స్టేషన్ ఘన్పూర్ మండలం అశ్వినిపల్లి గ్రామానికి చెందిన శరత్ ప్రతి శనివారము శివునిపల్లి ఘనపూర్ పట్టణములో అనాధలుగా ఉంటున్న వారికి అన్నదానం చేస్తూ ఉంటారు ఈ సందర్భంగా శరత్ మాట్లాడుతూ అన్ని దానాల కెల్లా అన్నదానం గొప్పదని అన్నీ ఉన్నా మనమే ఒక్కొక్కసారి అన్నం దొరకక ఇబ్బందులు పడుతున్నామని అయితే రోడ్డు వెంట ఎవరూ వస్తారు ఏదో సాయహాయము అందిస్తారో అంటూ ప్రతిరోజు ఎదురుచూస్తున్న వారికి నా వంతుగా ప్రతి శనివారము అన్నదానం చేసి వారి ఆకలి తీరుస్తానని ఆయన. మనం తో చెప్పారు. శరత్ చేస్తున్నా ఈ అన్నదాన కార్యక్రమానికి పట్టణ కేంద్రంలోని పలువురు షరతులు అభినందించారు. ఘనపూర్, శివునిపల్లి, పాలకుర్తి రోడ్ నందు వికలాంగులకు అన్నదాన కార్యక్రమంలో భాగంగా అన్నదానం నిర్వహించడం శరత్ ను ఆదర్శంగా తీసుకుని మరింత కార్యక్రమాలు నిర్వహించాలని వారన్నారు.

# రిటైర్డ్ ఎంప్లాయిస్ భవనం పరిశీలించిన ఎమ్మెల్యే



మట్టెవాడ, మార్చి 11, మనం న్యూస్ : రిటైర్డ్ ఎంప్లాయిస్ భవనం మంజూరు కోసం చార్‌బౌలి వాటర్ ట్యాంక్ వద్ద వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ శనివారం పరిశీలించారు. ఎమ్మెల్యే వెంట పలువురు బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంప్లాయిస్ పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే నరేందర్ ను సన్మానించిన పకీర్ల సంఘం నాయకులు

వరంగల్ శివనగర్, మార్చి 11, మనం న్యూస్ : వరంగల్ జిల్లా



కలెక్టరేట్ నిర్మాణానికి వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని అజంజాహి మిల్స్ గ్రౌండ్ స్థలాన్ని కేటాయిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన సందర్భంగా శనివారం వరంగల్ జిల్లా పకీర్ల సంఘము నాయకులు శివనగర్ లోని క్యాంపు ఆఫీస్ లో ఎమ్మెల్యే నరేందర్ ను మర్యాదపూర్వకంగా కలిసి బొకే ఇచ్చి శాలువాతో సన్మానించి కతజ్ఞతలు తెలిపారు.

### మంత్రి ఎర్రబెల్లి ని మర్యాదపూర్వకంగా కలసిన ఎమ్మెల్యే నరేందర్



వరంగల్, మార్చి 11, మనం న్యూస్ : వరంగల్ జిల్లా కలెక్టరేట్ నిర్మాణానికి వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని అజంజాహి మిల్స్ గ్రౌండ్ స్థలాన్ని కేటాయిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసిన సందర్భంగా శనివారం హన్మకొండలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో జిల్లా మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకరరావు ను వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ మర్యాదపూర్వకంగా కలిసి బొకే ఇచ్చి శాలువాతో సన్మానించి కతజ్ఞతలు తెలిపారు. కలక్టరేట్ వరంగల్ కేంద్రంగా ఏర్పాటుకు సహకరించిన జిల్లా ఎమ్మెల్యేలకు కతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలతో పాటు కలెక్టర్ గోపి ఉన్నారు.

# ఎస్సార్ కే స్కూల్లో స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ ప్రోగ్రాం



భీమదేవరపల్లి, మార్చి 11, మనం న్యూస్ : మండలంలోని ముల్కనూర్ ఎస్ఆర్‌కే లీడ్ స్కూల్లో స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ ను పాఠశాల ప్రిన్సిపల్ కాశిరెడ్డి ఆదిరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి అప్పని వెంకటేశ్వరరావు, లీడ్ ఏఈఎం నరేష్ కుమార్, విజ్ఞాన్ స్కూల్ కరస్పాండెంట్ కోటేశ్వర్ హాజరయ్యారు. ఈ కాన్ఫరెన్స్ ద్వారా విద్యార్థులు కాన్సెప్ట్ బేస్డ్ ఆధారంగా తయారు చేసిన ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులకు టివి, ట్యాబ్ ద్వారా విద్యార్థులకు అందించే విద్యను ప్రత్యక్షంగా చూపించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, విద్యార్థులకు లీడ్ కరికులం ద్వారా నాణ్యమైన విద్యను అందించడంలో అధ్యాపకుల పాత్ర ఎంతో ముఖ్యమైనదని అన్నారు. ప్రతి విద్యార్థికి ప్రాథమిక దశలోనే చదవడం రాయడం రావాలని అన్నారు. లీడ్ ఎఈఎం నరేష్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో టాప్ 50 లో ఎస్ఆర్‌కే 32 వ స్థానంలో ఉండడం అభినందనీయమని అన్నారు. ఉమ్మడి వరంగల్, కరీంనగర్ జిల్లాలలో 10 వ, స్థానంలో ఉందని, ఈ ఘనత సాధించడంలో ఉపాధ్యాయుల పాత్ర ముఖ్యమైనదని అన్నారు. కోటేశ్వర్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతంలో కార్పొరేట్ స్థాయి విద్యను అందించడంలో ఎస్ఆర్‌కే ముందు ఉండడం అభినందనీయమని అన్నారు. అనంతరం లీడ్ కరికు లంలో సూపర్ టీచర్ ట్రైనింగ్ పొందిన అధ్యాపక బందమునకు మండల విద్యాధికారి చేతుల మీదుగా లీడ్ అకాడమీ సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బందం కష్ణ, రాజు, కవిత, శ్వేత, స్వాతి, స్రవంతి, మానస, కే స్రవంతి, కే శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

# పురుగుల మందు తాగి ఆత్మహత్య

- రెండో పెళ్లి చేసుకొని భర్త వేధింపులే కారణం



స్టేషన్ ఘన్‌పూర్, మార్చి 11, మనం న్యూస్ : స్టేషన్ ఘన్పూర్ మండలం ఇప్పగుడం గ్రామానికి చెందిన కడారి హైమ 35 సంవత్సరాలు చేసుకున్నట్లు స్టేషన్ ఘన్పూర్ సిఐ రాఘవేందర్ తెలిపారు. వివరాల్లోకి వెళితే స్టేషన్ ఘన్పూర్ మండలం ఇప్పగూడెం గ్రామానికి చెందిన హైమ గత 17 సంవత్సరాల క్రితం జఫర్గడ్ మండలానికి చెందిన షాపిల్లి గ్రామ నివాసియైన సాంబరాజుకు ఇచ్చి వివాహం జరిపించారు వీరికి కూతురు, కుమారుడు కొంతకాలం బాగుగానే ఉన్నారు అయితే కుటుంబంలో తరచూ భార్యాభర్తల మధ్య గొడవ రావడంతో ఇద్దరు విడిపోయారు సాంబరాజు మరో వివాహం చేసుకున్నాడు ఇందుకుగాను హైమకు రెండు ఎకరాల పొలాన్ని అప్పటి పెద్ద మనుషులు ఆమెకి ఇచ్చారు దాంతో హైమా ఇద్దరి పిల్లల్ని చూసుకుంటూ కుటుంబాన్ని గడిపేది ఇప్పగూడెంలో కూలీనాలీ చేసుకుంటూ ఇద్దరి పిల్లల్ని చూసుకుంటున్న క్రమంలో సాంబరాజు ఇటీవల రెండు ఎకరాల పొలానికి రావలసినటువంటి కవులు డబ్బులు ఇవ్వకపోవడంతో మనస్థాపానికి గురై ఇప్పగూడెం నుండి ఆటోలో ఘన్పూర్ కు వస్తూ మారుగమధ్యలో విశ్వనాధపురం. వద్దదిగి పురుగుల మందు తాగి రోడ్డుపైన నిలబడింది ఇంతలో అదే గ్రామానికి చెందిన మరో ఆటో రావడంతో ఆటోల ఎక్కి ఆటోలో సొమ్మసిల్లి పడిపోయింది అదే గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ కావడం వల్ల హైమా అన్న దామోదర్ వద్దకు వెళ్లి విషయం చెప్పారు మళ్ళీ స్టేషన్ ఘన్పూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకురాగా హైమ చనిపోయినట్లు తెలిపారు స్థానిక ఏఎస్ఐ రాజమౌళి పంచనామ చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ రాఘవేందర్ తెలిపారు.

# ప్రభుత్వ అసంబద్ధ వారాబంధి విధానం వల్ల ఎండిపోయిన పంటలు

- సాగర్ ఆయకట్టులో ఎండిపోయిన మొక్కజొన్న, వరి పంటలకు
- ఎకరాకు రూ. లక్ష నష్టపరిహారం అందించాలి
- తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు



కొణిజర్ల, మార్చి 11 (మనం న్యూస్): ఖమ్మం జిల్లాలో సాగర్ ఆయకట్టు పరిధిలో ఎండిపోయిన మొక్కజొన్న వరి పంట లకు ఎకరాకు లక్ష రూపాయలు నష్టపరిహారం అందించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో చిన్న మునగాల రైతులు ఎండిపోయిన మొక్కజొన్న వరి పంట వద్ద ఎకరాకు లక్ష రూపాయలు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా ఇరిగేషన్ అధికారులు సమన్వయం లేకపోవడం వల్ల ఖమ్మం జిల్లాలో వేల ఎకరాల్లో యాసంగి పంటలు ఎండిపోతున్న పరిస్థితి నెలకొందని అన్నారు, నాగార్జున సాగర్ ప్రాజెక్టు నుంచి ఎడుమ కాల్వకు 11 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేయాల్సి ఉండగా కేవలం ఆరున్నర వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు అని పాలేరు రిజర్వాయర్ కు వచ్చే సరికి మూడు వేల క్యూసెక్కుల నీరు సరఫరా కావడం దీని మూలంగా ఖమ్మం జిల్లాలో సాగర్ ఆయకట్టు చివర భూములకు సాగునీరు అందటం లేదు మరోవైపు వారాబంధి విధానాన్ని అమలు చేసి రైతుల పంటలను ప్రభుత్వం ఎండపెట్టింది అని, పంటలు ఎండిపోకుండా రైతులు వేలాది రూపాయలు ఖర్చు పెట్టి అపరభగీరత ప్రయత్నాలు చేసి అలసిపోయారు అని అన్నారు ఎండిపోయిన మొక్కజొన్న వరి పంటలకు ప్రభుత్వం బాధ్యత వహించి ఎకరాకు లక్ష రూపాయలు నష్టపరిహారం అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు చెరకు మల్లి కుటుంబరావు మండల నాయకులు చింతనిప్పు నరిసింహారావు, తాతా నగేష్, తాతా పుల్లయ్య, తాతా రామారావు, చెరకు మల్లి చిన్న పిచ్చి బాబు, కస్తాల సురేష్, గుడిమల్ల సర్వేష్,వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం మైనార్టీ సెల్ జిల్లా కాంగ్రెస్ చైర్మన్‌గా నిజాముద్దిన్



హుజూర్‌నగర్, మార్చి 11, మనం న్యూస్: కాంగ్రెస్ పార్టీ అనుబంధ ముస్లీం మైనార్టీ కమిటీ చైర్మన్‌గా ఎండీ. నిజాముద్దిన్‌ను నియమించారు. మండల పరిధిలోని లింగగిరి గ్రామానికి చెందిన ఎండీ. నిజాముద్దిన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులుగా పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, ముస్లీం మైనార్టీ సమస్యల పరిష్కారానికి ఎంతో కృషి చేశారని రెండవ సారి ఏకగ్రీవంగా జిల్లా కాంగ్రెస్ ముస్లీం మైనార్టీ చైర్మన్‌గా ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు నియమించడం జరిగింది. ఈ సందర్భంగా ఎండీ. నిజాముద్దిన్ మాట్లాడుతూ.... తన నియామకానికి సహకరించిన ఉమ్మడి నల్గొండ జిల్లా కాంగ్రెస్ నాయకులకు, ముస్లీం మైనార్టీ నాయకులకు కృతజ్ఞతలు తె లుపుతూ ముస్లీంలకు 12శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు.

## వికలాంగులకు బస్సు పాసుల పంపిణీ



అనంతగిరి, మార్చి 11 (మనం న్యూస్): మండలంలోని అమీనాబాద్ గ్రామంలో శనివారం కోదాడ ఆర్టీసీ డిపో వారి ఆధ్వర్యంలో వికలాంగులకు బస్సు పాసులు అందజేశారు. ఈ పాస్ ద్వారా50% రాయితీ టికెట్ తో వికలాంగులు ఆర్టీసీ బస్సులలో ప్రయాణం చేయవచ్చని ఆర్టీసీ అధికారులు తెలిపారు. అనంతరం గ్రామ సర్పంచ్ ముత్తినేని కోటేశ్వరావు మాట్లాడుతూ కోదాడ ఆర్టీసీ డిపో అధికారులు గ్రామానికి వచ్చి స్వచ్ఛందంగా వికలాంగులకు బస్సు పాసులు ఇవ్వడం చాలా సంతోషకరమని వారికి మా గ్రామం తరపున ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్ని రకాల ఇబ్బందులను ఎదుర్కొంటున్న దివ్యాంగులకు ఇంత బ్రహ్మాండమైన అవకాశాన్ని కల్పించినందుకు ఈ చక్కని అవకాశాన్ని ఉపయోగించుకొని అప్పుడప్పుడు ఆర్టీసీ ప్రయాణాన్ని కొనసాగించాలని కోరారు ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రామినేని పవన్ ఆర్టిసి సిబ్బంది రవికుమార్ ఎస్ఎస్ రావు షేక్ అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి వరంగల్ జిల్లా

## బాలికలు అన్ని రంగాల్లో రాణించాలి

- సమాజంలో మహిళల పాత్ర కీలకం
- భూపాలపల్లి జడ్జి నారాయణ బాబు





మల్హర్, మార్చి 11, మనం న్యూస్: సమాజంలో బాలికలు, మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, కుటుంబ పోషణలో మహిళల పాత్ర కీలకమని భూపాలపల్లి డిస్టిక్ అండ్ సెషెన్స్ జడ్జి నారాయణ బాబు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలంలోని మల్లారం కస్తూర్బా గాంధీ పాఠశాలలో శనివారం న్యాయ విజ్ఞాన సదస్సు కార్యక్రమాన్ని బాలికలతో నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు సంబంధించిన చట్టాల గురించి (పోక్సో యాక్ట్, లైంగిక వేధింపులు, గృహహింస)కు సంబంధించిన పలు చట్టాలపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జడ్జి నారాయణ బాబు మాట్లాడుతూ.. స్త్రీలకు పురుషులతో పాటు ఆస్తిలో సమాన హక్కు ఉందని తెలిపారు. మహిళలు ఆత్మరక్షణ కోసం నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. బాలికలు ఆత్మవిశ్వాసాన్ని పెంచుకొని సమాజంలో జరుగుతున్న దారుణాలను ధైర్యంగా ఎదుర్కోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జెడ్జ్ రామ్ చెందర్ రావు, కాటారం సీఐ రంజిత్ రావు, కొయ్యూరు ఎస్ఐ నరేష్, కాటారం ఎస్ఐ సుధాకర్, ప్రిన్సిపల్ సుజాత, అడ్వకేట్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, కళాశాల విద్యార్థినిలు, తదితరులు పాల్గొన్నారు.

## విష జ్వరంతో వ్యక్తి మృతి

- వల్లెంకుంట గ్రామంలో తీవ్ర విషాద ఛాయలు



మల్హర్, మార్చి11, మనం న్యూస్: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలం వల్లెంకుంట గ్రామంలో విష జ్వరం సోకి రైతు మరణించిన విషాదకర సంఘటన శనివారం నాడు చోటుచేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం కటకం రాజయ్య (45) గత మూడు రోజుల క్రితం జ్వరం రావడంతో స్థానిక వైద్యులతో చికిత్స చేయించుకున్నప్పటికీ జ్వరం తగ్గకపోవడంతో కుటుంబ సభ్యులు కరీంనగర్ లోని ఒక ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స చేయించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్య సేవల కొరకు హైదరాబాద్ లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్చగా అక్కడ చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. అందరితో స్నేహపూర్వకంగా కలిసిమెలిసి ఉండే కటకం రాజయ్య మృతి చెందడంతో వల్లెంకుంట గ్రామంలో తీవ్ర విషాద ఛాయలు నెలకొన్నాయి.

## రిలే నిరాహార దీక్షను జయప్రదం చేయండి

- తెలంగాణ రాష్ట్రంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసే వరకు పోరాటాలు సాగిస్తాం
- మధిర పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షుడు వనమా కిరణ్ కుమార్



మధిర, మార్చి 11, (మనం న్యూస్): ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసే వరకు పోరాడుతాం మధిర మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వనమా కిరణ్ కుమార్ విలేకరుల సమావేశంలో తెలియజేశారు.ఈనెల 14వ తారీకు ఖమ్మం ధర్నాచౌక్‌లో జరగబోయే ఒకరోజు రిలే నిరాహార దీక్ష కార్యక్రమానికి పట్టణము, మండలంలోని ఆర్యవైశ్య సోదరు లందరూ పాల్గొనవలసిందిగా మనవిచేస్తున్నామని, టిఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టోలో ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి ఇంతవరకు అమలపరచక పోవడం వల్ల తెలంగాణలోని ఆర్యవైశ్య బీద కుటుంబాలు ఆర్థికంగా చాలా ఇబ్బందులు పడుతున్నవి. కులానికి పెద్ద కులమైనా గాని మా ఆర్యవైశ్యుల్లో కూడా రోజువారి కూలీలు గాను, వంట పని వారిగాను, తోపుడుబండ్ల ద్వారా చిరు వ్యాపారం చేసుకుని జీవనం సాగిస్తున్న వారు కూడా చాలా దయనీయమైన స్థితిలో ఉన్నారు. ప్రభుత్వపరంగా వారికి ఎటువంటి ఆర్థిక ఆధారువు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసినట్లయితే ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న వారికి విద్య, వ్యాపారం, ఉద్యోగ పోటీ పరీక్షలకు కోచింగ్ కొరకు, విదేశీ విద్య కొరకు కార్పొరేషన్ ద్వారా ఆర్థిక చేయూత నిచ్చినట్లయితే ఆర్థికంగా వెనకబడిన వారికి ముందడుగు వేసే అవకాశం వస్తుంది. కావున ప్రభుత్వం వెంటనే ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఆర్యవైశ్యులలో ఉన్న బీదవారికి సహాయపడవలసిందిగా మనవి చేస్తూ ఖమ్మంలో జరిగే ఒక రోజు రిలే నిరాహార దీక్షను జయప్రదం చేయవలసిందిగా మధిర పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కుమార్ విలేకరుల సమావేశంలో తెలియజేశారు. ఈ సమావేశంలో ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆర్గనైజింగ్ సెక్రటరీ చారుగుండ్ల నరసింహమూర్తి, వెచ్చ వీరభద్రరావు, వేములపల్లి శ్రీనివాసరావు, అమరా గోపాలకృష్ణ, వనమా తేజ, ఓలేటి వేణు, సముద్రాల ఉపేంద్ర, తదితరులు, పాల్గొన్నారు.

## మాణిక్ రెడ్డికే మొదటి ప్రాధాన్యత ఓటు వేయండి

● యూటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాములు



కోడంగల్ మార్చి 11 మనం న్యూస్: హైదరాబాద్- రంగారెడ్డి- మహబూబ్ నగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కోడంగల్ నియోజకవర్గ పరిధిలోని టియస్ యూటిఎఫ్ ఆధ్వర్యంలో ముమ్మరంగా ప్రచారం కొనసాగించారు. నియోజకవర్గ పరిధిలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులతో మాట్లాడుతూ, ఉపాధ్యాయులు తమ మొదటి ప్రాధాన్యత ఓటు మాణిక్ రెడ్డికి వేయాలని, జిల్లా కార్యదర్శి రాములు పేర్కొన్నారు.ఉపాధ్యాయుల సమస్యల సాధన కోసం పాపన్న గారి మాణిక్ రెడ్డిని గెలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈకార్యక్రమంలోయూటిఎఫ్ జిల్లా కార్యదర్శి మల్లేశం,అంజనాయక్, అశోక్, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా జరుపుకున్న 35వ సంవత్సరం దినోత్సవ వేడుకలు



నాగార్జునసాగర్, మార్చి 11 (మనం న్యూస్): మహాత్మ జ్యోతి బాపూలే తెలంగాణ బీసీ గురుకుల పాఠశాల మరియు కళాశాలలకు ముఖ్యఅతిథిగా విచ్చేసి 35వ సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుటకు విచ్చేసి దీపాలను వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించిన నల్లగొండ రీజనల్ కోఆర్డినేటర్ షకీన మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు పూర్తిగా కళాశాల అధ్యాపకులు చేసే కృషి పై ఆధారపడి ఉందని విద్యార్థులు పూర్తిస్థాయిలో కష్టపడి చదివి ఈ పాఠశాల కళాశాలకు ఎనలేని కీర్తి ప్రతిష్ట తెచ్చి రాబోయే భవిష్యత్తుకు పునాదివేయాలని 35 సంవత్సరాల కాలంలో దేశ దేశాలలో నాగార్జునసాగర్ బీసీ జూనియర్ కళాశాల మరియు పాఠశాల పేరు తరతరాలకు గుర్తుండిపోయేలా అన్ని రంగాల్లో రాణిస్తున్న విద్యార్థులకు అభినందనలు తెలిపారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ రజనీకాంత్ మాట్లాడుతూ విద్యార్థులు నేటి వరకు కష్టపడి చదివి దానికి ఫలితం లభించాలంటే 15వ తేదీ నుండి జరగబోయే ఇంటర్ పరీక్షలకు సిద్ధంగా ఉండాలని రేపటి తరానికి మీరే ఆదర్శం అని తెలిపారు ఈ కార్యక్రమంలో నాగార్జునసాగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నాగరాజు పూర్వ ప్రిన్సిపాల్ మాధవరెడ్డి చక్రపాణి గోపాల్ శివాజీ రాజ్ తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## ఉన్నవాడే కొంచెం ఇస్తే అసలు లేని వాడు ఉండడు

● తెలంగాణ రాష్ట్ర మత్స్యకారుల సంక్షేమ సంఘం సోషల్ మీడియా రాష్ట్ర అధ్యక్షుడు

● మర్రి భరత్ ముదిరాజ్



నల్లగొండ, మార్చి 11 (మనం న్యూస్): నల్గొండ జిల్లా గొల్లగూడ కాలనీకి చెందిన చింతల.సునీత గారి తల్లి నాగమ్మ (49)సంవత్సరాలు నాగమ్మ కి గత కొన్ని సంవత్సరాలనుండి పక్షవాతంతో కాళ్ళు చేయి పని చేయక ఇంట్లోనే వుంటూ ఎంతో అస్తవస్థతతో వైద్యానికి కూడా ఖర్చు సరిపోక ఒంట్లో బాధను కన్నీటి చుక్కలతో ప్రతి రోజు చాస్తు చావు బతుకుతు ల మధ్య వల వల వాపోతున్నారు ఒక వికలాంగురాలు అయ్యి వచ్చే పింఛన్ తో తన కుమార్తె ఇండ్లలో పని చేస్తే వచ్చే డబ్బులతో కాలం వెళ్ళాదిస్తున్నారు మూడు నాలుగు వేల రూపాయలతో వచ్చే పింఛన్ తో వైద్యానికి ఇంటి రెంటు కు కూడా వెళ్లడం లేదు, డబల్ బెడ్ రూమ్ ఇంటికి దరఖాస్తు పెట్టిన ఎటువంటి రెస్పాన్స్ లేదు ఇలాంటి కుటుంబంని ఆదుకోవాల్సిన బాధ్యత జిల్లాలో సేవాగుణం కలిగిన నాయకులు లేదా స్థానిక ఊౌల గారు ఇంకా పెద్దలు ఎవరు వున్నా సరే ఆదుకోవాల్సిందిగా కోరుతున్నాం, అని తెలంగాణ రాష్ట్ర మత్స్యకారుల సంక్షేమ సంఘం సోషల్ మీడియా రాష్ట్ర అధ్యక్షులు తెలియజేశారు

## దొంగల పట్ల అప్రమత్తంగా ఉండాలి

● ఎస్ఐ సైదులు



బీబీనగర్, మార్చి 11 (మనం న్యూస్): మండలంలో దొంగతనాలు ఎక్కువ అవుతున్న నేపథ్యంలో ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకొని అప్రమత్తంగా ఉండాలని ఎస్సై సైదులు సూచించారు. ఒంటరిగా ఉంటున్న వృద్ధ మహిళలు జాగ్రత్తగా ఉంటూ ఎవరైనా గుర్తుతెలియని వ్యక్తులు, అనుమానిత వ్యక్తులు వచ్చి డోర్ కుట్టినట్లయితే ఎట్టి పరిస్థితుల్లో డోర్ తీయకుండా పక్కవారికి గాని, పోలీసువారికి గాని 100 డయల్ ద్వారా గాని సమాచారం అందించాలని కోరారు. అదేవిధంగా గ్రామాల్లో ఎవరైనా కొత్త వ్యక్తులు గాని, గుర్తు తెలియని వ్యక్తులు గాని వచ్చి ఏదైనా సమాచారం అడిగినప్పుడు వారి పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. ముఖ్యంగా నెంబర్ ప్లేట్ లేకుండా ఉన్నటువంటి బైక్ లపై వచ్చి హెల్మెట్ పెట్టుకొని లేదా మాస్క్ పెట్టుకొని అనుమానాస్పదంగా తిరిగినట్లయితే వెంటనే పోలీస్ వారికి సమాచారాన్ని అందించాలని కోరారు. వేసవికాలం సమీపిస్తున్న నేపథ్యంలో ఆరు బయట, బిల్డింగ్ పైన పడుకునేవారు ఎటువంటి విలువైన ఆభరణాలు ధరించి పడుకోకూడదని సూచించారు. ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించి, దొంగతనాల నియంత్రణకు తోడ్పడాలని ఎస్సై కోరారు.

# బీఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ ఎంపీటీసీ





● వికారాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్

వికారాబాద్ మార్చి 11 మనం న్యూస్: వికారాబాద్ జిల్లా, భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు,వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ గారి సమక్షంలో,శనివారం నాడు మోమిన్ పేట్ మండల కేంద్రానికి చెందిన ఎంపీటీసీ కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ ఏ. రోజ కాంగ్రెస్ పార్టీ మాజీ వార్డు సభ్యులు చంద్రకాంత్ ముఖ్య నాయకులు రవి,నర్సిములు, నాగయ్య,నరేష్,సురేష్ వారి అనుచరులు 150 మంది కాంగ్రెస్ పార్టీ నుండి భారత రాష్ట్ర సమితి పార్టీలో చేరారు.నూతనంగా పార్టీలో చేరిన వారికి బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధుల ు,పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీకి రాజకీయంగా గుణపాఠం చెప్తాం

● ఎస్సీ వర్గీకరణతోనే మాదిగ మరియు ఉపకులాల ప్రజలకు సామన అవకాశాలు దక్కుతాయి

● మాదిగల సంగ్రామ యాత్ర 4వ రోజుకు బషీరాబాద్ మండలనికి చేరుకుంది

● ఎం ఆర్ పి ఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి కోళ్ళ శివ మాదిగ



బషీరాబాద్, మార్చి 11, మనం న్యూస్: 8న వికారాబాద్ జిల్లా దౌల్తబాద్ మండల కేంద్రంలోని డా. అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి ప్రారంభమైన మాదిగల సంగ్రామ 2వ విడత పాదయాత్ర ముఖ్య ఉద్దేశం ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చేపట్టడంలో నిర్లక్ష్యం వహిస్తు 2014లో అప్పటి కేంద్ర ప్రతిపక్ష పార్టీ బీజేపీ తాము అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ఖిఇ వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తామని హామీ ఇచ్చి కేంద్రంలో అధికారం లోకి వచ్చి 8 ఏళ్లు గడుస్తున్నా మాదిగలను మోసం చేస్తూనే ఉంది ఆ మోసాన్ని నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ (ఎం ఆర్ పి ఎస్ వుమ్మడి రంగారెడ్డి జిల్లా ఇంఛార్జి) జాతీయ ప్రధాన కార్యదర్శి కోళ్ళ శివ మాదిగ ఆధ్వర్యంలో మాదిగ పల్లెలో బిజెపి పై యుద్ధాన్ని ప్రకటించి సంగ్రామ యాత్ర నిర్వహిస్తున్నారు పాదయాత్ర శనివారం రోజుతో 4వ రోజు బషీరాబాద్ మండల కేంద్రానికి చేరుకుంది ఈ యాత్రకు కాంగ్రెస్ పార్టీ బషీరాబాద్ మండల అధ్యక్షుడు బి.శంకరప్పా ఎం ఎస్ పి మండల ఇంఛార్జి బి. కృష్ణ మాదిగ గణ స్వాగతం పలికారు స్థానిక డా. అంబేద్కర్ విగ్రహానికి పులమలలు వేసిన నాయకులు కోళ్ళ శివ మాదిగ మాట్లాడుతూ మాదిగల చిరకాల స్వప్నం ఎస్సీ వర్గీకరణ అని అన్నారు వర్గీకరణ జరిగితేనే మాదిగలకు మరియు ఉప కులాల ప్రజలకు సమాన అవకాశాలు దక్కుతాయని వర్గీకరణతోనే విద్య ఉద్యోగ ఆర్థిక రాజకీయల్లో సామాన అవకాశాలు వస్తాయని అన్నారు ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించకపోతే బీజేపీ కి తెలంగాణలో రాజకీయ గుణపాఠం చెబుతామని హెచ్చరించారు అదేవిధంగా ఏప్రిల్ 4వ తారీఖున రాష్ట్ర రాజధానిలో హైదరాబాద్ ముట్టడి కార్యక్రమానికి లక్షలాదిగా తరలి రావాలని అన్నారు. ఈ పాదయాత్రలో ఎం ఎస్ పి వికారాబాద్ జిల్లా ఇంఛార్జి పి.ఆనంద్ మాదిగ బషీరాబాద్ మండలం ఎం ఎస్ పి ఇంఛార్జి బి. కృష్ణ మాదిగ ఎం ఎస్ ఎఫ్ జిల్లా కన్వీనర్ మల్లికార్జున్ మాదిగ ఎం ఎస్ ఎఫ్ బషీరాబాద్ మండలం ఇంఛార్జి జి. ప్రవీణ్ మాదిగ ఎం ఆర్ పి ఎస్ బషీరాబాద్ మండల నాయకులు శేకర్ మాదిగ తిరుపతి మాదిగ సుభాష్ మాదిగ రాజు శెంకర్ మాదిగ సురేష్ తదితరులు పాల్గొన్నారు

# బండి సంజయ్‌పై చట్టరీత్య చర్యలు తీసుకోవాలి



తాండూర్ టౌన్, మార్చ్ 11, (మనం న్యూస్): తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ పై చట్ట రిత్యా చర్యలు తీసుకోవాలని తాండూర్ పట్టణ టిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తాండూర్ పట్టణ టిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. ఎంపీ బండి సంజయ్ ఎమ్మెల్సీ కవిత పైన అనుచిత వ్యాఖ్యలు చేసి, ఆమెను కించపరిచే విధంగా మాట్లాడి యావత్ మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బ తినే విధంగా మాట్లాడిన బండి సంజయ్ ను ఎంపీ పదవి నుండి తొలగించాలని వారు డిమాండ్ చేశారు. అలాగే బిజెపి ప్రభుత్వం కుట్రపూరితంగా తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి నాయకుల పైన ఈడి, సిబిఐ లా పేరిట దాడులు చేసిన బి ఆర్ ఎస్ నాయకులు ఎవరికి భయపడరని వారు పేర్కొన్నారు. అలాగే 2024లో బిజెపి ప్రభుత్వానికి తగ్గిన గుణపాఠం చెప్పేది తెలంగాణ రాష్ట్రం నుండి మొదలవుతుందని వారు తెలిపారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజు గౌడ్, నియోజకవర్గ అధికార ప్రతినిధి వెంకటరెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు విజయదేవి, మహమ్మద్ అసిఫ్, వెంకన్న గౌడ్, నాయకులు నరేందర్ గౌడ్, ఇర్ఫాన్, ఉపాధ్యక్షులు హరిహర గౌడ్, ఉర్దూగర్ చైర్మన్ అబ్దుల్ రజాక్, ఎస్సీ సెల్ అధ్యక్షులు నీరటి హనుమంతు, ఇంతియాజ్ బాబా, యోగానంద్, ఇర్షద్, జావేద్, సిరి యాదవ్, ఇమ్రాన్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# 5 చైతన్య కళా సమాఖ్య 11 నాటక ఉత్సవాలు ప్రారంభం

● మార్చి 12 నుండి 16 వరకు జాతీయస్థాయి తెలుగు ఆహ్వానిత నాటిక పోటీల ప్రదర్శనలు

తొర్రూరు, మార్చి 11 (మనం న్యూస్): తొర్రూర్ పట్టణంలో ఉన్న చైతన్య కళా సమాఖ్య 30 సంవత్సరాలుగా ఆహ్వానిత నాటక సమాజాల ద్వారా నాటిక పోటీలను నిర్వహిస్తూ ప్రజల ఆధారాభి మానులను చూరగొంటుందని అధ్యక్షులు మన్సూర్ ఉమా చెప్పారు. శనివారం సమాఖ్య భాద్యులతో సమావేశం అయిన సందర్భంగా ఉమా మాట్లాడుతు 11వ జాతీయ స్థాయి తెలుగు ఆహ్వానిత నాటిక పోటీలు ఆదివారం 12 వ తేది నుండి 16 వరకు ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ నాటిక పోటీలు 12ఆదివారం రోజున సాయంత్రం 7గం. లకు పట్టణంలోని గరుగు బావి వీధిలో ఉన్న కళా వేదికపై నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. 12న నాటకోత్సవ ప్రారంభ కార్యక్రమంకు మహబూబాబాద్ శాసనసభ్యులు భానోత్ శంకర్ నాయక్, జిల్లా కలెక్టర్ కే. శశాంక్, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తదితరులు హాజరు అవుతారన్నారు.

**ప్రదర్శించు నాటికలు**

11వ జాతీయ స్థాయి తెలుగు ఆహ్వానిత నాటిక పోటీలలో ప్రదర్శించి నాటిక వివరాలను అసోసియేట్ ప్రెసిడెంట్ మంగళంపల్లి శ్రీనివాస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జినుగాజూ సురేందర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి పినాకపానీలు శనివారం మాట్లాడుతూ ఆదివారం 12 న అభినయ ఆరట్స్ గుంటూరు వారిచే అతీతం, 13 సోమవారం రోజున శ్రీ అమృత లహరి థియేటర్ ఆరట్స్ గుంటూరు వారిచే నాన్న నేను వచ్చేస్తా, మయూరి ఆర్ట్ క్రియేషన్స్ వరంగల్ వారిచే ఉన్నది ఒకటే జీవితం, 14 మంగళవారం రోజు రాత్రి చైతన్య కళాభారతి కరీంనగర్ వారిచే చీకటి పువ్వు, గుర్తు తెలియని శవం, 15వ తేదీ బుధవారం రాత్రి కళాంజలి హైదరాబాద్ వారిచే మనిషి మంచోడు, మైత్రి కళానిలయం విజయవాడ వారిచే ఇతిహాసం, చివరి రోజు 16వ తేదీ గురువారం రాత్రి కళానికేషన్ వీరన్నపాలెం వారిచే రాజరాజ చోరులు నాటికలు ప్రదర్శితమవుతాయని కళాకారులు కళాభిమానులు కళాపోషకులు ప్రేక్షకులు అధిక సంఖ్యలో విచ్చేసి నాటికల ప్రదర్శనలను ఆస్వాదించి విజయవంతం చేయాలని కోరారు. ప్రతిరోజు నాటికల ప్రారంభ సమావేశం ఉంటుందని, 16 గురువారం రోజున రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటిపారుదల శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఎర్రబెల్లి ఉష, రంగస్థలం అభివృద్ధి సంస్థ అనిల్ కుర్మాచలం ప్రముఖ సినీగేయ రచయిత కాసర్ల శ్యామ్ జాతీయ కళాకారుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు ఏఎస్ఆర్ వృక్షం ఇన్ఫ్రా డెవలపర్స్ ఆవుల సైదేశ్వర్ రావు లతో పాటు హాజరవుతారని తెలిపారు.

## నూతన టీఎస్ ఆర్‌టీసీ లాజిస్టిక్స్, కార్గో, పార్సల్ బుకింగ్ కౌంటర్ ప్రారంభించిన కార్పొరేటర్

ఎల్బీనగర్ మార్చి 11 (మనం న్యూస్) మన్సూరాబాద్ డివిజన్ ఆటోనగర్ లో ఇంద్రసేనా రెడ్డి భారత్ పెట్రోల్ బంకు వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన హయత్ నగర్ – 2 డిపో టిఎస్ఆర్టిసి లాగోస్టిక్స్, కార్గో, పార్సెల్స్ సర్వీసుల్ని డిప్యూటీ ఫ్లోర్ లీడర్,స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందుగా టిఎస్ఆర్టిసి కార్గో, పార్సెల్స్ సర్వీసెస్ ఏర్పాటు చేసిన యజమానులు అల్వాల దివ్య, పారంద సాయికి అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా ఆటోనగర్,ఎల్.బి నగర్, వనస్థలిపురం,హయత్ నగర్, పెద్ద అంబర్పేట్ ఇతర ప్రాంతాలకు ఎన్నో ఇండస్ట్రీలకు వ్యాపారస్తులకు అతి చెరువుగా ఏర్పాటు చేసిన టిఎస్ఆర్టిసి లాజిస్టిక్స్, పార్సెల్స్ బుకింగ్ సర్వీస్ నుండి మీ వస్తులను అతి తొందరగా,భద్రంగా తక్కువ ధరలతో పంపించవచ్చని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ మురళీధర్ గౌడ్, బిజెపి నాయకులు సాయిరాం గౌడ్ పాతూరి శ్రీధర్, చంద్రశేఖర్ రెడ్డి, ఏ.శివ కుమార్, చింటు తదితరులు పాల్గొన్నారు.



## మేడ్చల్ | రంగారెడ్డి వికారాబాద్

## బండి సంజయ్ వెంటనే క్షమాపణ చెప్పాలి

● ప్రధాన కార్యదర్శి అరవింద్ శర్మ



ఎల్బీనగర్ మార్చి 11 (మనం న్యూస్): ఎమ్మెల్సీ కవితపై రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఉపసంహరించుకొని వెంటనే క్షమాపణ చెప్పాలని మహేశ్వరం నియోజకవర్గం బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ డిమాండ్ చేశారు. ఆయన వ్యాఖ్యలకు నిరసనగా ఆర్కే పురం డివిజన్లోని ఎన్టీఆర్ నగర్ ప్రధాన రహదారిపై అరవింద శర్మ ఆధ్వర్యంలో బండి సంజయ్ దిష్టిబొమ్మ దగ్ధం చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బండి సంజయ్ మహిళల పట్ల గౌరవం లేకుండా ఉన్మాదంతో మాట్లాడు తున్నాడని అన్నారు. నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ఆయనను వెంటనే అరెస్టు చేయాలని అన్నారు.బండి సంజయ్ మరొకసారి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే రాష్ట్రంలో ఎక్కడ కూడా తిరుగనియమని హెచ్చరించారు. అనంతరం సంజయ్ పై చర్యలు తీసుకోవాలని చైతన్యపురి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బీరెల్లి వెంకట్ రెడ్డి, నేలకొండ శ్రీనివాస్ రెడ్డి, కొంద్ర శ్రీనివాస్, కంచర్ల శేఖర్, వెంకటేష్ గౌడ్, అల్లావుద్దీన్ పటేల్, దుబ్బాక శేఖర్, మామ షఫీ ,జగన్మోహన్ రెడ్డి, పెంబర్తి శ్రీనివా,స్ వాజిద్ పటేల్ ,నవీన్ గౌడ్, రవీందర్, పబ్బు శ్రీనివాస్, మహిళ అధ్యక్షురాలు ఊర్మిళ రెడ్డి, అనురాధ, మారం సుజాత, కౌసల్య, యాదమ్మ, మునెమ్మ, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షల సమయంలో విద్యార్థులను ఇబ్బందులకు గురి చేయవద్దు

● జిల్లా వెంకటేష్ మాదిగ ఎం ఎస్ ఎఫ్ జాతీయ నాయకులు



ఎల్బీనగర్, మార్చి 11, (మనం న్యూస్): విద్యార్థులను ఫీజుల విషయంలో ఏ మాత్రం బైటకు పంపితే అట్టి కళాశాలలపై ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు కార్పోరేట్ విద్యా సంస్థల యాజమాన్యాలు పరీక్షల సమయంలో విద్యార్థులను ఫీజుల పేరుతో హాల్ టికెట్ ఇవ్వమని భయ భ్రాంతులకు గురి చేయడంతో విద్యార్థులు ఆత్మహత్య లు చేసుకుంటున్నారు కావున పరీక్షా సమయంలో విద్యార్థులను ప్రోత్సహించాలి విద్యార్థులను ఈ సమయంలో కంటికి రెప్పలా కాపాడుకునే బాధ్యత విద్యాసంస్థల యాజమాన్యాలపై ఉందన్నారు ప్రతి విద్యార్థికి ఫీజు తో సంబంధం లేకుండా హాల్ టికెట్ ఇవ్వాలని ఎం ఎస్ ఎఫ్ జిల్లా వెంకటేష్ డిమాండ్ చేశారు.

## డీఆర్డీఓ విశ్రాంత ఉద్యోగి అదృశ్యం



ఎల్బీనగర్, మార్చి 11, (మనం న్యూస్): డిఆర్డిఓ విశ్రాంత ఉద్యోగి అదృశ్యం అయిన ఘటన సరూర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సరూర్ నగర్ పోలీసు స్టేషన్ పరిధి జానకి ఎన్ క్లైవ్‌లో నివాసముంటున్న విశ్రాంత శాస్త్రవేత్త జగన్ రెడ్డి ( 62) శుక్రవారం సాయంత్రం ఇంటి నుంచి వాకింగ్ కోసం బయటకు వెళ్లి ఎంతకు తిరిగి రాకపోవడంతో భార్య శారద పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు.

## బండి సంజయ్‌పై చర్యలు తీసుకోవాలి

● వద్యరపు రవికుమార్



ఎల్బీనగర్, మార్చి 11, (మనం న్యూస్): తెలంగాణా జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పై అనుచిత, అసభ్య కరమైన వ్యాఖ్యలు చేసిన బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ పై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని, భారస పార్టీ లీగల్ సెల్ నాయకులు వద్యరపు రవికుమార్, మంత్రీ రవీందర్ రావు, వీరమళ్ళ రామ్ నర్సింహ గౌడ్, శరత్ కుమార్ అధ్వర్యంలో సరూర్ నగర్ పోలీస్ స్టేషన్ పోలీసులకు పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా స్థానిక గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వీరమళ్ళ రామ్ నర్సింహ గౌడ్ మాట్లాడుతూ ఎంపీ బండి సంజయ్, ఎమ్మెల్సీ కవితపైన చేసిన అనుచిత వ్యాఖ్యలు చేశారని, ఆమెను కించ పరిచే విధంగా మాట్లాడి యావత్ మహిళలల ఆత్మ గౌరవం దెబ్బ తినే విధంగా మాట్లాడిన బండి సంజయ్ పై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని , ఆయనను ఎంపీ పదవి నుండి తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు.

## రహీంఖాన్ గూడలో సీఎం కేసీఆర్ చిత్ర పటానికి క్షీరాభిషేకం



బీబీనగర్, మార్చి 11 (మనం న్యూస్): అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం మహిళలకు వడ్డీ లేని రుణాలను విడుదల చేస్తూ ఒక గొప్ప కానుక ఇచ్చిందని సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు మంచాల రవికుమార్ అన్నారు. ఈ సందర్భంగా రహీంఖాన్ గూడ గ్రామంలో శనివారం మహిళా సమాఖ్య సభ్యుల ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ చిత్ర పటానికి క్షీరాభిషేకాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మంచాల రాజేశ్వర్, బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కూనోజు నరసింహచారి, గ్రామ పెద్దలు నోముల రామిరెడ్డి, పంజాల బాలరాజు గౌడ్, సంఘ బంధం అధ్యక్షురాలు కడమంచి నిర్మల, వివోఏ పిట్ట సుజాత, ఆశావర్కర్ కునోజు రాజ్యలక్ష్మి, మహిళా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నల్గొండ
## సూర్యాపేట-యాదాద్రి

## సర్పంచ్‌లకి బడ్జెట్ కేటాయించని బీఆర్ఎస్ పార్టీ

● ఆత్మహత్యలు చేసుకుంటున్న సర్పంచ్‌లు



హాలియా, మార్చి 11 (మనం న్యూస్): హాలియా కేంద్రంలో బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో నియోజకవర్గ ఇంచార్జి ఆదిమల్ల వెంకటేష్ మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో సర్పంచ్ లు ఆత్మహత్య లు చేసుకుంటున్నారని మాట్లాడారు.ఈ రోజు బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.యస్ ప్రవీణ్ కుమార్ గారి పిలుపు మేరకు ఈరోజు సమావేశంలో మాట్లాడుతూ గ్రామ సర్పంచ్ లు నిధులు లేక ఆత్మ హత్యలు చేసుకుంటూన్నారని ఆవేదన వ్యక్తంచేశారు. గ్రామాభివృద్ధికి వారు అప్పులు చేసి, వడ్డీలు కట్టలేక దిక్కుతోచని పరిస్థితి లో గ్రామ సర్పంచ్ లు ఉన్నారని తెలియజేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సర్పంచ్ లను లైంగికంగా వేధింపులకు గురిచేస్తున్నారని మండి పడ్డారు. ఈ కార్య క్రమంలో నియోజకవర్గ వైస్ ప్రెసిడెంట్ బత్తుల ప్రసాద్, నియోజక వర్గ ట్రెజరరీ రేపాక నర్సింహ్మ, పెద్దవూర మండల అధ్యక్షులు కుక్కమూడి ముత్యాలు, తిరుమలగిరి సాగర్ మండల అధ్యక్షులు అంగోతు. శివ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీనారాయణ ఆలయ పునర్నిర్మాణానికి రూ. లక్ష విరాళం అందజేత



బీబీనగర్, మార్చి 11 (మనం న్యూస్): వెంకిర్యాల గ్రామంలోని మూలవిరాట్ శ్రీ లక్ష్మీనారాయణ స్వామి వారి ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా చేపట్టిన రాజగోపుర పనులకు గాను హైదరాబాద్ కు చెందిన బొలిశెట్టి ఇందిరా-శ్రీనివాసులు భువన, సాయిసంతోష్, క్రిష్ క్రిషాంగ్ కుటుంబ సభ్యులు తమ వంతు సహాయంగా రూ. ఒక లక్ష నగదును శనివారం ఆలయ చైర్మన్ రాచమల్ల లక్ష్మీ పద్మావతి శ్రీనివాసులుకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో దాతల కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి కసిరెడ్డి వెంకట్ రెడ్డి, బచ్చు అశోక్ కుమార్ గుప్తా, సోము రమేష్ కురుమ, డబ్బికార్ రాజేశ్వర్, యాకరి యాదగిరి, మెరుగు శివ కుమార్ గౌడ్ ,కో ఆప్షన్ సభ్యులు చింతల రఘుపతి, ముడుపు రాకేష్ పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌కు చేరిన ఇంటర్ ప్రశ్న పత్రాలు



తిరుమలగిరి, మార్చి 11, మనం న్యూస్: 15నుండి ప్రారంభం కాబోతున్న ఇంటర్ మీడియట్ పరీక్షల ప్రశ్న పత్రాలు శనివారం మండల పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నాయని పరీక్షల చీఫ్ సూపరిండెంట్ వేముల బాలరాజు తెలిపారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ మండ లంలోని రెండు పరీక్ష కేంద్రాలలో అనంతారం మోడల్ స్కూల్, తిరుమల గిరి సహకార జూనియర్ కళాశాలలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ పరీక్ష కేంద్రాలలో మొత్తం 886 మంది విద్యార్థులు పాల్గొంటారని, మోడల్ స్కూల్‌లో మొదటి సంవత్సరం విద్యార్థులు 284, ద్వితీయ సంవత్సర ం విద్యార్థులు 325 మంది, తిరమలగిరి సహకార జూనియర్ కళాశాలల మొదటి సంవత్సర విద్యార్థులు 139, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 138 మంది పరీక్ష రాయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ లింగం, నయిమ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందటం లేదు



సూర్యాపేట టౌన్, మార్చి 11, మనం న్యూస్: రాష్ట్రం ఏర్పడి 9 సంవత్సరాలు కావోస్తున్న ఇప్పటికి నిరుపేదలకు సంక్షేమ పథకాలు అంద టంలేదని బిజేపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్రావు విమర్శిం చారు. శనివారం పట్టణంలోని పలు వార్డులలో ఆయుష్మాన్ భారత్ పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళల పరి స్థితి రోజురోజుకు రాష్ట్రంలో దిగజారుతుందని, వారికి భద్ర తే కరువైంద న్నారు. ఎక్కడచూసిన హత్యలు, ఆత్యాచారాలతో రాష్ట్రం అల్లాడి పోతుంద న్నారు. సిఎం కేసిఆర్ కుటుంబం తెలంగాణను దోచుకుంటుం దని, కుటుంబ పాలనకు చరమగీతం పాడే సమయం తొంద రలోనే ఉందని పేర్కొన్నారు. ఆయుష్మాన్ భారత్‌తో బడుగు బలహీన వర్గాల ప్రజ లకు రూ. 5లక్షల వరకు ప్రమాద బీమా వస్తుందని, ఈ పథకం గురించి ఎందుకు రాష్ట్రంలో ప్రచారం లేద ని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎండి అబిద్, జిల్లా ప్రధాన కార్యదర్శి సలిగంటి వీరేంద్ర, జిల్లా కోశాధికారి పగిళ్ల శశీందర్‌రెడ్డి, దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు వల్దాస్ ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ 'కంటి వెలుగు' దేశానికే ఆదర్శం

● దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్

పెద్దఅడిశర్లపల్లి, మార్చి 11, (మనం న్యూస్) : తెలంగాణ 'కంటి వెలుగు' దేశానికి వెలుగు అని దేవరకొండ శాసన సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.శనివారం పిఏపల్లి మండలం అంగడిపేటలో కంటి వెలుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భౌతికంగా చూపు కోల్పోయిన వారికి తిరిగి చూపు ప్రసాదించడానికి చేపట్టిన కార్యక్రమమే కంటి వెలుగు అన్నారు. మానవ శరీరంలో అన్నిటి కంటే ప్రధానమని తెలిసి కూడా కంటి చూపు పట్ల నిర్లక్ష్యం వహిస్తూ శాశ్వతం గా చూపు కోల్పోతున్న లక్షలాది మందిని చైతన్య పరిచి,అదుకోవాలనే ముఖ్య మంత్రి కేసీఆర్ గారి ఆలోచనల నుండి పుట్టినదే కంటి వెలుగు కార్యక్రమం అని అని ఆయన అన్నారు.ముఖ్యమంత్రి కేసీఆర్ గారు చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం ప్రపంచం లోనే ఎక్కడా లేదన్నారు. బాధితులకు అక్కడికక్కడే కళ్ళ జోడును అందిచడమే కాకుండా అవసరమయ్యే వారికి అప రేషన్ లకు కూడా రికమండ్ చేసి, వాటిని కూడా సంబంధిత ఆసుపత్రి లలో చేయిస్తామని ఆయన అన్నారు.. చాలా మంది తమకు చూపు తక్కువ అయిందని తెలిసి కూడా , ఆసుపత్రి కి వెళ్ళడానికి నిర్లక్ష్యం వహిస్తున్నారని వారి కోసమే కేసీఆర్ నేరుగా గ్రామాల్లోకి వెళ్లి శిబిరాలు ఏర్పాటు చేయాలనే నిర్ణయం తీసుకున్నారని అన్నారు.వైద్య ఆరోగ్య శాఖ చేస్తున్న కంటి వెలుగు ఉద్యమంలో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యం కావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. తెలంగాణలో కేసీఆర్ ప్రారంభించిన కంటి వెలుగు కార్యక్రమం దేశం మొత్తానికి వెలుగు నిస్తుంది అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ వంగల ప్రతాప్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వెలుగురి వల్లపు రెడ్డి, అర్వపల్లి సరిత నర్సింహ, తోటకురి పరమేష్, రేటినేని ముత్యపు



రావు, శీలం శేఖర్ రెడ్డి, ఎర్ర యాదగిరి, గొర్ల శ్రీను, జా నయ్య, వెంకటయ్య, రహీమ్, కర్నాటి రవి, రాజు, బోడ్డుపల్లి కృష్ణ, అధికారులు, పాల్గొన్నారు.

## ప్రభుత్వానికి ప్రజలకు వారధులు విలేకరులు

సూర్యాపేట టౌన్, మార్చి 11, మనం న్యూస్: ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధులు విలేకరులని ఎమ్మెల్యేలు గాదరి కిషోర్‌కూమార్, బొల్లం మల్లయ్య యాదవ్‌లు అన్నారు. శనివారం పట్టణంలో ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన జర్నలిస్టుల రెండు రోజుల శిక్షణ తరగతుల కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శిక్షణ తరగతులను ప్రారంభించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో పాత్రికేయులది కీలక పాత్ర అని పేర్కొన్నారు. తాము చేస్తున్న పథకాలను ప్రజలకు చేరవేడంలోను, అదేవిధంగా అందులో ఉన్న లోటుపాట్లను సైతం ఎత్తి చూపిస్తారన్నారు. సిఎం కేసిఆర్ విలేకరులను గురించి ఆలోచించే వ్యక్తి అని దేశంలో ఎక్కడలేని విధంగా పలు పథకాలను ప్రవేశ పెట్టారని, హెల్త్ కార్డులు, వర్కింగ్ జర్నలిస్టులు అనుకొకుండా మృతి చెందితే, మృతుడి కుటుంబంలోని భార్యకు ఆర్థిక సహాయం అందజేస్తున్నారని తెలిపారు. సమాజంలో విలేకరుల పాత్ర గొప్పదన్నారు. ఇండ్ల విషయానికి వస్తే నిజానికి విలేకరి వృత్తిలో ఉన్న వారికి ఎక్కువ శాతం సొంత ఇళ్లు లేవని, వారికి ప్రభుత్వ ఇండ్లు మంజురు చేయించే విధంగా కృషి చేస్తానని



హామి ఇచ్చారు. కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్య యాదవ్, మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, గంథ్రాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్, జడ్పీటిసి సంజీవ్ నాయక్, సీనియర్ జర్నలిస్ట్ ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ వ్యాఖ్యలపై భగ్గుమన్న బీఆర్ఎస్ శ్రేణులు

● బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం





హుజూర్‌నగర్, మార్చి 11, మనం న్యూస్: ఎమ్మెల్సీ కవితపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలకు నిరసన గా బీఆర్ఎస్ పార్టీ మహిళ విభాగం ఆధ్వర్యంలో పట్టణంలోని స్థానిక ఇందిరా చౌరస్తాలో శనివారం బండి సంజయ్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. అనంతరం ఇందిరా చౌరస్తా నుండి శాంతిస్తూపం వరకు ర్యాలీ నిర్వహించి బండి సంజయ్‌పై కేసు చేయాలని కోరు తూ ఎస్ఐ వెంకటర్‌రెడ్డికి కంప్లైంట్ అందజేశారు. ఈ సందర్భంగా పట్టణ బీఆర్ఎస్ మహిళ అధ్యక్షురాలు దొంతిరెడ్డి పద్మారెడ్డి మాట్లాడుతూ మహిళలంటే గౌరవం లేని బీజేపీ నాయకుడు బండి సంజయ్ ఎమ్మెల్సీ కవితపై వ్యాఖ్యలు వెనక్కి తీసుకుని యావత్ తెలంగాణ మహిళ సమాజానికి బహిరంగ క్షమాపన చెప్పాలన్నారు. బండి సంజయ్‌పై కేసు నమోదు చేసి తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వర్ రావు, కౌన్సిలర్లు కొమ్ము శ్రీను, జక్కుల శంభయ్య, ఓరుగంటి నాగేశ్వర్‌రావు, దొంగరి మంగమ్మ, ములకలపల్లి రాంగోపి, చిలకబత్తిని సౌజన్య, గుండా ఫణికుమారి, అట్లూరి మంజుల హరిబాబు, నాయకులు బెల్లంకొండ అమర్, మీసాల కిరణ్, కోలపూడి దయాకర్, మీసాల శరత్, గూడెపు దీప, జూలకంటి రామనర్సమ్మ, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఐఎఫ్‌టీయూ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి



గరిడేపల్లి, మార్చి 11, మనం న్యూస్: 23న సూర్యపేట జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న ఐఎఫ్‌టీయూ జిల్లా 5వ మహాసభలను విజయవంతం చేయాలని శనివారం కరపత్రానికి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టీ యూ జిల్లా నాయకులు కామళ్ళ శ్రీను మాట్లాడుతూ కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేఖ విధానాలపై నిరసనగా చేపట్ట నున్న మహ సభలను విజయవంతం చేయాలని కార్మికులందరూ పాల్గొనాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ, దీనారాణి, నాగమణి, ఇందిరా, ఖాసీం బేగం, నర్సమ్మ, చిన్ని, ఉదయగిరి, వెంకటేశ్వర్లు, కనకరావు, నగేష్, భిక్షం, లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతర పోరాటం



హుజూర్‌నగర్, మార్చి 11, మనం న్యూస్: కేంద్రప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా కార్మిక కర్షక, రైతాంగ వ్యతిరేఖ విధానాలపై సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో నిరంతర పోరాటాలు నిర్వహిస్తామని సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు నాగారపు పాండు అన్నారు. శనివారం స్థానిక సీపీఎం పార్టీ కార్యాల యంలో మండల సీపీఎం కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ..... రాష్ట్ర వ్యాప్తంగా కేంద్రప్రభుత్వ విధానాలకు వ్యతిరేఖంగా ఈనెల 25,26తేదిల్లో సూర్యపేట జిల్లా కేంద్రంలో జనచైతన్య యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం, మండల కార్యదర్శి పోషనబోయిన హుస్సేన్, తంగెళ్ళ వెంకటచంద్ర, చింతకుంట్ల వీరయ్య, పిన్నపురెడ్డి వెంకటర్‌రెడ్డి, నూకల లక్ష్మీ, నర్సమ్మ, భిక్షం, వెంకటయ్య, ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములు ఆక్రమిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

● కౌన్సెలర్స్ కోతి సంపత్‌రెడ్డి, జక్కుల వీరయ్య



హుజూర్‌నగర్, మార్చి 11, మనం న్యూస్: పట్టణంలోని సబ్‌రిజిస్టర్ కార్యాలయం సమీపంలో సర్వే నెంబర్. 185లో ఉన్న ప్రభుత్వ భూమిని కొందరు ఆక్రమించుకుని ప్లాట్స్‌గా చేసి విక్రయిస్తున్నారని తక్షణమే అధికారులు స్పందించి వారిపై చర్యలు తీసుకోవాలని 3వ వార్డు కౌన్సిలర్ కోతి సంపత్‌రెడ్డి, 23వ వార్డు కౌన్సిలర్ జక్కుల వీరయ్యలు అన్నారు. శనివారం సర్వే నెంబర్.185ప్రభుత్వ భూమిని ప్లాట్లుగా చేసి అమ్ముతున్న స్థలాన్ని పరిశీలించి మాట్లాడుతూ..... మున్సిపాలిటీ పరిధిలో ఉన్న కోట్ల విలువ చేసే లే ఆవుట్ స్థలాలు, ప్రభుత్వ భూములు కబ్జాకు గురి అవుతు న్నాయని సంబంధిత రెవిన్యూ, రిజిస్ట్రేషన్ అధికారులు ఆక్రమణదారులతో కుమ్మకై రిజిస్ట్రేషన్లు చేస్తున్నారని ఈ విషయమై ఇప్పటికే పలు మార్లు సబంధిత అధికారులకు ఫిర్యాదు చేసి పట్టించుకోవడం లేదన్నారు. తక్షణమే లే ఆవుట్ స్థలాలను, ప్రభుత్వ స్థలాలను గుర్తించి ఆక్రమణదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

## సద్దల చెరువులో పడి వ్యక్తి మృతి



సూర్యాపేట, మార్చి 11, మనం ప్రతినిధి: పట్టణంలోని మిని ట్యాంక్ బండ్ సద్దల చెరువలో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. పోలీస్‌లు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం... మండల పరిధిలోని యల్కకారం గ్రామానికి చెందిన బొర్ర లింగయ్య(28) స్థానిక ఎస్ఆర్ఎన్ ఫంక్షన్ హాల్ జరుగుతున్న శుభకార్యానికి మేళం వాయించడానికి వచ్చిన ట్లు పేర్కొన్నారు. మృతుడు లింగయ్య ప్రమాదవశాత్తు చెరువులో పడ్డాడలేక, తానే స్వయంగా దుకి ఆత్మహత్య చేసుకున్నాడా అనే కోణంలో ధర్యాప్తు చేస్తున్నామని పట్టణ సిఐ రాజశేఖర్ తెలిపారు. తరుచు ఇలాంటి సంఘటనలు జరుగుతున్న నేపథ్యంలో ఇక్కడి ఆర్టీసి కాలనీ వాసులు చెరువుకు చుట్టు పెన్సింగ్ లేకపోవడంతో లోతు తెలియక కూడా ప్రమాదాలు జరుగే అవకాశాలు లేకపోలేదని, సంబంధిత అధికారులు స్పందించి ట్యాంక్ బండ్ చూట్టు భద్రత వలయాలు ఏర్పాటుచేస్తే ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు అవకాశం ఉందన్నారు.

## బండి దిష్టిబొమ్మ దహనం



తిరుమలగిరి, మార్చి 11, మనం న్యూస్: బిఆర్ఎస్ నాయకురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై అనుచిత వాఖ్యలు చేసిన బిజేపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ దిష్టి బొమ్మను ఆ పార్టీ మహిళా నాయకురాలు శనివారం మండల కేంద్రంలో తెలంగాణ చౌరస్తాలో దగ్ధం చేశారు. ఈ సందర్భంగా స్థానిక ఎంపిపి స్నేహలత మాట్లాడుతూ బాజాపా నాయకులకు మహిళలంటే గౌరవం లేదని, కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ సర్కార్ బిఆర్ఎస్ నాయకులను బెదిరించడానికి ఈడీని ఉపయోగిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు సంకినేపల్లి రఘునందన్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ కొమ్మినేని స్రవంతి, మాజీ ఎంపిపి కొమ్మినేని సతీష్, న ర్సోత్తమ్‌రెడ్డి, మోహన్‌బాబు, మహిళ విభాగం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు హాల్ టికెట్స్ ఇవ్వని కళాశాలలపై చర్యలు తీసుకోవాలి

సూర్యాపేట టౌన్, మార్చి 11, మనం న్యూస్: పరీక్షల సమయంలో విద్యార్థులకు హాల్ టికెట్స్ ఇవ్వని కళాశాలల యజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని పిడిఎస్‌యు రాష్ట్ర నాయకులు పుల్లూరి సింహాద్రి శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఫీజులు చెల్లించలేదని చెప్పి విద్యార్థులకు పరీక్షను రాయనీయకుండా హాల్ టికెట్ ఇవ్వకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న ప్రయివేటు కళాశాలలపై చర్యలు తీసుకుని విద్యా ర్థులను పరీక్ష రాసే విధంగా చూడాలని కోరారు.

## బండి సంజయ్‌పై చర్యలు తీసుకోవాలి



జాజిరెడ్డిగూడెం, మార్చి 11, (మనం న్యూస్): బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, తెలంగాణ రాష్ట్ర జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కరీంనగర్ ఎంపీబండి సంజయ్‌పై చర్యలు తీసుకోవాలని జాజిరెడ్డిగూడెం మండలం సోషల్ మీడియా నాయకులు మేండె సురేష్, వేముల గణేష్, ఉయ్యాల రాము, పేర్ల గణేష్, పండుగ నాగ రాజు ఎస్ఐ అంజిరెడ్డికి వినతి పత్రం అందజేశారు. మహిళల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన సంజయ్‌ను వెంటనే భర్తరఫ్ జేయాలని డిమాండ్ చేశారు.

## కంటి వెలుగుపై ప్రజలకు అవగాహన



జాజిరెడ్డిగూడెం, మార్చి 11, (మనం న్యూస్): జిల్లా కలెక్టర్ మరియు సమాచార పౌర సంబందాలశాఖ అధికారి సూర్యాపేట ఆదేశాల మేరకు జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని హరిచంద్ర తండా గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మాక చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమంపై తెలంగాణ సాంస్కృతిక సారథి ఆధ్వర్యంలో ఆటపాటల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా తెలంగాణ సాంస్కృతిక సారథి సూర్యాపేట జిల్లా టీం లీడర్ మేడిపల్లి వేణు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు హరితహారం సీజనలో వ్యాధులు పరిసరాల పరిశుభ్రత పర్యావరణ పరిరక్షణ నీటి సంరక్షణ వివిధ శాఖలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో వెన్నల నాగరాజు, గడ్డ ఉదయ్, పాలకుర్తి శ్రీకాంత్, పల్లె రాములు, పాక ఉపేందర్, పల్లెల లక్ష్మణ్, గజ్జి మంజుల, కందమల్ల నాగలక్ష్మి, పోతరాజు శిరిష తదితరులు పాల్గొన్నారు.

## పలువురు కుటుంబాలను పరామర్శించిన మొరిశెట్టి ఉపేందర్



జాజిరెడ్డిగూడెం, మార్చి 11, (మనం న్యూస్): జాజిరెడ్డిగూడెం గ్రామంలో ఇటీవల పాముకాటుతో మరణించిన బీఆర్ఎస్ నాయకులు గీస వీరయ్య, ఆనారోగ్యంతో మరణించిన వారి కుటుంబాలను బీఆర్ఎస్ జిల్లా నాయకులు మొరిశెట్టి ఉపేందర్ పరామర్శించారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు సర్పంచ్ కుంభం ఉషారాణినాగరాజు, కొప్పుల సోమిరెడ్డి, పొన్న హరిప్రసాద్, కోటమర్తి మల్లయ్య, పెద్ది శ్రీనివాస్, బొమ్మరబోయిన వెంకన్న, కుంభం నాగరాజు, లోడంగి నాగరాజు, రాంమ్మూర్తి, ఈదుల రాములు, యాదయ్య, నరేష్, సైదులు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## డిఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదానం

హుజూర్‌నగర్,మార్చి11,మనంన్యూస్: హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో ఒక మహిళ కిడ్ని ఆపరేషన్‌కు బీ పాజిటివ్ రక్తం అత్యవసరం కాగా శనివారం డిఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ దగ్గుపాటి బాబురావుకు తెలుపగా తక్షణమే స్పందిచి డోనర్ రాంబాబును హస్పిటల్ వద్దకు వెళ్ళి బీ పాజిటివ్ రక్తదానం చేయడం జరిగింది. డిఎస్ఆర్ ట్రస్ట్ తరుపున మహిళకి రక్తదానం చేయడం పట్ల ట్రస్ట్ సభ్యులు రాంబాబును అభినందించారు. ఈ సందర్భంగా రక్తం అవసరం ఉన్న వారికి డిఎస్ఆర్ బ్లడ్ డోనేషన్ టీం అన్ని వేళల అందుబాటులో ఉంటుందని తెలిపారు. ప్రతిఒక్కరూ రక్తందానం చేయాలని కోరారు.

## రూ.200 కోట్లు నిధులు మంజూరు

- సీఎం, ఎమ్మెల్యేల చిత్రపటానికి క్షీరాభిషేకం



తిమ్మాపూర్, మార్చి 11 (మనం న్యూస్)కరీంనగర్ జిల్లా మానకొండూర్ నియోజకవర్గంలోని ప్రజా సంక్షేమానికి రూ.200 కోట్ల నిధులు మంజూరైన శుభ సందర్భంగా శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి కేసీఆర్, మానకొండూర్ శాసనసభ్యులు డా.రసమయి బాలకిషన్‌ల చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. మానకొండూర్ నియోజకవర్గానికి 3 వేల డబుల్ బెడ్రూం ఇళ్లకు రూ.90 కోట్లు, దళిత బంధు యూనిట్‌కు రూ.110 కోట్లను మంత్రి వర్గ సమావేశంలో ముఖ్యమంత్రి కేసీఆర్ మంజూరు చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని ఎంపీ పీలు, జడ్పిటీసీలు, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్య క్షులు, ప్రజాప్రతినిధులు, ముఖ్యనాయకులు, కార్య కర్తలు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి భారీగా తరలివచ్చి, నిధులు మంజూరు చేసిన సీఎం కేసీఆర్, కృషి చేసిన ఎమ్మెల్యే డా.రసమయి ల చిత్ర పటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు.

## బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం



మెట్ పల్లి మార్చి 11 (మనం న్యూస్) : బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితపై ఎంపి బండి సంజయ్ అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా పట్టంలోని శాస్త్రి చౌరస్తాలో శనివారం బిఆర్ ఎస్ నాయకులు బండి సంజయ్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ రణవేణి సుజాత సత్యనారాయణ మాట్లాడుతూ బండి సంజయ్ టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పై అనుచిత వ్యాఖ్యలు కాగా బండి సంజయ్ కవితకు క్షమాపణ చెప్పకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటాడన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బోయిన్పల్లి చంద్రశేఖర్ రావు, ఎంపీపీ మారు సాయి రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు మార్గం గంగాధర్, కౌన్సిలర్లు వనజ గంగాధర్, బుచ్చిరెడ్డి, మన్నే ఖాన్, బిఆర్ఎస్ నాయకులు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పూదరి సుధాకర్ గౌడ్, నవాబ్, సలీం, పారుపల్లి రమేష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత పశు వైద్య శిబిరం



జమ్మికుంట రూరల్, మార్చి 11 (మనం న్యూస్) : జమ్మికుంట మండలం పెద్దంపల్లి గ్రామంలో రాష్ట్ర పాడి అభివృద్ధి సహకార సంఘం విజయ డెయిరీ, పశు సంవర్ధక శాఖల సంయుక్త ఆధ్వర్యంలో శనివారం ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దంపల్లి సర్పంచ్ ఇల్లందుల అన్నపూర్ణ రామరాజు మాట్లాడుతూ మానవాళి మనుగడకు ఎంతో దోహదం చేస్తోన్న పాడి పశువులను కంటికి రెప్పలా కాపాడుకోవాలని సూచించారు. పశువుల శ్రేయస్సు కోసం ప్రజలందరూ పాటుపడాలని, మూగజీవాల ఆరోగ్య పరిరక్షణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఈ సందర్భంగా పశువులకు పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

## మేయర్ సునీల్‌రావు గతాన్ని విస్మరిస్తున్నారు

- రాజకీయ జీవితాన్నిచ్చిన కాంగ్రెస్‌పై విమర్శలా..?
- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ నియోజకవర్గ నాయకులు రోహిత్ రావు



కరీంనగర్, మార్చి 11 (మనం న్యూస్): నగర మేయర్ సునీల్ రావు గతాన్ని విస్మరించి, అర్థం పర్థం లేని మాటలు మాట్లాడుతున్నారని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ నాయ కులు మెన్నేని రోహిత్ రావు ఒక ప్రకటనలో విమర్శించారు. రాజకీయ జీవితాన్నిచ్చిన కాంగ్రెస్ పార్టీపైనే విమర్శలకు పాల్పడుతోన్న ఆయన గతంలో ఆయన పరిస్థితేంటి..? ఆయనను ఈ స్థాయికి తీసుకువచ్చిన పార్టీ ఏంటి..? అని గుర్తు చేసుకోవాలని సూచించారు. మామూలు కార్యకర్త నుంచి కార్పొరేటర్, మార్కెట్ కమిటీ చైర్మన్‌తో పాటు పార్టీ పద వులను ఇచ్చి అంచలంచెలుగా ఎదగడానికి దోహదం చేసిన కాంగ్రెస్ పట్ల అహంభావంతో కూడిన వ్యాఖ్యలు చేయడం సరికాదని పేర్కొన్నారు. పాలు తాగి కన్నతల్లి రొమ్ము గుద్దిన చందంగా రాజకీయ భిక్ష పెట్టిన కాంగ్రెస్‌ను వీడి స్వప్రయోజనాల కోసం బిఆర్ఎస్ చెంత చేరిన చరిత్రపై సునీల్ రావు ఆత్మవిమర్శ చేసుకోవాలని రోహిత్‌రావు సూచించారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించిన బొద్దుల

పెద్దపల్లి,మార్చి11(మనంప్రతినిధి):పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని 19వ వార్డుకు చెందిన సర్వర్‌ఖాన్ ఇటీవల మరణించడంతో వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి గురించి పెద్దపల్లి పట్టణ అధ్యక్షుడు షేక్ షకీల్, కేసీఆర్ సేవాదళం రాష్ట్ర ఉపాధ్యక్షులు,జూలపల్లి జెడ్పిటీసీ బొద్దుల లక్ష్మణ్‌కు వివరించారు. తక్షణమే స్పందించిన బొద్దుల లక్ష్మణ్ వారి కుటుంబానికి 50కిలోల బియ్యం పంపిణీ చేశారు. ఈసహాయం అందించిన బొద్దుల లక్ష్మణ్‌ను వారి కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేసీఆర్ సేవాదళం నాయకులు తాజ్ జాకీర్ కలీం, ఫైజాన్ సమీ, తిరుపతి, అఖిల్, ఆయాన్, షాహిద్, రవి,తేజ, పాల్గొన్నారు.

# ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ ప్రభుత్వ పాఠశాలలు

- ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జావేద్ వెంకట్రావు



మల్లాపూర్, మార్చి 11, (మనం న్యూస్): ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు నడుస్తున్నాయని ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య దొరుకుతుందని ఎస్సి ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జాదవ్ వెంకట్ రావు అన్నారు. శనివారం మండలంలోని కుస్తాపూర్ గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలలో జరిగిన పాఠశాల వార్షికోత్సవాన్ని ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఎక్కువగా బడుగు బలహీన సబ్బండ వర్గాల పిల్లలు చదువుకుంటారని ప్రభుత్వ విద్యా వ్యవస్థ బలోపేతానికి సమిష్టిగా కృషి చేయాలని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ప్రభుత్వాలు మధ్యాహ్నం భోజనం, ఉచిత స్కూల్ డ్రెస్సులు, ఉచిత పాఠ్య పుస్తకాలు, ఉపకారవేతనాలు తదితర పథకాలను అందిస్తుంద న్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చదివించి ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం సర్కిల్ సిఐ లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ విద్యార్థులు వారి జీవిత ఆశయాలను నెరవేర్చుకోవాలని వారు కన్న కలలను సాకారం చేసుకోవాలన్నారు. భవిష్యత్‌లో ఎక్కువ ఉద్యోగ అవకాశాలు రిజర్వేషన్స్ ప్రభుత్వ పాఠశాల లో చదివే విద్యార్థులకే ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ సి ఐ లక్ష్మి నారాయణ, తహసీల్దార్ తోట రవీందర్, మండల విద్యాధికారి భీమయ్యా, ఎస్ఐ నవీన్ కుమార్, ప్రధానోపాధ్యాయులు నునవాత్ రాజు, సర్పంచ్ సరికేల లక్ష్మి మహిపాల్, నిర్మల్ జిల్లా అధ్యక్షులు రాజేష్ నాయక్, ఉప సర్పంచ్ సాయి ప్రసాద్,శ్రీనివాస్, మహేష్, షాబాజ్, శ్రుతి, సునీత, గణేష్, సంజన, లహరి. కార్యదర్శి మురళి పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపిన రసమయి

- విగ్రహావిష్కరణ, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ

తిమ్మాపూర్, మార్చి 11 (మనం న్యూస్) : డా. బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ, సాంస్కృతిక కార్యక్రమాలు, అదే విధంగా రాష్ట్ర ఆవతరణ దినోత్సవ వేడుకల్లో భాగంగా జరిగే సాంస్కృతిక కళాప్రదర్శనల భాద్యతలను అప్పగించిన సీఎం కేసీఆర్ కు ప్రత్యేక ధన్యవాదాలు, కతజ్ఞతలు తెలిపారు. హైద్రా బాద్ నడిబొడ్డున ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న భారత రాజ్యాంగ నిర్మాత డా బిఆర్. అంబేద్కర్.125 అడుగుల భారీ విగ్రహా న్ని ఏప్రిల్ 14న డా. బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆవిష్కరిస్తున్న నేపథ్యంలో శుక్రవారం తెలంగాణ భవన్‌లో జరిగిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశంలో మానకొండూర్ శాసనసభ్యులు రసమయి బాలకిషన్‌కు విగ్రహావిష్కరణ, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ ఏర్పాట్ల బాధ్యతను ముఖ్యమంత్రి కెసిఆర్ అప్పగించారు.

ఈ సందర్భంగా బాబా సాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానంతో పాటు ఆయన జీవిత చరిత్రపై ప్రత్యేక కళా ప్రదర్శ నలు ఇవ్వడానికి రసమయి రంగం సిద్ధం చేసుకుంటున్నారు. అదే విధంగా జూన్ 1న అత్యంత వైభవంగా నిర్వహించే తెలంగాణ రాష్ట్ర ఆవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా జరిగే సాంస్కృతిక కళాప్రదర్శనల భాద్య తలను సైతం ప్రజాగాయకులు రసమయికి బాధ్యతలు అప్పగించేందుకు నిర్ణయించారు.

## తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

- నేడు జరిగే ఆత్మగౌరవ సదస్సును విజయవంతం చేయండి
- తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు ఐలయ్య యాదవ్



పెద్దపల్లి, మార్చి 11, (మనం ప్రతినిధి): హైదరాబాద్‌లో ఆదివారం మధ్యాహ్నం 1గంటలకు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవ సదస్సును విజయవంతం చేయాలని పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు గుండేటి ఐలయ్య యాదవ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీమాన్ అన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమకారులు వారి కుటుంబాలను భవిష్యత్తును పణంగా పెట్టి మనమంతా నేడు తెలంగాణ సాధించుకోవడంలో ఉద్యమకారుల పాత్ర చాలా కీలకమైందన్నారు. అలాంటి ఉద్యమకారులను గుర్తించి వారిని గౌరవించుకుని తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ ఫోరం ఏర్పండిందని, తెలంగాణ ఫోరం ఆధ్వర్యంలో హైదరబాద్‌లో ఆదివారం మధ్యాహ్నం 1గంటలకు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేయడం జరిగిందని ఈఆత్మగౌరవ సభకు తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమ కారులందరూ హాజరై విజయవంతం చేయాలని నాయకులు పిలుపు నిచ్చారు. తెలంగాణ ప్రభుత్వంలో స్వరాష్ట్రం కోసం ఉద్యమించిన ఉద్యమకారులను పక్కనపెట్టి తెలంగాణ విద్రోహులకు రాష్ట్ర ప్రభుత్వం పట్టం కడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆఉద్యమ ద్రోహులకు పట్టం కట్టడంలో ఉన్నంత శ్రద్దలో కొంతవరకైనా ఉద్యమకారులపైన లేదని వారిపై చూపించే శ్రద్దలో 50శాతం అయినా తెలంగాణ ఉద్యమకారులపై చూపెట్టి ఉంటే స్వరాష్ట్రం కోసం ఉద్యమించిన ఉద్యమకారులకు కొంతవరకైనా న్యాయం జరిగేదని, వారి కుటుంబాలలో ఆనందం విల్లువిరిసేవని కానీ ఈరోజు ఉద్యమకారుల జీవితాలలో వెలుగు లేకుండా చేసి వారి కుటుంబాలను వారిని విచ్చినం చేసి ఉద్యమకారులను ఆదోగతి పాలు చేశబూరని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమకారులు మరియు వారి కుటుంబాల సంక్షేమ కోసం ఉద్యమకారుల ఫోరం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. స్వతంత్ర్య సమరంలో పోరాటం చేసిన స్వతంత్ర సమర యోదులను ఎలాగైతే గుర్తించి వారికి ప్రభుత్వాలు అన్ని రకాలైన ప్రభుత్వ సంక్షేమాలు కానీ వసతులు గాని కల్పించిందో అదే విధంగా ఉద్యమకారులను కూడా గుర్తించి వారికి కూడా సకల సదుపాయాలు కల్పించాలని ఉద్దేశంతో ఏర్పడినదే తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అని అన్నారు. నేడు ఆదివారం హైదరాబాద్‌లో జరిగే సభను పెద్దపల్లి జిల్లా ప్రాంత ఉద్యమకారులందరూ హాజరై విజయవంతం చేయాలనా వారు కోరారు. ఈకార్యక్రమంలో ధనుంజయ్, పెంచాల మల్లయ్య, శ్రీమల్ల హనుమాన్లు, సతీష్, శ్రీను, రమేష్, సందీప్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## తలిదండ్రుల జ్ఞాపకార్థం స్వర్గ రథాన్ని అందించిన ఎమ్మెల్యే కల్వకుంట్ల

మల్లాపూర్, మార్చి 11 (మనం న్యూస్) : మండలంలోని రాఘవపేట గ్రామంలో శనివారం తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం గ్రామానికి స్వర్గ రతాన్ని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తను పుట్టిన గ్రామమైన రాఘవపేట గ్రామంలో ఎవరైనా చనిపోయినప్పుడు జరిగే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం స్వర్గ రథాన్ని అందించినట్లు ఆయన తెలిపాడు.




## పేద యువతి పెళ్లికి జడ్పీటీసీ బొద్దుల ఆర్థిక చేయూత



ఎలిగేడు, మార్చి 11, మనం న్యూస్: ముప్పిరితోట గ్రామానికి చెందిన ఆకుల వాణి అనే పేదింటి యువతీ పెళ్ళికి జూలపల్లి జెడ్‌పిటిసి కేసీఆర్ సేవాదళం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొద్దుల లక్ష్మణ్ ఆర్థిక సహాయం అందించారు. తండ్రి లేని అమ్మాయి వివాహం ఉందని గ్రామస్థులు సమాచారం అందించగానే వెంటనే స్పందించి కేసీఆర్ సేవాదళం మండలాధ్యక్షుడు బింగి రాజుతో పెళ్ళి కుమార్తెకు ఒక పట్టుచీర 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించి ఆదుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు బూసారపు శ్రీనివాస్‌గౌడ్, చీకటి వీరస్వామిగౌడ్, తోడేటి చంద్రయ్యగౌడ్, తోడేటి చంద్రయ్యగౌడ్, భూసారపు రాజయ్యగౌడ్, పురేళ్ళ నర్సయ్య, పిట్టల నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన దొడ్డ బాలాజీ



ముత్తారం,మార్చి 11 మనం న్యూస్ : ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామానికి చెందిన బాధితులు అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా మంజూరైన చెక్కులను మాజీ మంత్రి మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు ఓడేడు గ్రామానికి చెందిన నూనె శ్రీనివాస్ 14,500 ,సూదాడి రత్నాకర్‌రావు 60,000 రూపాయల చెక్కులను లబ్ధిదారులకు శనివారం రోజున అందజేశారు. ఈ కార్యక్రమంలో ఓడేడు గ్రామశాఖ అధ్యక్షుడు దాసరి చంద్రమౌళి గౌడ్,యువజన గ్రామశాఖ అధ్యక్షుడు దాసరి పవన్ కళ్యాణ్, రత్న కొమురయ్య, దేవునూరి సదయ్య, రత్న శంకర్, తీగల సత్యనారాయణరావు, గౌరీశెట్టి సత్యనారాయణ,అల్లాడి నరసింహారావు, స్వామి, వేణు, సాయిలు, రాజయ్య, సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడంలో ఈయనకు ఈయనే సాటి



వీణవంక, మార్చి 11, మనం న్యూస్: గత సర్పంచ్ ఎన్నికల్లో మండలంలోని దేశాయిపల్లి గ్రామానికి చెందిన గాలేటి జ్యోతి సురేందర్‌రెడ్డి ఎన్నికల ప్రచారంలో సర్పంచ్‌గా గెలుస్తే గ్రామంలోని ప్రతి అమ్మాయి వివాహానికి 5016 రూపాయలు ఇస్తానని హామి ఇవ్వడంతో గ్రామస్తులు భారీ మెజార్టీతో గెలిపించారు. తను గ్రామస్తులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడంలో ఈయనకు ఈయనే సాటి. శనివారం దేశాయిపల్లి గ్రామానికి చెందిన తూర్పాటి కనకయ్య చిలుకమ్మ దంపతుల కుమార్తె పుష్పలక్ష్మి వివాహం ఘనంగా జరిగింది. ఈ వివాహానికి గ్రామ సర్పంచ్ గాలేటి జ్యోతి సురేందర్‌రెడ్డి హాజరై వధువుకు పెళ్లి కానుకగా 5016 రూపాయలు అందజేయడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. గత నాలుగు సంవత్సరాల నుండి 50కి పైగా వివాహాలకు 5016రూపాయలు అందజేయడం విశేషం.

# కరీంనగర్ పెద్దపల్లి

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



సైదాపూర్, మార్చి 11, (మనం న్యూస్): సైదాపూర్ మండలంలోని వెన్నంపల్లి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యుడు నెల్లి రాములు ఇటీవల మృతిచెందగా వారి కుటుంబానికి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నుండి అధ్యక్షులు పెసరు కుమారస్వామిబ శనివారం 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో మత్స పారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యక్షులు నెల్లి శ్రీనివాస్ ముదిరాజ్, కార్యదర్శి పెసర కొమురయ్య ముదిరాజ్, కోశాధికారి రేగుల తిరుపతి ముదిరాజ్, డైరెక్టర్లు నెల్లి వీరేశం ముదిరాజ్, రేగుల ఐలయ్య ముదిరాజ్, అన్నవేణి చంద్రయ్య ముదిరాజ్, పెసరు రాజయ్య ముదిరాజ్, రెగుల బిక్షపతి ముదిరాజ్, రెగుల సమ్మయ్య ముదిరాజ్, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కవితపై అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ బండి దిష్టిబొమ్మ దహనం



శంకరపట్నం, మార్చి 11 (మనం న్యూస్): బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ ఎమ్మెల్సీ కవితపై అనుచిత వాఖ్యలు చేశారని నిరసిస్తూ శంకరపట్నం మండల కేంద్రంలో శనివారం బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా సంజయ్ దిష్టిబొమ్మను దగ్ధం చేసిన బిఆర్ఎస్ శ్రేణులు, ఆయనపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనంతరం జడ్పిటిసి సభ్యులు లింగంపల్లి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఒక బాధ్యతగల ఎంపి హోదాలో ఉండి మహిళ పట్ల కనీస గౌరవం లేకుండా, సభ్యసమాజం తలదించుకునే విధంగా సంజయ్ వ్యాఖ్యలు చేయడాన్ని యావత్ సమాజం వ్యతిరేకిస్తోందన్నారు. అసభ్య పదజాలంతో ఎమ్మెల్సీ కవితను అవమానించేలా మాట్లాడిన బండి సంజయ్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గంట మహిపాల్, నాయకులు ఉమ్మెత్తల సతీష్, బుద్ధార్తి సంపత్, బొజ్జ రవి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బండిపై భగ్గుమన్న బీఆర్ఎస్ శ్రేణులు



తిమ్మాపూర్, మార్చి 11, (మనం న్యూస్): ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై అనుచిత వాఖ్యలు చేశారని నిరసిస్తూ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ తీరుపై మానకొండూర్ నియోజకవర్గంలోని బిఆర్ఎస్ శ్రేణులు భగ్గుమన్నాయి. సంజయ్ తీరును నిరసిస్తూ నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాల్లో శనివారం ఆందోళనలు నిర్వహించి ఆయన దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఒక బాధ్యతగల ఎంపీ హోదాలో ఉండి మహిళ పట్ల కనీస గౌరవం లేకుండా, సభ్యసమాజం తలదించుకునే విధంగా వ్యాఖ్యానించడం సరైంది కాదన్నారు. మహిళా ఎమ్మెల్సీ పట్ల అనుచిత వ్యాఖ్యలకు పాల్పడ్డ సంజయ్‌పై కేసు నమోదు చేసి తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో సంజయ్‌పై కేసు నమోదు చేయాలని కోరుతూ బిఆర్ఎస్ పార్టీ తిమ్మాపూర్ మండల అధ్యక్షుడు రావుల రమేష్, రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డిలు ఎల్ఎండీ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా నిర్వహించిన ఆందోళన కార్యక్రమాల్లో బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం



గంభీరావుపేట, మార్చి 11, (మనం న్యూస్): బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ ఎమ్మెల్సీ కవిత పట్ల అనుచిత వ్యాఖ్యలు చేశారని నిరసిస్తూ రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రం లో బిఆర్ఎస్ శ్రేణులు ఆందోళన చేపట్టాయి. శనివారం స్థానిక అమర వీరుల స్థూపం వద్ద మండల బిఆర్ఎస్ అధ్యక్షులు పాపాగారి వెంక టస్వామిగౌడ్ ఆధ్వర్యంలో బండి దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపి స్థాయిలో ఉన్న సంజయ్ విచక్షణ కోల్పోయి మహిళా ఎమ్మెల్సీ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైంది కాదన్నారు. కేంద్ర ప్రభుత్వం సిబిఐ, ఈడి సంస్థలను తమ సొంత రాజకీ యాలకు వాడుకుంటోందని ఆరోపించారు. అనంతరం బండి సంజయ్‌పై కేసు నమోదు చేయాలని కోరుతూ ఎస్సై మహేష్ కు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాగరాజు గౌడ్, కొత్తపల్లి సింగిల్ విండో అధ్యక్షులు భూపతి సురేందర్, బిఆర్ఎస్ నాయకులు గడ్డమీద శ్రీకాంత్ రెడ్డి, గోగు లింగంయాదవ్, పాపగారి శంకర్ గౌడ్, మహమూద్ అలీ, రవి, బాలరాజ్, నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

## మహబూబ్‌నగర్
### నారాయణపేట-వనపర్తి

### ట్రాఫిక్ నిబంధనలపై బైక్ ర్యాలీ






మహబూబ్‌నగర్, మార్చి 11, మనం న్యూస్: ట్రాఫిక్ సిబ్బంది మహబూబ్‌నగర్ టౌన్ నందు రిలయన్స్/ జియో సంస్థల వారి సహకారంతో మహబూబ్‌నగర్ జిల్లా ప్రజలు హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహనాలు నడపగలరని మహబూబ్‌నగర్ టౌన్ నందు బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమం నందు డీఎస్పీ మహేష్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అశోక్, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

### బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం



రాజన్న సిరిసిల్ల, మార్చి 11 (మనం న్యూస్): ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సిరిసిల్లలోని అంబేద్కర్ చౌరస్తాలో శనివారం బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య మాట్లాడుతూ బండి సంజయ్ నోరు అదుపులో పెట్టుకోవాలని సూచించారు. మహిళలను గౌరవించలేని అధ్యక్షుడున్న దౌర్భాగ్యపు పరిస్థితి బిజెపికి దాపురించిందన్నారు. బిజెపి చేస్తున్న అన్యాయాలు, అక్రమాలను ఎదిరిస్తే కేసులు పెడతారా అని ప్రశ్నించారు. ఎన్ని కేసులు పెట్టినా వెనుకాడేది లేదని అన్యాయాన్ని ఎదిరించేందుకు ఆర్ఎస్ ఎల్లవేళలా సిద్ధంగా ఉంటుందన్నారు. అనంతరం బండి సంజయ్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

### ఆరూరి సమక్షంలో రమేష్ జన్మదిన వేడుకలు



భీమారం, మార్చి 11, మనం న్యూస్ : గ్రేటర్ పరిధిలోని 55 వ డివిజన్ భీమారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు, మంచితననికి మారు పేరు, కష్టం వస్తే నేను ఉన్న అనే నాయకుడు తోట రమేష్ జన్మదిన వేడుకలు కార్పొరేటర్ జక్కుల రజిత వేంకటేశ్వర్లు ఆధ్వర్యంలో వర్ధన్నపేట శాసనసభ సభ్యులు ఆరూరి రమేష్ సమక్షంలో ఘనంగా నిర్వహించారు.దేశిని వీరస్వామి భార్గవ్, బిఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

### ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై బండి సంజయ్ అనుచిత వ్యాఖ్యలు నిరసనగా ధర్నా

యాదగిరిగుట్ట, మార్చి 11 (మనం న్యూస్): టిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పై బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అనుచిత వ్యాఖ్యలకు నిరసిస్తూ యాదగిరిగుట్ట పట్టణంలో బిఆర్ఎస్ నాయకులు యాదగిరిగుట్ట పట్టణొ లో రహదారిపై బైఠాయించి ధర్నా నిర్వహించారు అనంతరం బండి సంజయ్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.. అనంతరం యాదగిరిగుట్ట మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డమీది రవీందర్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ ఎరుకల సుధా హేమేందర్ గౌడ్ మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రస్తుత ఎమ్మెల్సీ మాజీ ఎంపీ అయిన కల్వకుంట్ల కవితను బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ తీవ్ర పదజాలంతో దూషించడాన్ని రాష్ట్ర మహిళా లోకం తీవ్రంగా ఖండిస్తున్నారని. వెంటనే బండి సంజయ్ క్షమాపణ చెప్పాలని లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. అనంతరం యాదగిరిగుట్ట పోలీస్ స్టేషన్లో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు .బండి సంజయ్ పై కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేసారు. అనంతరం యాదగిరిగుట్ట పోలీస్ స్టేషన్లో బిఆర్ఎస్ నాయకులు బండి సంజయ్ అని వెంటనే అరెస్టు చేయాలని కోరుతూ ఎస్సై రామకృష్ణ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు, స్థానికులు పాల్గొన్నారు..

### 15 నుంచి ఒంటిపూట బడులు
#### - ఏప్రిల్ 25 నుంచి స్కూళ్లకు సమ్మర్ హాలిడేస్

నల్లగొండ, మార్చి 11 (మనం ప్రతినిధి): జిల్లా లోని సర్కారు, ప్రైవేటు స్కూళ్లలో ఈ నెల 15 నుంచి. ఒంటిపూట బడులు ప్రారంభం కానున్నాయి. ప్రతిరోజూ ఉదయం 8 గంటల నుంచి మధ్యా హ్నం 12 గంటల వరకూ క్లాసులు కొనసాగ నున్నాయి. 2022-23 అకడమిక్ ఇయర్ లాస్ట్ వర్కింగ్ డే ఏప్రిల్ 24 వరకూ అన్ని స్కూళ్లు ఇదే టైమ్ టేబుల్ ఫాలో కావాల్సి ఉంటుంది. అయితే, టెన్త్ క్లాసు స్టూడెంట్ల విషయంలో మాత్రం కొంత మినహాయింపు ఇస్తున్నారు. పబ్లిక్ పరీక్షల నేపథ్యంలో ఉన్నతాధికారుల ఆదేశాలతో వారికి స్పెషల్ క్లాసులు పెట్టుకు నేందుకు అవకాశం ఉంటుంది. ఏప్రిల్ 25 నుంచి జూన్ 11 వరకూ సమ్మర్ హాలిడేస్ కొ నసాగనున్నాయి. అకడమిక్ ఇయర్ గైడ్ లైన్స్ ప్రకారమే ముందుకు పోతున్నామని స్కూల్ ఎడ్యుకేషన్ అధికారులు చెప్తున్నారు. కాగా, ఏప్రిల్ 10 నుంచి 17 వరకూ ఒకటో తరగతి నుంచి 9వ తరగతి స్టూడెంట్లకు సమ్మేటివ్ అసెస్మెంట్-2 (వార్షిక పరీక్షలు ఉంటాయి.

# బండి సంజయ్ పదవికి రాజీనామా చేసి క్షమాపణ చెప్పాలి



నల్లగొండ, మార్చి 11 (మనం న్యూస్) : ఎమ్మెల్సీ కవితపై, బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని తక్షణం తనపదవికి రాజీనామా చేసి మహిళలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని నల్లగొండ సూర్యాపేట జిల్లాలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాజీ రీజినల్ ఆర్గనైజర్ మాలె శరణ్య రెడ్డి డిమాండ్ చేశారు.శనివారం నల్గొండ గడియారం సెంటర్లో బీఆర్ఎస్ మహిళా విభాగం ఆ. ద్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపట్టి బండి సంజయ్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ బండి సంజయ్ కవితపై చేసిన అనుచిత వ్యాఖ్యలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని, ఇది యావత్ మహిళా లోకం పై చేసిన అమానుష దాడిగా, తాము భావిస్తున్నామన్నారు.భారత దేశంలో మహిళలను ఆది పరాశక్తి గా భావించి గౌరవిస్తారని హిందూ ధర్మా నికి తామే వారసులమన్నట్లు గొప్పలు చెప్పుకునే బిజెపి నాయకులు ఇప్పుడు ఏమి సమాధానం చెప్తారని ప్రశ్నించారు.మీకు మహిళల పట్ల ధర్మం పట్ల గౌరవం, చిత్తశుద్ధి ఉంటే తక్షణం బండి సంజయ్ తో బహిరంగ క్షమాపణలు చెప్పించి, బిజెపి పార్టీ నుండి డిస్మిస్ చేయాలని, పార్లమెంటు పదవికి రాజీనామా చేయించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, హోం శాఖ మాత్యులు అమిత్ షా, బిజెపి అధ్యక్షులు నడ్డా భారత మహిళల ఆగ్రహానికి గురికావాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో రైతుబంధు జిల్లా కమిటీ సభ్యులు వనపర్తి జ్యోతి, సీనియర్ నాయకులు సింగం లక్ష్మి,సంకు ధనలక్ష్మి, మామిడి పద్మ, నల్లగొండ పట్టణ మహిళా అధ్యక్షురాలు దుబ్బ రూప, నల్లగొండ, తిప్పర్తి,కనగల్, మండలాల మహిళా అధ్యక్షులు కొప్పు విమలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు విద్యతో పాటు అన్ని రంగాలలో రాణించాలి

కోదాడ, మార్చి 11 (మనం న్యూస్): ప్రతిభ బ్లూమ్స్ స్కూల్ ఫోర్త్ యానివర్సరీ సెలబ్రేషన్ ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ పాల్గొని ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ విద్యార్థులు సరైన మార్గంలో గురువు చెప్పిన పాఠాలను అభ్యసించి ఉన్నత చదువులకు ఎదిగి గొప్ప గొప్ప ఉద్యోగాలలో వ్యాపారాలలో రాజకీ యాలలో కూడా రాణించాలన్నారు తల్లిదం డ్రులు ఎంతో కష్టపడి ఫీజులు ఫీజులు కట్టి తమ కొడుకులు గొప్ప గొప్ప చదువులు చద వాలన్న కోరికను విద్యార్థులు నెరవేర్చా లన్నారు విద్యార్థులు వివిధ వేషధారణలతో చేసిన సాంస్క ృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో మండల ఎడ్యుకేషన్ అధికారి సలీం షరీఫ్, స్కూల్ చైర్మన్ ఎండి షేర్ అలీ,ప్రిన్సిపాల్ ఎస్ కే సులేమాన్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## నాగర్‌కర్నూల్
### గద్వాల-కల్వకుర్తి

### మహబూబ్‌నగర్‌టౌన్ నందు డ్రంక్ అండ్ డ్రైవ్



మహబూబ్‌నగర్, మార్చి 11, మనం న్యూస్: ట్రాఫిక్ సిబ్బంది మహబూబ్‌నగర్ టౌన్ నందు పలుచోట్ల డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించగా 11 మంది ద్విచక్ర వాహన చోదకులు పట్టుబడ్డారు. వీరిని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కోర్టు నందు హాజరుపరచగా శ్రీమతి డి. నిర్మల జడ్జి 9 మందికి నగదు జరిమానా, ఒకరికి 2,500 రూపాయలతో పాటు మూడు రోజుల జైలు శిక్ష మరియు మరొకరికి 2000 రూపాయల నగదు జరిమానా రెండు రోజుల జైలు శిక్ష విధించడం జరిగినది. కావున జిల్లా ప్రజలకు తెలియజేయడమేమనగా మద్యం తాగి వాహనం నడిపి తమ జీవితాలను మరియు ఎదుటివారి జీవితాలను ప్రమాదంలో పడేయకూడదని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అశోక్ తెలియపరిచారు.



# ఆర్థిక క్రమశిక్షణ, కష్టపడేతత్వముంటే
# ఉత్తమ వ్యాపారవేత్తలుగా ఎదుగుతారు



జమ్మికుంట, మార్చి 11 (మనం న్యూస్): దళితబంధు లబ్ధిదారులు వ్యాపార వేత్తలుగా ఎదగాలంటే ఆర్థిక క్రమశిక్షణ, కష్టపడేతత్వాన్ని తప్పనిసరిగా అలవర్చుకోవాలని దళిత్ ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ జాతీయ అధ్యక్షులు నర్రా రవికుమార్ తెలిపారు. కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజక వర్గంలో పైలెట్ ప్రాజెక్ట్ గా ప్రారంభించిన దళితబంధు పథకం అమలుతీరును పరిశీలించడానికి శనివారం ఐదుగురు సభ్యులతో కూడిన డిక్కీ బృంద సభ్యులు హుజురాబాద్ నియోజకవర్గంలోని శాలపల్లి, చల్లూరు, జమ్మికుంటలలోని యూనిట్ లను పరిశీలిఒచి, దళితబంధు ద్వారా గడించిన ఆర్థిక వృద్ధి, వ్యాపార విధానం గురించి లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సింగపుర్ కిట్స్ కళాశాలలో నిర్వహిఒచిన అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ భారతదేశ జనాభాలో 25శాతంగా ఉన్న దళితులను గొప్ప వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్ది సమాజంలో ఉన్నత వ్యక్తులుగా నిలపాలనే సదుద్దేశ్యంతో, దళితబందు పతాకాన్ని ప్రవేశపెట్టిన దళితోద్ధారకుడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అని, మన ఇంట్లో వారు కూడా మనల్ని నమ్మి ఒక్కరూపాయి కూడా ఇవ్వని ఈ రోజులలో, తిరిగి ఇవ్వాల్సిన అవరంగాని, పూచికత్తు గాని ఏమి లేకుండా, మన ఇంటి వ్యక్తికన్న గొప్పగా అలోచించి 10 లక్షలు ఇవ్వడం మాత్రమే కాదు, కొన్నీ వర్గాలకు మాత్రమే చెందిన వ్యాపార రంగంలోకి వెళ్లడానికి అవకాశాన్ని కల్పించి దళితులందరు వ్యాపారవేత్తలుగా ఎదిగే అవకాశం కల్పించిన కేసీఆర్ దేవునికన్నా గొప్పవారని అభివర్ణించారు. ఇంతటి మహోన్నత అవకాశాన్ని అందించిన కేసీఆర్ ఆకాంక్షను నిజం చేయాలంటే మనం కూడా ఆదిశగా కష్టపడాలని అన్నారు. జీవితమంటే అందమైన బట్టలతో హుందాగా జీవించడం కాదు, ఆత్మగౌరవంతో జీవించాలనే డా: బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను నిజం చేయాలని, తీసుకునే స్థాయి నుండి నలుగురికి ఇచ్చే స్థాయికి మీరందరు ఎదగాలని సూచించారు. పేదరికంలో పుట్టడం తప్పుకాదు, అదే పేదరికంలో చనిపోవడం తప్పని, నేడు మీరు తీసుకునే నిర్ణయాలు మీ భవిష్యత్ తరాలను శాసిస్తాయి కాబట్టి, దళితబందును సద్వినియోగం చేసుకొని వ్యాపారమే పరమావదిగా ఆర్థిక పురోగతిని సాదించి మీ భవిష్యత్ తరాలకు ఒకమంచి బ్రాండ్ ను అందించి ఆదర్శంగా నిలవాలని అన్నారు. వ్యాపార వేత్తలుగా ఎదగాలంటే ముఖ్యంగా వుండాల్సింది ఆర్థిక క్రమశిక్షణ అని, ఒక షాపును నెలకొల్పామంటే అన్నిరకాల వస్తువులతో ఉదయం నుండి రాత్రివరకు 365 రోజులు షాపు తెరిచే ఉండేలా చూసుకోవాలని అన్నారు. వ్యాపారం కొరకు వెచ్చించిన డబ్బులలో 25శాతం సొంతఖర్చులకు మిగిలిన మొత్తం వ్యాపార వృద్ధికొరకు ఖర్చుచేయాలని తెలిపారు. ఎప్పటికప్పుడు వస్తున్న నూతన పోకడలకు తగ్గట్టుగా, కొనుగోలుదారులను ఆకర్షించేలా వ్యాపారంలో అభివృద్ధిని సాదించాలని సూచించారు. కడుబీదరికంలో పుట్టి గొప్ప పారిశ్రామిక వేత్తలుగా ఎదిగిన వారి జీవితాల్ని స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. వ్యాపారంలో పరస్పర సహకారంతో మెదలాలని, అప్పుడే మీపైన వ్యాపారరంగంలో నమ్మకాన్ని పెంపొందించుకోగలుగుతారని తెలిపారు. వ్యాపారంలో ఇప్పుడిప్పుడే అడుగులు వేస్తున్నవారికి డిక్కి చేదోడుగా నిలుస్తుందని తెలిపారు. వస్తువు కోనుగొలు ఇప్పటి వరకు డీలర్ ద్వారా జరిగేవని, డిక్కి మిమిల్ని తయారీ సంస్థ కు మిమల్ని పరిచయం చేస్తూ వస్తువు కొనుగోలు అక్కడినుండే జరిగేలా సహకారాన్ని అందిస్తుందని తెలిపారు. అమెరికా, లండన్, దుబాయి, ఫ్రాన్స్ వంటి ప్రపంచదేశాలలో డిక్కి సేవలను అందిస్తుందని, ప్రపంచ వ్యాప్తంగా ఎక్కడా ఒక వర్గాన్ని అభివృద్ధి పరిచేలా పథకాలు లేవని, ఒక్క తెలంగాణలో మాత్రమే దళితబందు వంటి అద్భుతమైన పథకాన్ని చూస్తున్నామని అని తెలిపారు. ఎస్సి కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ మాట్లాడుతూ, సమాజంలో దళితుల జీవన విదానాన్ని ఒకసారిగా మార్చివేస్తు వారికి ఒక హోదాను కల్పిస్తు వారిని గోప్ప వ్యక్తులుగా తీర్చిదిద్దేలా ప్రవేశపెట్టిన దళితబందు కార్యక్రమమని అన్నారు. ఈ దళితబందు పథకం ద్వారా రాష్ట్రంలోని అన్ని నియోజక వర్గాలలో 11వందల మంది లబ్దిదారులకు చేకూర్చేలా నిర్ణయాన్ని తీసుకోవడం జరిగిందని, వ్యాపారరంగంలో డిక్కి అందించే సహాకారాన్ని ప్రతిఒక్కరు వినియోగించుకోని దినదినం ఆర్థిక అభివృద్ధిని సాదించాలని సూచించారు. కలెక్టర్ ఆర్‌వి. కర్ణన్ మాట్లాడుతూ, దేశంలో, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఎక్కడా చూద్దామన్న మచ్చుకైన కనబడని పథకం దళితబందు పథకమన్నారు. గతంలో ఎటువంటి ఆదరణ లేక వెనకబడిపోయిన మహిళలకు జిల్లా, మండల,గ్రామ సమైఖ్యల ఏర్పాటుచేసి వారి ఆర్థిక ఎదుగుదలకు సహకరించడం ద్వారా ఎవిధమైన అభివృద్ధిని సాదించారో, అలాంటి అభివృద్ధిని ఈ దళితుబందు ద్వారా సాదించి జాతీయ స్థాయిలో వ్యాపారవేత్తలుగా ఎదగాలని అకాంక్షించారు. దళితులందరు సంఘటితమై వ్యాపారంలో విజయం సాధించాలని అన్నారు. దళితబందు పథకం ద్వారా నిన్నామొన్నటి వరకు కూలీలుగా, కార్మీకులుగా జీవనం కొనసాగించిన వారు నేడు అవే షాపులకు, వాహనాలకు యజమానులుగా మారి కొందరి ఉపాదిని కూడ కల్పించే స్థాయిలో ఉన్నారని వారందరిని ఆదర్శంగా తీసుకొని మిగిలిన వారు కూడా అభివృద్ధిని సాదించాలని తెలిపారు. దళితబందు ద్వారా విజయం సాధించిన వారిని ఫోటోలు, సాధించిన విజయం గురించి గోడప్రతులను తయారు చేయించి రాష్ట్రం మొత్తం ప్రచారం చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా దళితబందు ద్వారా విజయం సాధించిన పలువురు లబ్దిదారుల పోస్టర్ లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిక్కి ప్రతినిధులు కె. రవికుమార్, పరమేష్, రమేష్, డి. నారాయణ, ఈడి కార్పొరేషన్ అధికారులు సురేష్, నాగార్జున, ప్రత్యేకాధికారి రాంబాబు, హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# వయస్సు తక్కువ ఉన్నా.. అభివృద్ధిలో ముందుకు

● వైరా ఎమ్మెల్యే రాములు నాయక్

కారేపల్లి, మార్చి 11 (మనం న్యూస్): భారతదేశంలోని అన్ని రాష్ట్రాలలో తెలంగాణ రాష్ట్రానికి వయస్సు తక్కువగా ఉన్నా సిఎం కేసిఆర్ సారథ్యంలో అభివృద్ధిలో మాత్రం ముందకు దూసుకుని పోతుందని వైరా శాసన సభ్యులు లావుడ్యా రాములు నాయక్ అన్నారు. శనివారం కారేపల్లి మండల కేంద్రంలోని వైస్ఎన్ గార్డెన్‌లో కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల తహశీల్దార్ తూమాటి శ్రీనివాస్‌రావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ 50సంవత్సరాలసుదీర్ఘంగా అనే మంది ముఖ్యమంత్రులు పాలించినా సాధ్యంకాని అభివృద్దిని తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అతి తక్కువ కాలంలో కేసిఆర్ సారధ్యంలోనే జరిగిందన్నారు. తెలంగాణపై తమ అక్కసు చూపిస్తున్న బిజేపి పాలిత రాష్ట్రాలలో ఏ ఒక్కపథకమైన తెలంగాణ కంటే ఉన్నతంగా ఉన్నాదా బీజేపి నాయకుల చెప్పాలన్నారు. అభివృద్దిని చూసి ఒర్వలేక కేసిఆర్‌ను ఇబ్బంది పెడుతున్నారని, ప్రజలందరూ మద్దతు తెలిపి కేసిఆర్ నాయకత్వాన్ని బలపరచాలన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళలా రాష్ట్రాన్ని పాలిస్తున్న కేసిఆర్ అడగకుండానే పథకాలు ఇస్తున్నాడన్నారు. వివాహానికి అయిన ఖర్చు కొంతైనా తమ వంతుగా సహాయం చేయాలనే ఆలోచన నుండి కళ్యాణలక్ష్మి, షాదీముభారక్ పథకాలు ఏర్పడ్డాయన్నారు. ఎన్నికల మేనేఫెస్టో అమలు చేయడానికే ఆపసోపాలు పడే పాలకులు ఉన్న ఇతర రాష్ట్రాలలో మేనిఫేస్టోతొ పాటు అడగకుండానే అనేక పథకాలు అందచేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని, కేసిఆర్ అంకిత బావం ప్రజలపై ఉన్న ప్రేమ ఈ పథకాలోనే తెలుస్తుందన్నారు. తెలంగా ణలో కేసిఆర్ ముడోసారి ముఖ్యంత్రి అయ్యే విధంగా ప్రజలందరూ దీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి రావూరి శ్రీనివాస్‌రావు, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాస్‌రావు, వైస్ చైర్మన్ ధారావత్ మంగిలాల్, సర్పంచ్, ఎంపిటిసిల సంఘం మండల అధ్యక్షులు భూక్యా రంగారావు, ధారావత్ పాండ్యా నాయక్, దిశ కమిటీ సభ్యులు బాణోత్ కుమార్, సర్పంచ్‌లు



కురసం సత్యనారాయణ, సక్రాం, సోసైటీ డైరెక్టర్ అడ్డగోడ ఐలయ్య, మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్, యూత్ సెల్ అధ్యక్షుడు ఎర్రబెల్లి రఘు, షాదీఖానా చైర్మన్ షేఖ్ షఫీ, బిఆర్ఎస్ మండల మహిళా అధ్యక్షురాలు బాణోత్ పద్మావతి, నాయకులు ముత్యాల సత్యనారాయణ, తోటకూరి పిచ్చయ్య, అజ్మీరా వీరన్న, తోటకూరి రాంబాబు, భాగం నాగేశ్వరరావు, ఎంపిడివో ఎం చంద్రశేఖర్, ఆర్ఐ బానుప్రసాద్, విఆర్ఏలు తదితరలు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షలకు సర్వం సిద్ధం



పినపాక, మార్చి 11 (మనం న్యూస్): పినపాక మండలంలో మార్చి 15వ తేదీ నుండి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించే ఇంటర్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేసామని ఇంటర్మీడియట్ పరీక్షల చీఫ్ సూపర్డెంట్ కే దేశపతి తెలియజేశారు. శనివారం పినపాక మండల కేంద్రంలో గల జూనియర్ కళాశాలలో ఆయన మాట్లాడారు. ఇంటర్ ప్రథమ సంవత్సర విద్యార్థులు 256 మంది, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 219 మంది ఈ పరీక్షా కేంద్రంలో హాజరవుతున్నట్లుగా తెలియజేశారు. ఈసారి ఇంటర్మీడియట్ ఒకేషనల్ విద్యార్థులు సైతం కరకగూడెం నుండి ఇక్కడ హాజరవుతున్నట్లుగా తెలియజేశారు. మంచినీటి సౌకర్యంతో పాటు, విద్యుత్ సౌకర్యం సైతం కల్పించామని ఆయన తెలియజేశారు. టాయిలెట్లు మాత్రం ప్రస్తుతం నిర్మాణంలో ఉన్నాయని ఆ విషయమై అధికారులకు కూడా తెలియజేసినట్లు తెలిపారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని అన్ని రకాల ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివో బి సురేష్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా బొడ్రాయి, ముత్యాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట

● ప్రత్యేక పూజలు చేసిన టీపీసీసీ జనరల్ సెక్రెటరీ ఎడవల్లి



లక్ష్మీదేవిపల్లి, మార్చి 11 (మనం న్యూస్): లక్ష్మీదేవిపల్లి మండలం రేగళ్ళ పెద్ద తండాలో శనివారం నాడు బొడ్రాయి,ముత్యాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో టిపిసిసి జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమములో కాంగ్రెస్ లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షులు సకినాల వెంకటేశ్వరావు, కాంగ్రెస్ నాయకులు కొండ వెంకన్న గౌడ్, బత్తుల వెంకటేశ్వరరావు, రామ్ నాయక్, దుబ్లో, రుప్ల, రామకోటి, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## రైలులో తరలిస్తున్న గంజాయి ప్యాకెట్లను పట్టుకున్న ఎక్సైజ్ సీఐ నాగేశ్వరరావు



మధిర, మార్చి 11 (మనం న్యూస్): ముంబై నుండి భువనేశ్వర్ భువనేశ్వర్ వెళ్ళు కోణార్క్ ఎక్స్ప్రెస్ రైలులో అక్రమంగా తరలిస్తున్న గంజాయిని మధిర ఎక్సైజ్ స్టేషన్, ఎక్సైజ్ డిస్ట్రిక్ట్ టాస్క్ఫోర్స్,ఖమ్మం మరియు జిఆర్ పోలీస్ కలసి నిర్వహించిన తనిఖీల్లో రెండు బ్యాగ్స్‌లో 8 పాకెట్స్ లలో మొత్తం (18) కేజీల ఎండు గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు మధిర ఎక్సైజ్ సీఐ కే. నాగేశ్వరరావు తెలిపారు. ఈ కేసులో నిందితులు దొరకలేదని ,దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ తనికీలలో ఎస్ఐ శార్వాణి, సిబ్బంది ఖాసిం, లాలు, గోపయ్య, వలరాజు, లాజెర్, రియాజ్, ముస్తఫా, ఆర్‌పిఎస్ హెడ్ కానిస్టేబుల్ వేణుగోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

## ప్రగతిశీల యువజన సంఘం పివైయల్ జిల్లా కార్యదర్శిగా గొర్రెపాటి రమేష్

తిరుమలాయపాలెం, మార్చి 11 (మనం న్యూస్): ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ జిల్లా మహాసభలు ఈరోజు ఏన్కూరు మండల కేంద్రం లో జరిగాయి ఈ సందర్భంగా నూతన జిల్లా కార్యదర్శిగా గొర్రెపాటి రమేష్ కి సంఘం పూర్తి బాధ్యతలు అప్పచెప్పుతు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది తిరుమలాయపాలెం మండలం బచ్చోడు గ్రామానికి చెందిన గొర్రెపాటి రమేష్ గత 20 సంవత్సరాలుగా విద్యార్థి సంఘం నుండి అంచలంచలుగా ఎదుగుతూ ప్రగతి శీల భావాలు కలిగి నిరుద్యోగ హక్కులకై పోరాటం చేస్తూ నిన్నటి వరకు ప్రగతిశీల యువజన సంఘం జిల్లా అధ్యక్షుడిగా పనిచేసి నేడు జిల్లా కార్య దర్శిగా ఎన్నిక కావడం జరిగిందని ఆయన ఎన్నిక పట్ల గ్రామస్తులు మరియు మండల ప్రజలు యువజన శ్రేణులు హర్షం చేశారని ఈ సందర్భంగా గొర్రెపాటి రమేష్ మాట్లాడుతూ భవిష్యత్తులో నిరుద్యోగ యువకులకు పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగులకు మోసం చేస్తూ ఉద్యోగ అవకాశాలు కల్పించడం లేదని రానున్న రోజులలో నీరుద్యోగుల హక్కుల కోసం ఉద్యోగ అవకాశాల కోసం నిరంతరం దశల వారి కార్యక్రమాలు చేస్తూ ఉద్యోగ నోటిఫికేషన్ల కొరకు నిరుద్యోగుల పక్షాన నిలబడి కొట్లాడుతానని వారు అన్నారు రాష్ట్రంలో లక్షల కొద్ది నిరుద్యోగులు ఉండగా వేళల్లో నోటిఫికేషన్లు వేసి అవి ఆన్లైన్ పేరుతో లక్షల కొద్ది ఫీజును వసూలు చేశారని నీరుద్యోగులకు 2015 నుండి ఇస్తానన్న నిరుద్యోగ భృతి నేటికి అమలు అమలు చెయ్యలేదని తక్షణమే నిరుద్యోగ భృతి అమలు చేయాలని రానున్న రోజుల్లో యువజన ఉద్యమాలను బలోపేతం చేయడం కోసం కృషి చేస్తూ నిరుద్యోగుల పక్షాన నిలబడి కొట్లాడుతానని వారు పేర్కొన్నారు.

## వజ్జా చిన్న వెంకయ్య ఆశయ సాధనకు ఉద్యమించాలి

● సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కె.వి.రామిరెడ్డి



నేలకొండపల్లి, మార్చి 11 (మనం న్యూస్): సిపిఐ(ఎం) సీనియర్ నాయకుడు, సొసైటీ మాజీ చైర్మన్ అమరజీవి వజ్జా చిన్న వెంకయ్య ఆశయ సాధనకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని సిపిఐ(ఎం) మండల కార్యదర్శి కెవి రామిరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని మంగ్రాజుపల్లి కొత్తూరులో వజ్జా చిన్న వెంకయ్య 3 వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పార్టీ జెండాను సీనియర్ నాయకులు సొసైటీ మాజీ చైర్మన్ ఆలగడప అంజయ్య ఆవిష్కరించారు. అనంతరం పార్టీ శాఖ కార్యదర్శి, మండల కమిటీ సభ్యుడు పెద్దిరాజు నరసయ్య అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ వజ్జా చిన్న వెంకయ్య సిపిఐ(ఎం) పట్ల అత్యంత విశ్వాసం, అంకితభావంతో పార్టీ అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి ఎనలేని కృషి చేశారని కొనియాడారు. గ్రామంలో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్య లపై అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేశారన్నారు. నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజా సమస్యలను విస్మరించి ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు అప్పనంగా దోచిపెడుతుందని విమర్శించారు. కులం పేరుతో మతం పేరుతో ప్రజల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టి రాజకీయ పబ్బం గడుపుతుందన్నారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగాన్ని రద్దు చేసి మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేసేందుకు కుట్ర చేస్తుందని విమర్శించారు. కేంద్రంలో బిజెపి అనుసరిస్తున్న మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 17న రాష్ట్ర వ్యాప్తంగా సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన జన చైతన్య యాత్రలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు రచ్చ నరసింహా రావు, కట్టేకోల వెంకటేశ్వర్లు, దండ గోవింద రావు, దండా రాధాకృష్ణ, వెంకయ్య కుమారుడు మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర 3వ మహాసభలను జయప్రదం చేయండి

● మాజీ ఎంపీ మిడియం బాబురావు



భద్రాచలం, మార్చి 11 (మనం న్యూస్): గిరిజన అభ్యుదయ భవనంలో భద్రాచలం ప్రారంభమైన తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర మూడవ మహాసభల సన్నాహక సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపీ టిఏజిఎస్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మిడియం బాబూరావు, రాష్ట్ర కార్యదర్శి తుడుసం భీమ్రావు మాట్లాడుతూ వచ్చేనెల ఏప్రిల్ 26, 27 తేదీలలో సంస్కృతి సంప్రదాయాల కల్చరల్ ప్రోగ్రామ్స్ కార్యక్రమాలను ఏప్రిల్ 28, 29 తేదీలలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర మూడవ మహాసభలను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు అదేవిధంగా గిరిజన హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని గిరిజనుల భూముల జోలికొస్తే ఊరుకునేది లేదని వేలాది మందితో భద్రాచలం పట్టణంలో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆదివాసీలందరూ ఐక్య పోరా టాలకు సిద్ధం కావాలని గిరిజన చట్టాలను తూట్లు పొడిచే విధంగా కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని అట్లాంటి ప్రయత్నాలు మానుకోవాలని జీవో నెంబర్ త్రీని చట్టం రూపకల్పన చేయాలని ఆదివాసీలు సాగు భూములకు అక్కుపత్రాలు ఇవ్వాలని వలస ఆదివాసీలకు కూడా హక్కు పత్రాలు ఇవ్వాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అదేవిధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ ప్రాంత ఆదివాసీలకు ఏమాత్రం సమాచారం ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వం 15 కులాలను రాష్ట్ర ప్రభుత్వం 13 కులాలను ఎస్టీ జాబితాలో కలపడం సరికాదని ఐదో షెడ్యూల్ ప్రాంతంలో పెసా చట్టం ప్రకారం గ్రామసభలు జరిపి వాళ్ళ యొక్క తెగ ఆచారాలు పక్కన పెట్టి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కొన్ని కులాలను ఎస్టీ జాబితాలో కలపడం ని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం తీవ్రంగా ఖండిస్తుందని రానున్న కాలంలో పెద్ద ఎత్తున ఆదివాసీలను ఐక్యం చేసి ఆందోళన పోరాటాలు చేపడుతామని హెచ్చరిక చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఆదివాసి అడ్వకేట్ పాయం రవి వర్మ ఆహ్వాన సంఘం అధ్యక్షులుగా ఎన్నుకోవడం జరిగింది. పూనెం వీరభద్రం ఆహ్వాన సంఘం ఉపాధ్యక్షుడిగా ఎన్నుకోవడం జరిగింది ప్రధాన కార్యదర్శిగా సరియం కోటేశ్వరావుని కోశాధికారిగా సోయం జోగారావును ఎన్నుకోవడం జరిగింది టిఏజిఎస్ రాష్ట్ర సహకార్యదర్శి కారం పుల్లయ్య జిల్లా కమిటీ సభ్యులు గౌరీ నాగేశ్వరరావు పాయం నరసింహారావు మడివి నరసింహారావు కుంజ శ్రీను గౌరమ్మ తోడం తిరుపతిరావు మడి లక్ష్మి మడకం సతీష్ అప్క రంగయ్య సోయం సుబ్బు పొడియం వెంకటేశ్వర్లు రమేష్ ఇరప శ్రీనివాసరావు ఇంకా తదితరులు పాల్గొన్నారు.

## మోడీ పాలనలో ప్రజాస్వామ్యం హాస్యాస్పదం

- కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ
- 17 నుంచి జనచైతన్య యాత్రలు
- 29న హైదరాబాదులో భారీ బహిరంగ సభతో ముగింపు
- రాష్ట్రంలో మూడు ప్రాంతాల నుంచి ప్రారంభం
- 19న ఉమ్మడి ఖమ్మం జిల్లాలోకి ప్రవేశం
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్



ఖమ్మం, మార్చి 11 (మనం బ్యూరో): ప్రధాని నరేంద్ర మోడీ పాలనలో దేశంలో ప్రజాస్వామ్యం హాస్యాస్పదంగా మారిందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ వ్యాఖ్యానించారు. గవర్నర్ల రూపంలో కేంద్రం రాష్ట్రాలపై విచ్చలవిడి అధికారాన్ని చలాయిస్తోందని అన్నారు. ప్రతిపక్షాలు, మీడియా, ప్రశ్నించే గొంతుకులను బిజెపి ప్రభుత్వం నొక్కి వేస్తోందని ధ్వజమెత్తారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో 17వ తేదీ నుంచి 29 వరకు జన చైతన్య యాత్రలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో మూడు చోట్ల నుంచి ప్రారంభించే ఈ యాత్రలు ఈనెల 29వ తేదీ వరకు కొనసాగుతాయని స్పష్టం చేశారు. ఖమ్మంలోని సుందరయ్య భవనంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 17వ తేదీన హనుమకొండ నుంచి మొదలయ్యే యాత్రను పార్టీ జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి ప్రారంభిస్తారని తెలిపారు. 23వ తేదీన ఆదిలాబాద్ నుంచి మొదలయ్యే యాత్రను పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు, 24వ తేదీన నిజామాబాద్ నుంచి మొదలయ్యే యాత్రను మరో పొలిట్ బ్యూరో సభ్యుడు విజయ రాఘవన్ ప్రారంభిస్తారని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా 13 రోజులపాటు కొనసాగే ఈ యాత్రలు 29న హైదరాబాదులో ముగుస్తాయన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసే భారీ బహిరంగ సభకు పార్టీ మాజీ జాతీయ కార్యదర్శి ప్రకాష్ కారత్ ముఖ్యఅతిథిగా హాజరవుతారని తెలిపారు. కార్పొరేట్లకు దోచిపెట్టడమే బిజెపి పాలనగా సాగుతుందన్నారు. మోడీ ప్రధాని అయ్యే నాటికి పదివేల మంది ప్రపంచ సంపన్నుల్లో ఒక్కడిగా ఉన్న గౌతమ్ అదానీ 9 ఏళ్లలో మూడో స్థానానికి చేరాడంటే బిజెపి ఎంతలా కార్పొరేట్లకు దోచిపెడుతుందో అర్థం అవుతోంది అన్నారు. ఓడరేవులు, విమానాశ్రయాలు, బొగ్గు బావులు, విద్యుత్తు, రోడ్లు, భూమి, వ్యవసాయం, మార్కెట్లు ఇలా అన్నింటినీ పెటుబడుదారులకు ధారా దత్తం చేసే చర్యలను నిరసిస్తూ సిపిఐ(ఎం) జన చైతన్య యాత్రలు కొనసాగుతాయి అన్నారు. రాష్ట్రాలపై గవర్నర్ల రూపంలో కేంద్రం విచ్చలవిడి పెత్తనం చెలాయిస్తుందని ఆరోపించారు. రాష్ట్రాల పాలనలో గవర్నర్ల జోక్యం అధికమైందన్నారు. చివరకు ఏ మంత్రులను తొలగించాలో దిశా నిర్దేశం చేసే స్థాయికి గవర్నర్ల పెత్తనం వెళ్ళిందన్నారు. ఉపాధి హామీ, వ్యవసాయ సబ్సిడీలలో కోతలు పెడుతుందన్నారు. మతం పేరుతో జనాన్ని బీజేపీ మభ్యపెడు తోందన్నారు. సివిల్ కోడ్‌లు, లవ్ జిహాద్‌లు పేరుతో చట్టాలు తెస్తుందన్నారు. చర్చి ఫాదర్ లపై దాడులు నిర్వహిస్తోందని తెలిపారు. ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ మైనార్టీలను రెండో తరగతి పౌరులుగా పేర్కొన్న విషయాన్ని ప్రస్తావించారు. దాడులు, అణచివేతలపై ప్రశ్నించే గొంతుకలను నొక్కి వేసేందుకు బిజెపి ప్రయత్నిస్తోందన్నారు. బీబీసీ ఛానల్ పై నిషేధం, ఎన్డీటీవీ ని కొనుగోలు చేయడం దానిలో భాగమని తెలిపారు. కేంద్రంతో పాటు రాష్ట్రంలో నెలకొన్న సమస్యలనూ జన చైతన్య యాత్రలో ప్రస్తావిస్తామన్నారు. 21 నుంచి 25వ తేదీ వరకు ఖమ్మం జిల్లాలో జన చైతన్య యాత్ర కొనసాగుతుందని సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తెలిపారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 450 కి.మీ మేర యాత్ర కొనసాగుతుందన్నారు. ఖమ్మం జిల్లాలో 13 కేంద్రాల్లో బహిరంగ సభలు నిర్వహిస్తామని చెప్పారు. ఒక్కో సభకు మూడు నుంచి 6000 మంది వరకు హాజరవుతారని తెలిపారు. 23న భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా ఖమ్మంలో రెడ్ షర్ట్ వాలంటీర్లతో యాత్ర కొనసాగుతుందన్నారు. ఉమ్మడి జిల్లాలో వారం రోజుల పాటు కొనసాగే యాత్రను విజయవంతం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యర్రా శ్రీకాంత్, భూక్యా వీరభద్రం, మాచర్ల భారతి, బుగ్గవీటి సరళ, బండి రమేష్, కళ్యాణం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పలువురు బాధితులని పరామర్శించిన ఎమ్మెల్యే

కారేపల్లి రూరల్, మార్చి 11 (మనం న్యూస్) :వైరా శాసన సభ్యులు లావుడ్యా రాములు నాయక్ శనివారం మండలంలో పలువురు భాధితులను పరామర్శించారు. కారేపల్లికి చెందిన గుడిపూడి నాగేశ్వరరావు ఇటీవల ద్విచక్రవాన ప్రమాదంలొ కాలువిరగడంతొ నాగేశ్వరరావును పరామర్శించి ధైర్యం చెప్పారు. భరత్ నగర్ కాలనీకి చెందిన కందుకూరి గురప్ప గుండె పోటుతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకుని గురప్ప మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిచి, కుటుంభ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మండల పరిధిలోని సూర్యాతండాకు చెందిన ఆంగోత్ ఠాగూర్ అనే కార్యకర్త కూతురు అనారోగ్యం చెందడంతొ చిన్నారిని పరామర్శించారు. సూర్యతండా సర్పంచ్ సర్పంచ్ భర్త జర్పల హచ్చు తల్లి ఇటీవల మృతి చెందడంతొ ఆ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.



# ఖమ్మం కొత్తగూడెం

## నేడు సత్తుపల్లి నియోజకవర్గ స్థాయి ఆత్మీయ సమ్మేళనం



ఖమ్మం, మార్చి 11 (మనం న్యూస్): సత్తుపల్లి నియోజకవర్గ స్థాయి పొంగులేటి శీనన్న అభిమానుల ఆత్మీయ సమ్మేళనం ఈ నెల 12న ఆదివారం సత్తుపల్లి పట్టణంలోని ఎం.ఆర్ గార్డెన్స్ ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో జరగనుంది. ఈ మేరకు పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సాయంత్రం 05.00 గంటలకు ప్రారంభమయ్యే ఈ ఆత్మీయ సమ్మేళనానికి సత్తుపల్లి నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని దయాకర్ రెడ్డి కోరారు.

## రేపు ఉచిత నేత్ర వైద్య శిబిరం




భద్రాచలం, మార్చి 11 (మనం న్యూస్) : సోమవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకుభద్రాచలం పట్టణంలోపాత ఎల్ఐసి ఆఫీసు ఎదురుగా గల ఆల్ పెన్షనర్స్‌రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ కార్యాలయంలో శరత్ మ్యాక్సీవిజన్ ఐ ఆసుపత్రి వరంగల్ వైద్యులచే ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహిస్తారు. ఈ కేంద్రం ప్రభుత్వ ఉద్యోగులకు, ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులు,కోల్ మైన్ పెన్షనర్స్, హెల్త్ కార్డు కలిగిన వారందరు అర్హులు. పరీక్షల అనంతరం శుక్లాలు కలిగిన వారిని ఆసుపత్రి వారి వాహనంలో వరంగల్ తీసుకువెళ్ళి ఆపరేషన్ చేసి తిరిగి మన కార్యాలయం వద్ద దింపుతారు. వీరికి ఉచిత భోజన, వసతి సౌకర్యాలు కల్పించి ఉచితంగా మందులు కూడా ఇస్తారు. ఈకేంద్రంకు వచ్చునపుడు తప్పనిసరిగా హెల్త్ కార్డు తప్పనిసరిగా తీసుకురావాల్సి వుంటుందని ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ భద్రాచలం అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ప్రసాద్, కోశాధికారి కృష్ణమూర్తి. గౌరవ అధ్యక్షులు మంగయ్య, నాళం నాగేశ్వరరావు. సుబ్బయ్య చౌదరి. శివప్రసాద్. కిషన్రావు. బదరినాథ్. మాదిరెడ్డి రామ్మోహన్ రావు. తదితరులు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

● మరొకరికి తీవ్ర గాయాలు

● శుభకార్యానికి వెళ్లి వస్తూ దుర్గటన



కొణిజర్ల, మార్చి 11 (మనం న్యూస్): కొణిజర్ల మండలంలోని తనికెళ్ల గ్రామ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందగా మరో వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన కథనం ప్రకారం కొనిజర్ల మండలం తనికెళ్ళ గ్రామానికి చెందిన రొంటె రామలక్ష్మణులు (వయసు 50)మృతుడు మరియు ఒగ్గు వీరభద్రం అని ఇద్దరు వ్యక్తులు మండల కేంద్రమైన కొనిజర్లలోని శుభకార్యానికి వెళ్లి తిరిగి స్వగ్రామానికి వస్తుండగా లారీ ని ఓవర్ టేక్ చేసి పెట్రోల్ బంకులోకి వెళ్తున్న సమయంలో ఎదురుగా వస్తున్న పల్సర్ ద్విచక్ర వాహనం అతి వేగంగా ఎదురెదురుగా ఢీకొనటంతో రామలక్ష్మణులు అక్కడికక్కడే మృతి చెందగా వీరభద్రానికి తీవ్ర గాయాలు కావడంతో హుటాహుటిన వైద్య సేవల నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఢీకొట్టిన పల్సర్ వాహనదారుడు జరిగిన విషయాన్ని చెప్పి స్థానిక పోలీస్ స్టేషన్లో లొంగిపోయాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి పూర్వపరాలు పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. శుభ కార్యానికి వెళ్లి తిరిగి ఇంటికి అతి సమీపంలో పెట్రోల్ బంకు వద్ద ఈ ప్రమాదం జరగటంతో విషయం తెలుసుకున్న మృతుని భార్య కమలమ్మ కన్నీరు పెడుతున్న తీరు పలువురిని కంటతడి పెట్టించింది. మృతునికి ముగ్గురు పిల్లలు ఉన్నారు.

## కాంగ్రెస్ రాష్ట్రస్థాయి సోషల్ మీడియా సమావేశంలో పాల్గొన్న కనుబుద్ది దేవా





దుమ్ముగూడెం, మార్చి 11 (మనం న్యూస్): తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్రస్థాయి సోషల్ మీడియా ఎగ్జిక్యూటివ్ మీటింగ్ ను ఈరోజు హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో నిర్వహించారు. ఈ సమావేశంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా చైర్మెన్ కనుబుద్ది దేవ పాల్గొన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఏఐసీసీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ మాణిక్ రావు ఠాక్రే , మరియు ఏఐసీసీ సెక్రటరీ రోహిత్ చౌదరి, ఏఐసిసి వీడియో చైర్మన్ పవన్ ఖేరా, టీపీసీసీ సోషల్ మీడియా చైర్మన్ మన్నే సతీష్ , పాల్గొన్నారు. టీపీసీసీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ పెట్టం నవీన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి, భద్రాచలం ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పోదేం వీరయ్య ఆదేశాల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా చైర్మన్ కనుబుద్ది దేవా పాల్గొన్నారు. మీటింగ్ అనంతరం గాంధీభవన్లో సీఎల్పీ నాయకులు మల్లు భట్టి విక్రమార్క ని మర్యాదపూర్వంగా కలిశారు.

## భరోసా కోఆర్డినేటర్ రాజకుమారిని అభినందించిన పోలీస్ కమిషనర్



ఖమ్మం టౌన్, మార్చి 11 (మనం న్యూస్) : అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా భరోసా కేంద్రంలో విశిష్ట సేవకు గాను ఉమెన్ అచీవర్ అవార్డ్-2023 గుండ రాజ కుమారి కోఆర్డినేటర్ భరోసా సెంటర్, ఖమ్మం. రాష్ట్ర ప్రభుత్వం లక్ష రూపాయలు నగదుతోపాటు ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలను హనుమకొండలోని కాకతీయ విద్యాలయంలో మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ బుధవారం ఘనంగా సత్కరించారు. ఖమ్మం జిల్లాకు చెందిన గుండ రాజ కుమారి పోలీస్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న కోఆర్డినేటర్ భరోసా సెంటర్‌లో ఈమె విధులుని ర్వహిస్తున్నారు. పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ అంజలి, భరోసా ఇంచార్జ్, షీ టీం ఎస్ఐ ఉమా పాల్గొన్నారు.

## తల్లాడలో ఎమ్మెల్యే వరి పంటల పరిశీలన

- నీరు లేక పొలాలు బీటలు పారుతున్నాయని రైతులు గగ్గోలు
- ఉన్నతాధికారులతో మాట్లాడి తక్షణమే పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీ



తల్లాడ, మార్చి 11 (మనం న్యూస్): మండల పరిధిలబిల్లుపాడు గ్రామంలో శనివారం సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య పంట పొలాలను పరిశీలించారు. సిరిపురం మేజర్ కింద ఉన్నటువంటి ఎన్ఎస్పి కెనాల్ నుండి నీరు రాక పంట పొలాలు బీటలు వారుతున్నాయని ఎమ్మెల్యే దృష్టికి బిల్లుపాడు,పరిసర ప్రాంత రైతులు తీసుకెళ్లగా శనివారం ఆయన హుటాహుటిన ఆ గ్రామాలకు చేరుకొని స్వయంగా పంట పొలాల్లోకిదిగి పంటలను పరిశీలించారు..అనంతరం ఆయన మాట్లాడుతూ పంట చేతికి వచ్చే సమయంలో నీరు లేకపోతే వచ్చే ప్రమాదం ఎంతో ఉంటుందని వెంటనే ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి తక్షణమే ఉన్నతాధికారులతో మాట్లాడి పొలాలకు సక్రమంగా నీరు అందేలా చూస్తానని హామీ ఇచ్చారు...ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ రాయల వెంకట శేషగిరిరావు,రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు దుగ్గిదేవర వెంకట్ లాల్, ఎంపీటీసీ రుద్రాక్ష బ్రహ్మం,ఆత్మ డైరెక్టర్ కేతినేని చలపతి,మువ్వా మురళి తూము కృష్ణార్జునరావు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## భార్యతో వివాహేతర సంబంధం పెట్టుకున్నాడని

# వ్యక్తి దారుణ హత్య



- పథకం ప్రకారం ఇంటికి పిలిపించి హత్య
- మెడపై బలంగా నరికి నైలంతాడును మెడకు బిగించి హత్య
- సెప్టిక్ ట్యాంక్‌లో శవాన్ని వేసిన నిందితులు
- వివరాలు వెల్లడించిన డీఎస్పీ పనగంటి వెంకటగిరి

హాలియా, మార్చి 11 (మనం న్యూస్) : తన భార్యతో అక్రమ సంబంధం పెట్టుకున్నా డని ఓ వ్యక్తిని దారుణంగా కత్తితో పొడిచి చంపిన సంఘ టన త్రిపురారం మండలం అంజనపల్లి గ్రామంలో ఈ నెల 5వ తేదీన చోటు చేసుకుంది. డీఎస్పీ పనగంటి వెంకటగిరి శనివారం విలేకరుల సమావేశంలో తెలిపిన వివరాల ప్రకారం... త్రిపురారం మండలం అంజనపల్లి గ్రామానికి చెందిన ఎర్రగొర్ల సతీష్ తన తమ్ముడు ఎర్రగొర్ల నగేష్ (27) ఈ నెల 5న రాత్రి భోజనం చేసిన తర్వాత సుమారు రాత్రి 11 గంటల సమయంలో ఏదో ఫోన్ కాల్ రాగా ఫోన్ మాట్లాడాడని, తర్వాత ఉదయం లేచి చూడగా నగేష్ కనిపించలేదని, చుట్టు ప్రక్కల,తెలిసినఇండ్లలో,బంధువులఇండ్లలో వెతికినా తన ఆచూకీ లభించలేదని త్రిపురారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు మ్యాన్ మిసింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించగా, దర్యాప్తులో భాగంగా అంజనపల్లి గ్రామస్థుడైన కంచిగట్ల శ్రీనివాస్ (తండ్రి) సైదయ్య అనే అనుమానితుని పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చి విచారించగా ఎర్రగొర్ల నగేష్‌ను తాను, తన భార్య ఇద్దరు కలిసి చంపామని నేరం అంగీకరించాడు. ఎందుకని వివరాలు తెలుసుకొ నగా..... నగేష్ గత కొంత కాలంగా తన భార్యతో చనువుగా ఉంటూ తన భార్యతో అక్రమ సంబంధం పెట్టుకున్నాడు. ఇట్టి విషయాన్ని పలుమార్లు వద్దని చెప్పినా వినకుండా తన తీరు మార్చుకోలేదు. దీంతో శ్రీనివాస్ కక్ష పెంచుకొని ఎలాగైనా అంతం చేయాలని పథకం ప్రకారం ఈ నెల 5వ తేదీన రాత్రి సమయంలో తన భార్య ద్వారా నగేష్‌కు ఫోన్ చేయించాడు. తాను పొలం దగ్గరకు వెళ్ళాడని చెప్పి నమ్మించి ఇంటికి పిలిపించి పథకం ప్రకారం తన భార్యను బెడ్‌పై కూర్చోబెట్టి తన కోసం ఎదురుచూస్తున్నట్లు చేసి నగేష్ ఇంట్లోకి రాగానే తనతో తెచ్చుకున్న కత్తిని నగేష్ ఎడమవైపు మెడపై బలంగా నరకగా తన ఎడమ చేయిని అడ్డు పెట్టగా ఎడమ చేతి మణికట్టు కింది భాగంలో బలమైన గాయమైంది. ఇంతలో నగేష్ అరుస్తాడేమోనని ఇంకా ప్రాణం పోలేదని తాను తన భార్య ఇద్దరు కలిసి వారి ఇంట్లో ఉన్న నైలంతాడును నగేష్ మెడ చుట్టూ రెండు సార్లు చుట్టి బలంగా గుంజి ప్రాణం పోయిందని నిర్ధారి ంచకొని నైలం తాడును ముడివేసి బిగించి శవాన్ని తాను, తన భార్య ఇంట్లో నుండి బయటకు తీసుకొచ్చి వారి ఇంటి ముందు ఉన్న సెప్టిక్ ట్యాంక్ మూతను గడ్డపారతో తీసివేసి సెప్టిక్ ట్యాంక్‌లో నగేష్ శవం వేశారు. తర్వాత ఇంట్లోకి వచ్చి చూడగా ఇంట్లో ఉన్న బెడ్ రక్తపు మరకలు పడగా, ఆ కవర్‌ను, కొడవలితో కట్ చేసి దాంతో పాటు అతన్ని చంపేటప్పుడు తనకు బట్టలకు, తన భార్య బట్టలకు రక్తం మరకలు అంటగా వాటిని కూడా తీసివేసి అన్ని కలిసి సెప్టిక్ ట్యాంకులో పడవేశారు. ఇంట్లో ఉన్న రక్తం మరకలను తాను, తన భార్య కడుగుతుంటే నగేష్ సెల్‌ఫోన్ దొరికింది. దీంతో సెల్ ఫోన్‌ను, గడప దగ్గర విడిచిపెట్టిన చెప్పులను సెప్టిక్ ట్యాంకులో పడవేశారు. నగేష్‌ను చంపే క్రమంలో తన భార్య వారి ఇంట్లో ఉన్న ఒక కర్రతో తల మీద కొట్టింది. ఆ కర్రను ఇంట్లో వంట రూమ్‌లో గ్యాస్ వెనుక, బండ వెనుక భాగంలో దాచిపెట్టారు. తాను నగేష్‌ను నరికిన కత్తిని వంట గదిలో వడ్ల బస్తాల వెనకాల శుభ్రంగా కడిగి దాచి పెట్టామని ఒప్పుకు న్నారు. హత్యకు ఉపయోగి ంచిన ఆయుధాలను స్వాధీనం చేసుకొని అతని వాంగ్మూలం ప్రకారం మర్డర్ కేసుగా నమోదు చేసి దర్యాప్తు క్రమంలో నేరస్థురాలైన శ్రీనివాస్ భార్య మీనాక్షిని అదుపులోకి తీసుకొని విచారించగా నేరం ఒప్పుకుంది.ఆమెవద్ద సెల్‌ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితులు ఇద్దరిని రిమా ండ్ నిమిత్తం కోర్టు నందు హాజరుప రిచారు. ఇట్టి కేసును ఛేధించిన హాలియా సీఐ గాంధీనాయక్, ఎస్ఐ జి. శోభన్‌బాబు, వీరితో పాటు పోలీస్ సిబ్బంది రవి, శ్రావణ్‌కుమార్, శ్రీనివాస్, రాము, శ్రీనులను అధికారులు అభినందించారు.

## ఛాంబర్ ఆఫ్ కామర్స్ కమిటీ మీటింగ్ లో పాల్గొన్న మంత్రి, ఎమ్మెల్యేలు





వరంగల్ టౌన్, మార్చి 11, మనం న్యూస్ : రెవెన్యూ గెస్ట్ హౌస్ లో శనివారం ఎనుమాముల మార్కెటింగ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ కమిటీ మీటింగ్ లో పంచాయితీ రాజ్ శాఖ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు తూర్పు ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్, వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్, జిల్లా కలెక్టర్ డాక్టర్ బి గోపి తోపాటు ఛాంబర్ ఆఫ్ కామర్స్ కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు.

## లుక్ అండ్ లెర్న్ అంశంపై సెమినార్‌లో పాల్గొన్న మేయర్



వరంగల్ కాశీబుగ్గ, మార్చి 11, మనం న్యూస్ : వరంగల్ నగరం లోని ఎల్‌బి నగర్ ఉర్దూ భవన్ షాదీ ఖానా లో మహిళా దినోత్సవం సందర్భంగా నాజియా ఉజ్ జమా, రాఘవి రెడ్డి ల నేతత్వంలో లుక్ అండ్ లెర్న్ అంశంపై జరిగిన సెమినార్ లో నగర మేయర్ గుండు సుధారాణి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రిజ్వాన శమీమ్ మసూద్, కార్పొరేటర్లు గుండు చందన, రాజలి విజయశ్రీ, ఆడెపు స్వప్న, వరంగంటి అరుణ కుమారి, తూర్పటి సులోచన, ఇతర మహిళలు పాల్గొన్నారు.

## కట్టంగూర్ పోలీస్ స్టేషన్ సందర్శించిన జిల్లా ఎస్పీ అపూర్వరావు



నల్లగొండ, మార్చి 11 (మనం ప్రతినిధి): నేడు కట్టంగూర్ పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ గారు సందర్శించి పోలీస్ స్టేషన్ లో సిబ్బంది పని తీరు గురించి యస్.ఐ గారిని అడిగి తెలుసుకొని రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ లో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని క్రైమ్ రేటు ను మరింత తగ్గించేందుకు కృషి చేయాలని, కేసులను త్వరిత గతిన పూర్తిచేసి భాదితులకు తగు న్యాయం జరిగేలా పనిచేయాలని ఆదేశించారు.హైవే వెంట ఎక్కువగా రోడ్ ప్రమాదాలు జరగే స్పాట్ లను గుర్తించి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ప్రతి రోజు ప్రమాదాల నివారణ కొరకు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టుల ఓవర్ స్పీడ్, పరిమితికి మించి ప్రయాణించే వాహనాల పైన స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించాలని అన్నారు. దొంగతనాలు జరగకుండా పగలు,రాత్రి గట్టి పెట్రోలింగ్ నిర్వహించాలని, గ్రామాలలో ప్రధాన కూడలిలలో సి.సి కెమెరాల ఏర్పాటు చేసుకునేలా ప్రజలకు, వ్యాపార సముదాయాల నిర్వహులకు అవగాహన పెంచాలని, ఆన్‌లైన్ సైబర్ నేరాల పట్ల ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తూ ప్రచారం చేయాలని ఆదేశించారు. హైవే వెంట అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా అక్రమ గంజాయి, పీడీఎస్ రైస్,జూదం లాంటి కార్యకలాపాల పైన అను నిత్యం నిఘా ఏర్పాటు చేసి నిత్యం తనిఖీలు నిర్వహించాలని అన్నారు. పగలు రాత్రి గట్టి పెట్రోలింగ్ మరియు బీట్లు నిర్వహించాలని బ్లూకోర్ట్స్, పెట్రో మొబైల్ పోలీసు సిబ్బంది అనుక్షణం ప్రజలకు అందుబాటులో ఉంటూ డయల్ 100 ఫిర్యాదులపై వెంటనే స్పందించి ఆపదలో ఉన్న వారిని తక్షణమే ఆదుకొవాలని అన్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదు దారులతో మర్యాద పూర్వకంగా వ్యవహరించి బాధితులకు తగు న్యాయం జరిగేలా పోలీస్ సిబ్బంది పనిచేయాలని, సామాన్యుడు పోలీస్ స్టేషన్ కి వస్తే న్యాయం జరుగుతుంది అనే నమ్మకం కలగజేసేల పని చేయాలని, అప్పుడే ప్రజలలో పోలీస్ శాఖ పైన నమ్మకం కలుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో యస్.పి గారి వెంట నల్లగొండ డి.యస్.పి నరసింహ రెడ్డి, శాలిగౌరరం సిఐ రాఘవ రావు,యస్.ఐ విజయ్ కుమార్ పోలీస్ స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

## బండి సంజయ్ వెంటనే క్షమాపణ చెప్పాలి

### ప్రభుత్వ చీఫ్ విప్, పశ్చిమ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్

కాజీపేట, మార్చి 11, మనం న్యూస్ : మాజీ ఎంపీ, ఎమ్మెల్సీ, భారత జాగతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితపై బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలపై వెంటనే క్షమాపణ చెప్పాలని ప్రభుత్వ చీఫ్ విప్, పశ్చిమ శాసన సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ డిమాండ్ చేశారు. కాజీపేట చౌరస్తాలో శనివారం టిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ దిష్టిబొమ్మను తగలబెట్టి, ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వినయ్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ కవితని ఉద్దేశించి తెలంగాణ సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ రోజుల్లో రౌడీలు, గుండాలు వాడే ఇటువంటి బాషా ఒక పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు వాడడం సిగ్గు చేటు అన్నారు. కవితపై చేసిన వ్యాఖ్యలకు రాష్ట్ర వ్యాప్తంగా నిరసన తెలియజేయడం జరుగుతుందని, బీజేపీ ప్రభుత్వం ఉద్దేశపూర్వకం గానే దర్యాప్తు సంస్థలను చెప్పు చేతల్లో పెట్టుకొని బీఆర్ఎస్ నేతలను టార్గెట్ చేస్తోందని అన్నారు. బీఆర్ఎస్ పార్టీకి, ఎమ్మెల్సీ కవితకి చట్టాలపై గౌరవం ఉందని, అందుకే విచారణకు హాజరయ్యారని తెలిపారు. మహిళ ఎమ్మెల్సీ కవితపై విచారణ ముమ్మాటికీ కక్ష సాధింపు చర్య అన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్, మాజీ కుడా చైర్మన్ మర్రి యాదవ రెడ్డి, కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

- మహిళా సంక్షేమానికి, సంరక్షణకు పెద్ద పీట వేస్తున్న సీఎం కేసీఆర్
- కాజీపేట, ఖిలా వరంగల్ మండలాలకు చెందిన మహిళలను సత్కరించిన ఎమ్మెల్యే అరూరి
- అరూరి గట్టుమల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాల పోటీల విజేతలకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే





వరంగల్, మార్చి 11, మనం ప్రతినిధి : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మడికొండలోని రాజ రాజేశ్వరి గార్డెన్స్ లో కాజీపేట, ఖిలా వరంగల్ మండలాలకు చెందిన మహిళ ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు, వివిధ రంగాలలో పని చేస్తున్న మహిళలతో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు బీఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అరూరి గట్టుమల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళలకు నిర్వహించిన సంక్రాంతి సంబరాల ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. మహిళా ప్రజా ప్రతినిధులను, అన్ని శాఖల మహిళా అధికారులను, సిబ్బందిని ఎమ్మెల్యే ప్రత్యేకంగా శాలువాతో సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు సమాజంలో పురుషులతో సమానంగా గౌరవించబడి నప్పుడే సమాజం అన్నీ రంగాలలో అభివద్ధి చెందుతుం దని అన్నారు. ఏ సమాజంలో అయితే స్త్రీలు గౌరవించబడతారో ఆ సమాజం నాగరికంగా అభివద్ధి చెందినట్లని పేర్కొన్నారు. స్త్రీలను, బాలికలను సమున్నతంగా గౌరవించి వారిని ఆదరించడం ప్రతి పురుషుడి యొక్క కనీస ధర్మమని తెలిపారు. స్త్రీలు, తమ కుటుంభాన్ని వదిలి, తమ ఆశయాలను వదిలి పురుషునికి, పిల్లలకు, కుటుంభానికి తమ సర్వస్వం దారపోసి కుటుంభాన్ని తమ బిడ్డల భావిషత్ ను తీర్చిదిద్దటం కొరకు ఎంతో త్యాగం చేస్తారని అటువంటి స్త్రీలను కించపర్చటం, అగౌరవ పచడం మంచిది కాదని సూచించారు. ఈ విషయాలు దష్టిలో పెట్టుకుని మన ముఖ్యమంత్రి కేసీఆర్ స్త్రీలు అన్ని రంగాలలో ముందుండాలని వారికి సమాజంలో సమాన స్థానం, గౌరవం దొరకాలని గొప్ప ఆలోచనతో ఎన్నో కార్యక్రమాలు రూపకల్పన చేసి చిత్తశుద్ధితో అమలుపరిచి ఆడబిడ్డలలో ఆత్మ స్థైర్యాన్ని నింపుతున్నారని వెల్లడించారు. ముఖ్యమంత్రి శిష్యులుగా ప్రభుత్వంలో ఒక ముఖ్య పాత్రలో ఉన్న మేమందరం కూడా మహిళల అభివద్ధికి శాయశక్తుల కషి చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం తరపున వస్తున్న ప్రతి కార్యక్రమాన్ని మీరు ఎన్నుకున్న ఎమ్మెల్యేగా గడప గడపకు చేరుస్తున్న విషయం మీకు తెలుసని, అంతే గాకుండా మా నాన్న పేరు మీద పెట్టిన ట్రస్ట్ ద్వారా కూడా అనేక కార్యక్ర మాలు చేసి నా శక్తి మేరకు మీ రుణం తీర్చుకుంటున్నాని అన్నారు. అందులో భాగంగా సంక్రాంతి సంబరాల పేరుతో మహిళలకు పెట్టిన ఆటల పోటీలు, స్వయం సహాయక సంఘాల మహా సభలకు కూడా భజనం, వసతి ఏర్పాటు చేయడం, బ్యూటీ పార్లర్ ట్రైనింగ్, హైదరబాద్ తీసుకువెళ్లి ఎన్ఐఆర్‌డి చూపించటం వంటి అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. గడిచిన 8 సంవత్సరాలలో జరిగిన అభివద్ధి చూడండి, మీ ఎమ్మెల్యే మీకు నిత్యం అందుబాటులో ఉంటూ మీ సమస్యల పరిష్కారానికి చేస్తున్న కషి చూడండి ఎన్నికల వేల వచ్చే కొత్త బిచ్చగాళ్ల మాటలకు విజ్ఞులైన మహిళలు మోసపోవద్దు అన్ని సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా నా కషి కొనసాగుతూనే ఉంటది అందుకు కావాల్సింది మీ సహకారం, మీ ఆశీస్సులు మాత్రమేనని కోరారు. జిల్లా రైతు బందు సమితి అధ్యక్షురాలు లలితా యాదవ్, కార్పొరేటర్లు, మహిళా ప్రజా ప్రతిని ధులు, అన్ని శాఖల మహిళా అధికారులు, సిబ్బంది, మహిళలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### మట్టెవాడలో...

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఉమెన్ డాక్టర్స్ వింగ్ (ఐఎంఏడబ్ల్యూడిడబ్ల్యూ) ఆధ్వర్యంలో శనివారం వరంగల్‌లోనిఐఎంఏ హాల్‌లో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహా నగర పాలక సంస్థ మేయర్ గుండు సుధారాణి హాజరైనారు. ఇట్టి కార్యక్రమంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఉమేన్ డాక్టర్స్ వింగ్ ప్రెసిడెంట్ డా సంధ్యారాణి, ఐఎంఏ స్టేట్ ప్రెసిడెంట్ డా రాకేష్, డా కస్తూరి ప్రమీల, డా అంజని దేవి, డా స్వప్న, డా భాగ్యలక్ష్మి, డా రాధిక, నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.





# ఘనంగా జెవివి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

మరిపెడ, మార్చి 11 (మనం న్యూస్): జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సమతా కన్వీనర్ ఎర్రం రెడ్డి ఉమాదేవి అధ్యక్షతన స్థానిక సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కళాశాలలో ఏర్పాటుచేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన కొత్త లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మహిళలు ఉద్యమాల ద్వారా అనేక హక్కులు సాధించుకున్న ప్పటికీ, సమాజంలో ఇంకా పురుషాధిత్యము నడుస్తున్నదని, పార్లమెంటులో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ బిల్లు ఇప్పటికీ వాయిదా వేయబడి ఉన్నదని, మహిళలు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహి స్తున్న ప్పటికీ ప్రజా ప్రాతినిధ్యంలో వెనుకబడి ఉన్నారన్నారు. కావున సాధించాల్సిన హక్కుల కోసం శాస్త్రీయ సమాజం కోసంమహిళలు ఉద్యమించాల్సిన అవసరం ఉందని ఉద్ఘాటించారు. విశిష్ట అతిది ఎలక్ట్రిసిటీ డి ఈ సునీత మాట్లాడుతూ మహిళలు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా, చైతన్యవంతులు. కావాల న్నారు. సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కళాశాల ప్రిన్సిపాల్ పి రూపా దేవి మాట్లాడుతూ, స్త్రీలు నైపుణ్యాలు పెంచుకొని ఉత్పత్తిలో భాగం కావాలన్నారు.తద్వారా దేశం ఆర్థికంగా ముందుకెళ్లాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వివిధ పోటీలలో పాల్గొన్న అభ్యర్థులకు ప్రముఖ పారిశ్రామికవేత్త వేమిశెట్టి కిషోర్ సహకారంతో అతిథులచే బహుమతులు అందజేశారు.

అనంతరం ఇటీవల రిటైర్డ్ అయి మహబూబాబాద్ వచ్చిన సంద ర్భంగా రిటైర్డ్ ప్రొఫెసర్ కొత్త లక్ష్మారెడ్డిని జెవివి బాధ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తడక మల్ల బ్రహ్మం, లింగంపల్లి దయానంద్, కోశాధికారి సాహితీ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు మైస నాగయ్య,ప్రతాపని మంగ పతిరావు, ఉపాధ్యక్షులు లలిత, వాణి, మహబూబా బాద్ మండల అధ్యక్షులు బండి రజత నరేందర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి, తేలుకుంట్ల సునీత, కురవి మండల కార్యదర్శి రాధారపు సునీత, సమతా కన్వీనర్ ఇమ్మడి సునీత, జంపాల యాకయ్య, ఆగుర్తి సురేష్, ప్రముఖ గాయకులు వేముల అయోధ్య రామయ్య రాచకొండ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## గౌడకులస్తులంతా ఏకతాటిపైకి రావాలి

**- ఫార్మర్స్ ఫస్ట్ ఫౌండేషన్ ఛైర్మన్ చక్రధర్‌గౌడ్**

చిన్నకోడూరు, మార్చి 11, మనం న్యూస్ః గీతా కార్మికులంతా ఏకతాటిపైకి వచ్చి గౌడ సామాజిక వర్గాన్ని అభివృద్ధి చేసుకునేందుకు కలిసి రావాలని ఫార్మర్స్ ఫస్ట్ ఫౌండేషన్ ఛైర్మన్ చక్రధర్ గౌడ్ అన్నారు. చిన్నకోడూరు మండల పెద్దకోడూరు గ్రామంలో శనివారం 130 మంది గీతా కార్మికులకు రూ.5 లక్షల ప్రమాదబీమా బాండ్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు గౌడ కులస్తులను పట్టించుకోవడం లేదని, గీతా కార్మికులు వృత్తి ద్వారానే జీవనం సాగిస్తున్నారన్నారు. అత్యంత ప్రమాదకరమైన వృత్తి చేపట్టే గీతన్నలకు ప్రభుత్వం ప్రమాదబీమా కల్పించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. గీతా కార్మికుల ఐక్యత కోసమే ప్రమాద బీమాను కల్పించడం జరుగుతుందన్నారు. గ్రామాల్లో గీతా కార్మికులకు ఐదు వేల బాండ్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. అనంతరం గ్రామంలోని పలు సమస్యలను గౌడ కులస్తులు చక్రధర్‌గౌడ్‌కు వివరించగా త్వరలోనే సమస్యలకు పరిష్కార మార్గం వెతుకుదామన్నారు. ఈ కార్యక్రమంలో ఫార్మర్స్ ఫస్ట్ ఫౌండేషన్ డైరెక్టర్ ఆరోషిక రెడ్డి, గౌడ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్న ఆలయ ధర్మకర్తల మండలి సమావేశం

కొమురవెల్లి, మార్చి 11, మనం న్యూస్ః శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయ ధర్మకర్తల మండలి సమావేశాన్ని మండలి ఛైర్మన్ గీస బిక్షపతి అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశంలో జాతర బ్రహ్మోత్సవాల ముగింపు ఏర్పాట్లు, టిటిడి ప్రహరీగోడ వెంబడి షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం, సూతిమాను గుండు వద్ద త్రిశూలం, ఢమరుకం ఏర్పాటు, 50 గదుల ధర్మశాలలకు వైద్య సదుపాయం, ఓహెచ్‌ఆర్ వాటర్ ట్యాంక్, కొత్త బుకింగ్ కార్యాలయంపై మొదటి అంతస్తు నిర్మాణం, ఎల్లమ్మ అమ్మవారి దేవాలయ రోడ్డుకు ఆర్చిగేటు నిర్మాణం, రాతిగీరల మండపం వద్ద వాహన పూజలు నిర్వహణతోపాటు దేవాలయ భద్రతలోఓ భాగంగా ఆరుమంది ప్రైవేటు సెక్యూరిటీ గార్డుల ఏర్పాటుకు ధర్మకర్తలి మండలి తీర్మాణం చేసింది. ఈ సమావేశంలో దేవాలయ కార్యనిర్వహణాధికారి బాలాజీ, ధర్మకర్తలు నర్ర రఘువీరారెడ్డి, చెట్కూరి తిరుపతి, కాసర్ల కనకరాజు, ఎర్రగొల్ల మల్లేశ్, కందుకూరి సిద్ధిలింగం, కొంగరి గిరిధర్, గడ్డం మహేష్ యాదవ్, పచ్చిమడ్ల సిద్ధిరాములు గౌడ్, సూటిపల్లి బుచ్చిరెడ్డి, నమిరెడ్డి సౌజన్య, మహాదేవుని మల్లికార్జున్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## నిరసనల సెగ

మహబూబాబాద్ టౌన్, మార్చి 11 (మనం న్యూస్) : మహబూబాబాద్ జిల్లా కేంద్రం లోని నెహ్రూ సెంటర్‌లో ఎమ్మెల్సీ కవిత పై బి.జే.పి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను ని ర్వహిస్తూ భారాసా శ్రేణులు నిరసన తెలిపారు.మహిళలు బండి. సంజయ్ ఫ్లెక్సీ ని చెప్పుల తో కొట్టారు. బండి సంజయ్ ఖబర్దార్ , మోడీ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా భారాసా కౌన్సిలర్ శ్రీ దేవి మాట్లాడుతూ.. భాజపా రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఎమ్మె ల్సీ కవిత పై చేసిన వ్యాఖ్యలు మహిళా లోకాన్ని కించపరిచే విధంగా ఉన్నాయని వెంటనే, ఆ మాటలు వెనకు తీసుకొని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బండి సంజయ్‌ని తెలంగాణలో తిరగనివ్వమని ,తరిమి తరిమి కొడతామని హెచ్చరించారు.

## వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో బైకిస్టులకు గాయాలు

మరిపెడ, మార్చి 11 (మనం న్యూస్) : కారు బైకును ఢీకొట్టిన ప్రమాదంలో ఒకరికి, డివైడర్ను ఢీకొని మరో బైకిస్టుకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటనలు మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలో శనివారం జరిగాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మరిపెడ మండలం దారవత్ తండాకు చెందిన నవీన్ సొంత పని నిమిత్తం శుక్రవారం మండల కేంద్రానికి వచ్చాడు. అనంతరం అర్ధరాత్రి దాటాకా తిరిగి ఇంటికి వెళ్తుండగా బైకు అదుపు తప్పి ప్రమాదవశాత్తు లోక్య తండా శివారులో జాతీయ రహదారి 365పై డివైడర్ను ఢీకొట్టింది.

శనివారం జరిగిన మరో ఘటనలో నర్సింహులపేట మండలం లోక్యతండా గ్రామ పంచాయతీ పరిధిలోని మమోజీ తండాకు చెందిన రమేష్కు తీవ్రగాయాలయ్యాయి. రమేష్ పని నిమిత్తం మరిపెడ వైపునకు వస్తుండగా కారు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో రమేష్ కాలువిరగ్గా స్థానికులు పోలీసులకు, 108కు సమాచారం అందించి ఆస్పత్రికి తరలించారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ సాధన కోసం ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలి

గార్ల, మార్చి 11 (మనం న్యూస్): కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటు సాధన కొరకు ప్రతి కార్యకర్త సైనికుల పని చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చంద్రా రెడ్డి పిలుపునిచ్చారు. టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి చేపట్టిన హత్ సే హత్ జోడో పాదయాత్ర కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు అధ్యక్షతన శనివారం నాడు గోపాలపురం గ్రామంలో జిల్లా అధ్యక్షులు భరత్ చంద్రా రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల కష్టాలను తెలుసుకొని వారికి అండగా ఉండి భరోసా కల్పించేందుకు పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి హత్ సే హత్ జోడో పాదయాత్రను ప్రారంభించారని పేర్కొన్నారు. ఇదే ఉత్తేజంతో ప్రతి గ్రామంలో గడపగడపకు రాహుల్ గాంధీ సందేశాన్ని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలందరం చేరవేసి రాబోయే రోజుల్లో జరిగే ఎన్నికలలో రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీని కేంద్రంలో బిజెపి పార్టీని ఓడించి కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కంకణ బద్ధులై సైనికులాగా పని చేయాలని కోరారు.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రూపాయల ఋణమాఫీ చేస్తుందని వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వాలని



ఆయన ప్రజలను కోరారు.హత్ సే హత్ జోడో పాదయాత్ర మండలంలో ఏప్రిల్ 6 వరకు ప్రతీ గ్రామంలో నిర్వహించి ప్రజల సమస్యలను తెలుసుకోవడం జరుగుతుందని అన్నారు. గోపాలపురం గ్రామంలో జరిగిన హత్ సే హత్ జోడో పాదయాత్రకు దాదాపు 200 మంది పాల్గనడం కాంగ్రెస్ కు శుభపరిమా నమని, పెద్ద మొత్తంలో జన సమీకరణకు కృషి చేసి మండల అధ్యక్షులు ధనియాకుల రామా రావును జిల్లా అధ్యక్షులు భరత్ చంద్రా రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చీమల వెంకటేశ్వర్లు,డాక్టర్ రామచంద్ర నాయక్, కారెపల్లి జడ్పిటిసి సభ్యులు ప్రవీణ్, ఉపాధ్యాయ సంఘం నేత అజ్మీర శంకర్ నాయక్, గోపాలపురం ఎంపిటీసి ధనియాకుల రాజ కుమారి, మండల సీనియర్ నాయకులు జవ్వాజి శ్రీను, మండ రాము గౌడ్, గోపాలపురం యూత్ అధ్యక్షులు గోసు నాగేష్, గోపాలపురం గ్రామ శాఖ అధ్యక్షులు గోసు కోటేష్,ఎర్రగడ్డ శ్రీనివాస్, ప్రసాద్ ,సోషల్ మీడియా కోఆర్డినేటర్ నవీన్, శారద తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 5న ఛలో ఢిల్లీ

చేర్యాల, మార్చి 11, మనం న్యూస్ః కేంద్రంలోని బీజేపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, కూలీల, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటించేందుకు సిఐటియు, అఖిలభారత రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఏప్రిల్ 5న ఢిల్లీలో జరిగే మహా ర్యాలీని జయప్రదం చేయాలని సిఐటియు రైతుసంఘం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు దాసరి కళావతి, రాళ్లబండి శశిధర్, శెట్టిపల్లి సత్తిరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం చేర్యాల మండల కేంద్రంలోని వాసవి గార్డెన్‌లో సిఐటియు రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో గొర్రె శ్రీనివాస్ అధ్యక్షతన మండల సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులు, వ్యవసాయ కూలీలు, రైతులు బీజేపి ప్రభుత్వ విధానాల వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. మతోన్మాద అనుకూల విధానాలను రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను తక్షణం విరమించుకోవాలని ఈ విధానాలు ఇలాగే కొనసాగితే దేశంలో కార్మికుల, రైతుల ప్రజల మనుగడ సాగదన్నారు. లౌకిక ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం ఏప్రిల్ 5న జరిగే మహా ర్యాలీని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ




కార్యక్రమంలో రైతుసంఘం సీనియర్ నాయకులు నక్కల యాదవరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షలుఉ కొంగరి వెంకటమావో, బండకింది అరుణ్‌కుమార్, రాళ్లబండి నాగరాజు, సిఐటియు నాయకులు రాళ్లబండి భాస్కర్, రేపాక కుమార్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్‌తోనే గ్రామాల అభివృద్ధి

గార్ల, మార్చి 11 (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిప్రదాత అపర భగీరధుడు అయిన ముఖ్యమంత్రి కెసిఆర్ తోనే గ్రామాల అభివృద్ధి జరుగుతున్నదని కోట్యా నాయక్ తండా గ్రామ పంచాయతీ సర్పంచ్ బానోత్ శ్రీను పేర్కొన్నారు. శనివారం నాడు మండల పరిధిలోని కోట్యా నాయక్ తండా, ముత్తి తండా గ్రామాలలో ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ నిధులు 10 లక్షల వేయంతో కూడిన సిసి రోడ్లకు సర్పంచ్ బానోత్ శ్రీను శంఖుస్థాపన నిర్వహించినారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నట్టు



పేర్కొన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని రానున్న ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీని రాష్ట్ర ప్రజలు అత్యంత భారీ మెజారిటీతో గెలిపించబోతు న్నారని అన్నారు. తండాల పల్లెల అభివృద్ధికి నిధుల మంజూరుకి కృషి చేసిన ఎమ్మెల్యే హరి ప్రియకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్ నాయక్, ఉప సర్పంచ్ మూడు లక్ష్మీ, ఎంపిటీసి మన్నెపల్ల సుగుణ దేవి సైదయ్య, వార్డు సభ్యులు గుగులోత్ భావ్ సింగ్, గుగులోత్ శంకర్, ధరావత్ మాళ్ళు, ఆంగోత్ జంకు,కార్యదర్శి భూక్య వెంకటేష్, గ్రామ పెద్దలు భూక్య హర్జి, భీమా,వీరన్న నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేట

## పెద్దమ్మతల్లి ఆశీస్సులతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి

**- శాసన మండలి డిప్యూటీ ఛైర్మన్ బండ ప్రకాష్**



కొండపాక, మార్చి 11, మనం న్యూస్ : పెద్దమ్మతల్లి ఆశీస్సులతో రాష్ట్రం అన్ని విధాలుగా సుభిక్షంగా ఉండాలని శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ బండా ప్రకాష్ అన్నారు. కుకునూరుపల్లి మండలం లకుడారం శివారులోని కోలోనివంపు గ్రామంలో శనివారం జరిగిన పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాల్లో ఆయన పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి సాధిస్తుందన్నారు. సీఎం కేసీఆర్ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల శ్రేయస్సు కోసం కృషి చేస్తున్నారన్నారు. సీఎం ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందన్నారు. ముదిరాజ్ కులస్తులు రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి రాష్ట్ర సభ్యులు దేవి రవిందర్, కందూరి ఐలయ్య, నాచారం దేవస్థాన కమిటీ మాజీ ఛైర్మన్ కొట్టాల యాదగిరి, మార్కుక్ మండల బిసి సెల్ అధ్యక్షులు మేకల కనకయ్య, డాక్టర్ నర్సింలు, బిఆర్ఎస్ నాయకులు మల్లేశం, ఈగ స్వామి, దేవి నరిసలు, సంతోష్, కొత్త బాలకృష్ణ, కంకణాల నరేష్, సాయి గౌడ్, మల్లేష్, ముదిరాజ్ సంఘం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ స్తంభానికి ఢీకొని వ్యక్తి మృతి



కొండపాక, మార్చి 11, మనం న్యూస్ః విద్యుత్ స్తంభానికి మోటార్ సైకిల్ ఢీ కొని వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే కొండపాక మండలం సిరిసినగండ్ల గ్రామానికి చెందిన వెంకటయ్య (45) అనే వ్యక్తి మోటార్ సైకిల్‌పై వెళ్తూ విద్యుత్ స్తంభానికి ఢీ కొట్టడంతో అక్కడిక క్కడే మృతిచెందాడు. వెంకటయ్య గిరాయిపల్లి నుండి స్వగ్రామానికి మోటార్ సైకిల్‌పై తిరిగి వస్తుండగా ప్రమాదవశాత్తు సిరిసినగండ్ల శివారులో విద్యుత్ స్తంభానికి ఢీ కొట్టాడు. దీంతో అతనికి తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. త్రీ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## బండ ప్రకాష్‌ను సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు



చేర్యాల, మార్చి 11, మనం న్యూస్ః చేర్యాల పట్టణంలోని ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో గడి తోటలో పెద్దమ్మ, పోచమ్మ దేవతల పండుగ సందర్భంగా హాజరైన తెలంగాణ శాసన మండలి డిప్యూటీ ఛైర్మన్ బండ ప్రకాష్‌ను చేర్యాల బిఆర్ఎస్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో సన్మానించారు. చేర్యాల మున్సిపల్ ఛైర్‌పర్సన్ అంకుగారి స్వరూపారాణి శ్రీధర్‌రెడ్డి, పార్టీ ప్రెసిడెంట్ నాగేశ్వర్‌రావు, ఏఎంసి వైస్ ఛైర్మన్ వెంకట్‌రెడ్డిలు బండ ప్రకాష్‌ను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ మాజీ ఛైర్మన్ ఎం. కిష్టయ్య, కౌన్సిలర్ యాట కనకమ్మ యాదగిరి, టౌన్ జాయింట్ సెక్రటరీ బురగోని తిరుపతిగౌడ్, మహిళా అధ్యక్షురాలు పచ్చిమడ్ల మానస, యూత్ అధ్యక్షులు యాట బిక్షపతి, మంచాల కొండయ్య, మల్లిగారి నర్సింలు, సోషల్ మీడియా ప్రెసిడెంట్ పుల్లన్నగారి రాజు, పచ్చిమడ్ల బాచి తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ వెంటనే క్షమాపణ చెప్పాలి

**- ఎంపిటిసి కవిత డిమాండ్**



జగదేవ్‌పూర్, మార్చి 11, మనం న్యూస్ః బండి సంజయ్‌కు మహిళలపై గౌరవం లేదని, వెంటనే ఎమ్మెల్సీ కవితపై చేసిన వ్యాఖ్యలకు బండి సంజయ్ క్షమాపణ చెప్పాలని ఎంపిటిసి కవిత డిమాండ్ చేశారు. శనివారం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ నాయకురాలు ఎమ్మెల్సీ కవితపై చేసిన వ్యాఖ్యలను బండి సంజయ్ వెంటనే వెనక్కి తీసుకోవాలన్నారు. బిఆర్ఎస్ అధినేత సీఎం కేసీఆర్ రాష్ట్రంలో చేస్తున్న అభివృద్ధి చూడలేక కేసీఆర్‌ను నైతికంగా, రాజకీయంగా ఎదుర్కోలేక ఈడి పేరుతో ఎమ్మెల్యేలపై, ఎమ్మెల్సీ కవితపై దాడులు చేయడం సరికాదన్నారు. తెలంగాణ ప్రజలు బీజేపి చేస్తున్న పనులను వ్యతిరేకిస్తున్నారన్నారు. వెంటనే బండి సంజయ్ ఎమ్మెల్సీ కవితకు క్షమాపణ చెప్పాలని మండల మహిళా విభాగం తరుపున డిమాండ్ చేస్తున్నామన్నారు.

## కవితపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బండి సంజయ్ తన వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలి

మహబూబాబాద్ టౌన్, మార్చి 11 (మనం న్యూస్): ఎమ్మెల్సీ కవితపై బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలు తక్షణమే ఉపసంహరించుకోవాలని పట్టణ జాగృతి యువత అధ్యక్షులు ,న్యాయవాది సింగారపు శ్రీకర్ డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహిళా అని చూడకుండా ఇష్టం వచ్చినట్టు అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు తెలంగాణ మహిళలు తలదించుకునేలా ఉందని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా అనుచిత వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని లేని పక్షంలో తెలంగాణ ప్రజల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.

# మూడో రోజు టీమిండియా రికార్డుల మోత..!

బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా జరుగుతున్న నాలుగో టెస్టు మ్యాచ్లో టీమిండియా రికార్డుల మోత మోగించింది. మూడో రోజు ఆటలో బ్యాటింగ్ చేసిన టీమిండియా బ్యాటర్లు కీలక మైలురాళ్లు చేరుకున్నారు. ఈ విషయం తెలిసిన అభిమానులు తెగ సంతోషిస్తున్నారు. తమ అభిమాన క్రికెటర్లు అద్భుతంగా ఆడటంతో వారి సంతోషానికి హద్దు లేకుండా పోయింది.

**రోహిత్ మరో రికార్డు**

టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ.. మూడో రోజు ఆట మొదలైన కాసేపటికే తన కెరీర్లో కీలకమైన మైలురాయి చేరుకున్నాడు. ప్రస్తుతం మంచి ఫామ్లో ఉన్న అతను తన కెరీర్లో భారత్ తరపున 17 వేల పరుగుల మైలురాయిని దాటాడు. అయితే ఈ సంతోషం ఎక్కువ సేపు నిలవలేదు. వ్యక్తిగత స్కోరు 35 పరుగుల వద్ద అనవసరమైన షాట్కు యత్నించిన రోహిత్.. కునేమన్ బౌలింగ్లో ఎల్బీగా పెవిలియన్ చేరాడు. లేదంటే బ్యాటింగ్కు సహకరిస్తున్న పిచ్పై అతను మరో భారీ స్కోరు



చేయడం గ్యారంటీ అని అంతా అనుకున్నారు.

**గిల్ తొలి టెస్టు శతకం..**

ఇదేంటి? గతేడాది బంగ్లాదేశ్పై శుభ్మన్ గిల్ సెంచరీ చేశాడు కదా అనుకుంటున్నారా? ఇది భారత గడ్డపై గిల్కు మొదటి టెస్టు శతకం. స్వదేశంలో గిల్ రికార్డు అంత గొప్పగా ఏం లేదని విమర్శించిన వారందరి నోళ్లకూ గిల్ తన బ్యాటుతోనే తాళం వేశాడు. అద్భుతమైన బ్యాటింగ్, చూడచక్కని షాట్లతో 128 పరుగులు చేశాడు. అయితే ఆ తర్వాత లియాన్ వేసిన బంతిని సరిగా అంచనా వేయలేక ఎల్బీడబ్ల్యూగా పెవిలియన్ చేరాడు. కానీ అతని సెంచరీ చూసిన వాళ్లు మాత్రం ఫ్యూచర్లో ప్రపంచ క్రికెట్ను ఈ పంజాబ్ కుర్రాడు ఏలతాడని కితాబు ఇచ్చేస్తున్నారు.

**విరాట్ మరో మైలురాయి..**

అహ్మదాబాద్ టెస్టు మూడో రోజు ఆటలో చెప్పుకోవాల్సిన ముఖ్యమైన విషయం విరాట్ కోహ్లీ హాఫ్ సెంచరీనే. సుమారు ఏడాది తర్వాత అతను తొలిసారి హాఫ్ సెంచరీ సాధించాడు. ఇది అతని కెరీర్లో 29వ టెస్టు హాఫ్ సెంచరీ కావడం గమనార్హం. అంతేకాదు, ఈ క్రమంలోనే స్వదేశంలో 4 వేల టెస్టు పరుగుల రికార్డును కూడా చేరుకున్నాడు. అక్కడితే కోహ్లీ రికార్డుల వేట ఆగలేదు. ఆస్ట్రేలియాపై అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్ల జాబితాలో విండీస్ లెజెండ్ బ్రయాన్ లారాను కూడా దాటేశాడు. ఈ జాబితాలో సచిన్ టెండూల్కర్ అగ్రస్థానంలో ఉండగా.. కోహ్లీ రెండో స్థానానికి చేరుకున్నాడు.

## ఆసీస్పై గిల్ సూపర్ సెంచరీ.. భవిష్యత్తు సూపర్ స్టార్ అంటున్న ఫ్యాన్స్!



ఆస్ట్రేలియాతో జరుగుతున్న నాలుగో టెస్టులో టీమిండియా యువ ఓపెనర్ శుభ్మన్ గిల్ చెలరేగాడు. ఇన్నింగ్స్ ఆరంభం నుంచే మంచి కమాండింగ్గా ఆడిన అతను.. తన కెరీర్లో రెండో టెస్టు సెంచరీ పూర్తిచేసుకున్నాడు. మూడో రోజు ఆట మొదలైన తర్వాత చక్కగా బ్యాటింగ్ చేసిన అతను.. ఎక్కడా పొరపాటు చేయకుండా ఇన్నింగ్స్ను ముందుకు తీసుకెళ్లాడు. రోహిత్ శర్మ (35) ఎక్కువ సేపు క్రీజులో నిలవలేదు. భారత్ తరపున 17 వేల పరుగులు పూర్తి చేసుకున్న కాసేపటికే పెవిలియన్ చేరాడు. ఆ తర్వాత ఛటేశ్వర్ పుజారా (42)తో కలిసి గిల్ తన ఇన్నింగ్స్ను ముందుకు తీసుకెళ్లాడు. ఈ క్రమంలోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్న గిల్.. అదే జోరు కొనసాగించాడు. ఎక్కడా పొరపాటు చేయకుండా వీలు చిక్కినప్పుడల్లా బౌండరీలు బాదాడు. ఈ క్రమంలోనే తన కెరీర్లో రెండో టెస్టు సెంచరీ పూర్తి చేసుకున్నాడు. అంతకు ముందు గతేడాది చివర్లో బంగ్లాదేశ్తో జరిగిన టెస్టు సిరీసులో అతను తన తొలి టెస్టు సెంచరీ చేసిన సంగతి తెలి సిందే. ఇలా గిల్ సెంచరీ చేయడం చూసిన ఫ్యాన్స్ చాలా సంతోషిస్తున్నారు. రాహుల్ స్థానంలో గిల్ను తీసుకోవడం ఇందుకే మంచి నిర్ణయం అని అంటున్నారు. రాహుల్ వరుసగా విఫలమైతే.. గిల్ మాత్రం తను ఆడిన మూడో ఇన్నింగ్స్లోనే సెంచరీ చేశాడని మెచ్చు కుంటున్నారు. అయితే కొందరు మాత్రం ఈ పిచ్ పూర్తిగా బ్యాటిం గ్కు అనుకూలిస్తోందని, ఇక్కడ రాహుల్ అయినా రెచ్చిపోయేవాడని విమర్శలు చేస్తున్నారు. కానీ గిల్ అభిమాను లు మాత్రం రాహుల్ కన్నా గిల్ వందరెట్లు బెటర్ అని, ఇలా సెంచరీలు చేసే ఫామ్లో ఉన్నాడు కాబట్టే గిల్ను ఆడించాలని వాదిస్తు న్నారు. ఏదేమైనా గిల్ సెంచరీతో భారత జట్టు కూడా ఆసీస్ చేసిన స్కోరుకు గట్టి పోటీ ఇవ్వడం ఖాయమని తెలుస్తోంది.

## గిల్ సెంచరీ.. కోహ్లీ హాఫ్ సెంచరీ..

# ఆకట్టుకున్న భారత బ్యాటింగ్

ఆస్ట్రేలియాతో జరుగుతున్న నాలుగో టెస్టులో భారత బ్యాటింగ్ లైనప్ చక్కగా రాణించింది. మూడో రోజు ఆట మొదలైన కాసేపటికే రోహిత్ శర్మ (35) అవుటయ్యాడు.

అయితే ఛటేశ్వర్ పుజారా (42) జతకలవడంతో చెలరేగిన శుభ్మన్ గిల్ (128) అద్భుతంగా రాణించాడు. మైదానం నలువైపులా షాట్లు బాదుతూ సెంచరీ సాధించాడు. భారత గడ్డపై ఇదే అతని తొలి టెస్టు శతకం కావడం గమనార్హం.

**స్వదేశంలో తొలి టెస్టు సెంచరీ..**

స్వదేశంలో తొలి సెంచరీ బాదిన గిల్ చాలా సంతోషంగా కనిపించాడు. ఫ్యాన్స్ కూడా గిల్ క్రికెట్ను ఏలడానికి వచ్చాడంటూ ఆనందం వ్యక్తం చేశాడు. అంతేకాదు, ఈ ఏడాదిలో గిల్ చేసిన ఐదో సెంచరీ ఇది. మిగతా భారత బ్యాటర్లు అందరూ కలిసి చేసిన సెంచరీలు కూడా ఐదే కావడం గమనార్హం. ఇది చూస్తేనే గిల్ ఎంత సూపర్ ఫామ్లో ఉన్నాడో అర్థం చేసుకోవచ్చు. గిల్ ఇలా సెంచరీతో ఆకట్టుకున్న కాసేపటికే.. పుజారా పెవిలియన్ చేరాడు. మర్ఫీ వేసిన బంతిని సరిగా అంచనా వేయలేకపోయిన అతను.. ఎల్బీగా పెవిలియన్ చేరాడు.

**కోహ్లీ మరో రికార్డు..**

పుజారా అవుటైన తర్వాత క్రీజులోకి వచ్చిన విరాట్ కోహ్లీ కూడా పూర్తిగా కంట్రోల్లో ఆడాడు. ఆచితూచి ఆడుతూ చెత్త బంతులకు బౌండరీలు బాదుతూ ఆకట్టుకున్నాడు. గిల్, కోహ్లీ మంచి భాగస్వామ్యం నెలకొల్పారు. అయితే కాసేపటికే లియాన్ బౌలింగ్లో బ్యాక్ ఫ్రు డిఫెన్స్



ఆడేందుకు ప్రయత్నించిన గిల్.. ఎల్బీగా పెవిలియన్ చేరాడు.

ఆ తర్వాత జడేజాతో కలిసి ఆడిన కోహ్లీ.. ఏడాది కాలంలో తొలి హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఇది అతని కెరీర్లో 29వ టెస్టు హాఫ్ సెంచరీ కావడం గమనార్హం. ఈ క్రమంలోనే భారత గడ్డపై 4 వేల పరుగులు పూర్తి చేసిన ఆటగాడిగా కూడా కోహ్లీ రికార్డు నెలకొల్పాడు. ప్రస్తుత యాక్టివ్ ప్లేయర్లలో మరెవరూ ఈ ఘనత సాధించలేదు.

**స్మిత్ కెప్టెన్సీ సూపర్..**

ఆసీస్ బౌలర్లలో లియాన్, మర్ఫీ, కునేమన్ చక్కగా బౌలింగ్ చేశారు. పిచ్ నుంచి కొద్దిగా టర్న్ లభిస్తుండటంతో దాన్ని బాగా వాడుకున్నారు. ఈ క్రమంలోనే చాలా టైట్గా బౌలింగ్ చేస్తూ వచ్చారు. రోహిత్ను కునేమన్ అవుట్ చేయగా.. పుజారాను మర్ఫీ, గిల్ను లియాన్ పెవిలియన్ చేర్చారు. మ్యాచ్ మరికాసేపట్లో ముగుస్తుందనగా కొత్త బంతి తీసుకున్న ఆస్ట్రేలియా.. చివర్లో ఒక్క వికెట్ అయినా తీసుకోవాలని భావించింది. కానీ కోహ్లీ, జడేజా సాలిడ్ డిఫెన్స్తో ఆ జట్టుకు ఈ అవకాశం ఇవ్వలేదు. కాగా, ఈ మ్యాచ్లో కూడా స్టీవ్ స్మిత్ తన మార్కు కెప్టెన్సీతో అందరినీ ఆకట్టుకున్నాడు. బౌలర్లకు అనుకూలంగా ఫీల్డింగ్ సెటప్ చేసి, భారత బ్యాటర్లు పరుగులు చేయడానికి చాలా కష్టపడేలా చేశాడు.

## ఈ మ్యాచ్ డ్రా అవడం ఖాయం.. భరత్పై విమర్శలు సరికాదన్న మాజీ లెజెండ్!



భారత్, ఆస్ట్రేలియా మధ్య జరుగుతున్న నాలుగో టెస్టులో ఫలితం తేలడం చాలా కష్టమని, ఈ మ్యాచ్ కచ్చితంగా డ్రా అవుతుందని పాక్ మాజీ లెజెండ్ దానిష్ కనేరియా అంటున్నాడు. అహ్మదాబాద్ వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్ గురించి తన యూట్యూబ్ ఛానెల్లో కనేరియా విశ్లేషించాడు. ఇక్కడి పిచ్ నుంచి బౌలర్లకు అంత గొప్పగా సహకారం లభించడం లేదని, దీంతో ఈ మ్యాచ్లో ఫలితం రావడం అసాధ్యమని అభిప్రాయపడ్డాడు. అదే సమయంలో ఆస్ట్రేలియా కనుక బంతితో చెలరేగితేనే ఫలితం రావొచ్చని వివరించాడు.'ఈ టెస్టు మ్యాచ్ డ్రా దిశగా సాగుతోంది. దీనిలో ఏదైనా ఫలితం వస్తుందని నేను అనుకోవడం లేదు. మూడో రోజు ఆసీస్ బౌలర్లు చెలరేగి, భారత జట్టును తొందరగా ఆలౌట్ చేసేస్తే ఫలితం రావొచ్చు. కానీ ఈ వికెట్ నుంచి బౌలర్లకు ఏ సహకారం దొరకడం లేదు.పెద్దగా టర్న్ కూడా లేదు' అని చెప్పాడు. ఈ మ్యాచ్లో తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా జట్టు ఉస్మాన్ ఖవాజా, కామెరూన్ గ్రీన్ శతకాలతో చెలరేగారు. దీంతో ఆ జట్టు 480 పరుగుల భారీ స్కోరు చేసింది. బదులుగా భారత జట్టులో కూడా శుభ్మన్ గిల్ కూడా సెంచరీ చేశాడు. ఈ మ్యాచ్ ఆరంభంలో ఆసీస్ బ్యాటర్ ట్రావిస్ హెడ్ ఇచ్చిన క్యాచ్ను వికెట్ కీపర్ కేఎస్ భరత్ జారవిడిచాడు. దీంతో అతన్ని నెటిజన్లు తెగ ట్రోల్ చేశారు. దీనిపై కూడా స్పందించిన కనేరియా.. భరత్ అద్భుతంగా వికెట్ కీపింగ్ చేస్తున్నాడని, దీనికి అతన్ని మెచ్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నాడు.'చాలా మంది ఆ కుర్రాడిని విమర్శించారు. అలా చేసుండాల్సింది కాదు. ప్రస్తుతం ప్రపంచంలో ఉన్న అత్యుత్తమ వికెట్ కీపర్లలో అతను కూడా ఒకడు. కామెరూన్ గ్రీన్ను అవుట్ చేయడానికి భరత్ అందుకున్న క్యాచ్ అద్భుతం. చాలా కిందకు వంగి కూర్చున్నాడు. అలా చేయడం అంత ఈజీ కాదు' అని వివరించాడు.

## విమర్శించారని బ్యాటింగ్ పిచ్ చేయడం సరి కాదు: ఆకాశ్ చోప్రా



అహ్మదాబాద్: ఆస్ట్రేలియాతో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో తొలి మూడు టెస్టుకు ఉపయోగించిన స్పిన్ పిచ్లపై విమర్శలు వచ్చిన నేపథ్యంలో చివరి టెస్టుకు ఫ్లాట్ వికెట్ సిద్ధం చేయడం సరికాదని మాజీ ఓపెనర్ ఆకాశ్ చోప్రా అన్నాడు. అహ్మదాబాద్ పిచ్పై ట్విటర్ వేదికగా స్పందించిన ఆకాశ్ చోప్రా.. 'ఒక విపరీతమైన చర్యను సమర్థించడానికి ఎప్పుడూ మరొక విపరీతమైన చర్య కారణంగా లేదా సాకుగా ఉండకూడదు'అని ట్వీట్ చేశాడు. విపరీతమైన టర్నింగ్ ట్రాక్స్పై జరిగిన తొలి మూడు టెస్టు మూడు రోజుల్లోనే ముగిసాయి. ముఖ్యంగా ఇండోర్ వేదికగా జరిగిన మూడో టెస్టో బ్యాటర్లు బెంబేలెత్తిపోయారు. దాంతో ఐసీసీ ఇండోర్ వికెట్కు పూర్ రేటింగ్ ఇచ్చింది. దాంతో నాలుగో టెస్టుకు బ్యాటింగ్ ట్రాక్ను సిద్ధం చేశారు. అహ్మదాబాద్ మైదానంలో రెండో రోజు చివర్లో పది ఓవర్లు మినహా.. ఆసీస్ బ్యాటర్లే పూర్తిగా బ్యాటింగ్ చేశారు. ఏకంగా తొలి ఇన్నింగ్స్లో ఆసీస్ 480 పరుగులు సాధించింది. కానీ, ఇదే పిచ్పై రవిచంద్రన్ అశ్విన్ 6 వికెట్లు తీసి సత్తా చాటాడు. సరైన ప్రాంతంలో బంతులేస్తే వికెట్లు తీయొచ్చని చాటి చెప్పాడు. ఈ మ్యాచ్లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఆసీస్.. ఉస్మాన్ ఖవాజా(180), కామెరూన్ గ్రీన్ (114) సెంచరీలతో తొలి ఇన్నింగ్స్లో 480 పరుగులు చేసింది.రవిచంద్రన్ అశ్విన్ 6 వికెట్లు తీయగా.. మహమ్మద్ షమీ రెండు వికెట్లు పడగొట్టాడు. రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్కు చెరొక వికెట్ దక్కింది. అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన భారత్ ధీటుగా బదులిస్తోంది. శుభ్మన్ గిల్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. హాఫ్ సెంచరీ ముంగిట పుజారా(42) ఔటవ్వగా.. క్రీజులోకి విరాట్ కోహ్లీ వచ్చాడు. 71 ఓవర్లు ముగిసేసరికి భారత్ 2 వికెట్లకు 209 పరుగులు చేసింది.

## దసరాలో నాది ఫుల్ లెంగ్త్ క్యారెక్టర్



నాని హీరోగా శ్రీకాంత్ ఓదెల తెరకెక్కిస్తున్న లేటెస్ట్ భారీ పాన్ ఇండియన్ మాస్ యాక్షన్ మూవీ దసరా. కీర్తి సురేష్ హీరోయిన్గా నటిస్తున్న ఈ మూవీని శ్రీలక్ష్మి వెంకటేశ్వర సినిమాస్ బ్యానర్పై సుధాకర్ చెరుకూరి నిర్మించగా సంతోష్ నారాయణన్ దీనికి సంగీతం అందించారు. ఫస్ట్ లుక్ పోస్టర్స్, సాంగ్స్, టీజర్ తో అందరినీ ఆకట్టుకున్న దసరా థియేటరికల్ ట్రైలర్ మార్చి 14న అలానే మూవీ మార్చి 30న విడుదల కానున్నాయి. ఇక ఈ మూవీలో కీలమైన పాత్ర చేసిన యువ నటుడు దీక్షిత్ శెట్టి మీడియాతో ఆ మూవీ గురించిన పలు అనుభవాలు పంచుకున్నారు. మీట్ క్యూట్ వెబ్ సిరీస్ కోడైరెక్టర్ వినయ్ ఇటీవల దసరా మూవీలో క్యారెక్టర్ కోసం తనని రిఫర్ చేశారని దీక్షిత్ శెట్టి తెలిపారు. మీట్ క్యూట్లో నాని తన నటనను ఎంతో ఇష్టపడ్డాడని, అందుకే దసరాలో తీసుకునేందుకు ఆయన ఆసక్తి చూపారని అన్నారు. దసరాలో నాని సన్నిహితుడిగా సూరి పాత్రలో నేను నటిస్తున్నాను, అలానే ఈ సినిమాలో నాది పూర్తి స్థాయి పాత్ర అని దీక్షిత్ చెప్పారు. దసరా తనకు మరో మూడు సినిమాల్లో అవకాశాలు తెచ్చిపెట్టిందని అన్నారు.తాను తెలంగాణ స్లాంగ్ నేర్చుకున్నానని, సినిమా కోసం తన బాడీ లాంగ్వేజ్ పట్టుకోసం చాలా హోమ్ వర్క్ చేసానని అన్నారు. షూటింగ్ సమయంలో నాని నుంచి చాలా నేర్చుకున్నానని, శ్రీకాంత్ ఓదెల సినిమాలోని సీన్స్ విషయమై తాను కోరుకున్నది సాధించే వరకు రాజీపడరని అన్నారు. తనని నమ్మి దసరా లో కీలకమైన పాత్రను అందించినందుకు నిర్మాత సుధాకర్ గారికి రుణపడి ఉంటానని దీక్షిత్ అన్నారు. కన్నడ ప్రేక్షకులు కూడా దసరా కోసం ఎదురు చూస్తున్నారని, ఈ రోజుల్లో సినిమాలకు భాషాపరమైన అడ్డంకులు లేవని, తప్పకుండా ఈ మూవీ అన్ని భాషల్లో పెద్ద సక్సెస్ అందుకుంటుందని ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేసారు.

## ప్రియాంక చోప్రాకి ఉపాసన థ్యాంక్స్



దిగ్గజ దర్శకుడు ఎస్ ఎస్ రాజమౌళి తెరకెక్కించిన భారీ సినిమా ఆర్ఆర్ఆర్ ఆస్కార్ అవార్డుల బరిలో నిలిచిన సంగతి తెలిసిందే. ఈ చిత్రంలోని నాటు నాటు పాట ఉత్తమ ఒరిజినల్ సాంగ్ విభాగంలో నామినేట్ అయింది. ఈ నెల 12వ తేదీన (భారత్ లో 13) లాస్ ఏంజెల్స్ లోని డాల్బీ థియేటర్ లో అవార్డుల ప్రదానోత్సవం జరగనుంది. ఇప్పటికే రామ్ చరణ్ తేజ్, ఎన్టీఆర్, రాజమౌళి యూఎస్ లో సినిమా ప్రమోషన్స్ లో పాల్గొంటున్నారు. ఐతే, గోల్డెన్ బ్యూటీ ప్రియాంక చోప్రా దక్షిణాసియా చిత్ర పరిశ్రమలకు చెందిన ప్రముఖులకు ప్రీ ఆస్కార్ పార్టీ ఇచ్చింది. ఈ పార్టీకి రామ్ చరణ్, ఎన్టీఆర్ లతో పాటు భారత సినీ ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రియాంక చోప్రాతో కలిసి రామ్ చరణ్, ఉపాసన దంపతులు ఫొటో దిగారు. ఈ ఫోటో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఐతే, ఉపాసన.. ప్రియాంక చోప్రాకి కృతజ్ఞతలు చెబుతూ.. 'హాలీవుడ్ లో ఎల్లప్పుడూ తమ కోసం బాసటగా ఉన్న ఆమెకు థ్యాంక్స్ అని ఉపాసన చెప్పింది.

మనం సినిమా

## సాలిడ్ రెస్పాన్స్‌తో అదరగొడుతున్న రావణాసుర.!




మాస్ మహారాజ రవితేజ నటించిన లాస్ట్ రెండు సినిమాలు కూడా ఒకదాన్ని మించి ఒకటి భారీ హిట్స్ కావడంతో నెక్స్ట్ తన నుంచి రానున్న సినిమాలపై మరిన్ని అంచనాలు ఉన్నాయి. మరి ఈ లిస్ట్ లో రిలీజ్ కి సిద్ధంగా ఉన్న చిత్రాల్లో దర్శకుడు సుధీర్ వర్మ తెరకెక్కించిన ఇంట్రెస్టింగ్ థ్రిల్లర్ చిత్రం రావణాసుర కూడా ఒకటి. అయితే ఈ సినిమా నుంచి రీసెంట్ గా టీజర్ ని రిలీజ్ చేయగా దీనికి క్రేజీ రెస్పాన్స్ కొనసాగుతూ ఉండడం విశేషం. లేటెస్ట్ గా ఈ టీజర్ మరో మాసివ్ మార్క్ 13 మిలియన్ ప్లస్ వ్యూస్ ని క్రాస్ చేసి అదరగొట్టింది. దీనితో ఈ టీజర్ మాస్ మహారాజ్ కెరీర్ లో మరో బిగ్గెస్ట్ వ్యూస్ అందుకున్న టీజర్గా నిలిచి సినిమాపై ఎలాంటి అంచనాలు ఉన్నాయో చూపిస్తుంది. ఇక ఈ సినిమాలో మొత్తం ఆరుగురు హీరోయిన్స్ కనిపించనుండగా యంగ్ హీరో సుశాంత్ కీలక పాత్రలో నటించాడు. అలాగే అభిషేక్ పిక్చర్స్ వారు నిర్మాణం వహించిన ఈ సినిమా ఈ ఏప్రిల్ 7న రిలీజ్ కానుంది.

## బలగం చిత్ర యూనిట్‌కి మెగాస్టార్ స్పెషల్ కంగ్రాట్స్.!



ఇటీవల టాలీవుడ్‌లో రిలీజ్ అయ్యిన ఓ చిత్రం ఆడియెన్స్‌ని ఎంతగానో అలరిస్తూ విమర్శకుల ప్రశంసలు కూడా అందు కున్న చిత్రమే బలగం. ప్రియదర్శి హీరోగా కళ్యాణి హీరోయిన్ గా నటించిన ఈ చిత్రాన్ని ప్రముఖ కమెడి యన్ టిల్లు వేణు దర్శకత్వం వహించాడు. మరి సినిమా రిలీజ్ రోజు నుంచి కూడా మంచి టాక్ మరియు అంతకంతకు మంచి వసూళ్లతో దూసుకెళ్తున్న ఈ సినిమా యూనిట్‌కి లేటెస్ట్‌గా మన టాలీవుడ్ లెజెండరీ హీరో మెగాస్టార్ చిరంజీవి తన స్పెషల్ కంగ్రాట్స్ తెలియజేయడం విశేషం. చిత్ర యూనిట్ ని కలిసి దర్శకుడు వేణుకి ఆప్యాయంగా శాలువా కప్పి సన్మానించి సినిమా అద్భుతంగా ఉందని చాలా చాలా బాగుంది అని సహజంగా సినిమా ఉందని వేణు గతంలో ఓ స్కిట్‌లో కూడా ఈ తరహా చేసాడని గుర్తు చేసుకొని మరీ కొనియాడారు. అలాగే హీరో హీరోయిన్స్‌కి, నిర్మాత దిల్ రాజుకి శుభాకాంక్షలు తెలియజేసారు. దీనితో చిత్ర యూనిట్ అంతా మరింత ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## పవర్‌ఫుల్ లుక్‌లో అదరగొట్టిన పవర్ స్టార్



టాలీవుడ్ స్టార్ యాక్టర్ పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ప్రస్తుతం హీరోగా ఒక్కో సినిమాతో వరుసగా సక్సెస్ లు సొంతం చేసుకుంటూ కెరీర్ పరంగా దూసుకెళ్తున్న సంగతి తెలిసిందే. ఇటీవల ఆయన నటించిన వకీల్ సాబ్, భీమ్లా నాయక్ సినిమాలు రెండూ కూడా సూపర్ సక్సెస్‌లు సొంతం చేసుకుని హీరోగా ఆయన క్రేజ్‌ని మరింతగా పెంచాయి. ప్రస్తుతం క్రిష్‌తో హరిహర వీరమల్లు, సముద్ర ఖనితో వినోదయ సిత్తం మూవీ రీమేక్స్ లో నటిస్తున్నారు పవర్ స్టార్. దాని అనంతరం సుజీత్, హరీష్ శంకర్ ల సినిమాల షూట్స్ లో ఆయన జాయిన్ అవ్వనున్నారు. మరోవైపు రాజకీయాల్లో కూడా ఎంతో యాక్టివ్ గా కొనసాగుతున్న పవన్, మార్చి 14న మచిలీపట్నంలో జరుగనున్న జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొనేందుకు సిద్ధం అవుతున్నారు. అందులో భాగంగా నేడు విజయవాడకి ప్రత్యేక విమానంలో చేరుకున్నారు పవర్ స్టార్. కాగా ఆయన విమానంలో దిగిన ఒక పవర్ఫుల్ పిక్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇక నటుడిగా 27 ఏళ్ళ సినీ ప్రస్థానాన్ని పూర్తి చేసుకుని ఆడియన్స్, ఫ్యాన్స్‌తో పవర్ స్టార్ గా గొప్ప పేరుని అలానే ఎన్నో బ్లాక్ బస్టర్ సక్సెస్‌లని, భారీ క్రేజ్‌ని సొంతం చేసుకుంటూ కొనసాగుతున్నారు. ఇక తమ అభిమాన పవర్ స్టార్ అటు సినిమాల పరంగా అలానే ఇటు రాజకీయాల పరంగా కూడా ఇకపై మరింత సక్సెస్ఫుల్ గా దూసుకెళ్లాలని కోరుతూ పలువురు ఫ్యాన్స్, ఆడియన్స్ సోషల్ మీడియా మాధ్యమాల్లో కామెంట్స్ చేస్తున్నారు.

## మాస్ మీటర్ సాంగ్‌లో కిరణ్ అబ్బవరం




యంగ్ అండ్ ప్రామిసింగ్ హీరో కిరణ్ అబ్బవరం హీరోగా నటించిన చిత్రం వినరో భాగ్యము విష్ణు కథ తో మంచి హిట్ అందుకొని మళ్ళీ ట్రాక్ లోకి రాగ ఇక నెక్స్ట్ అయితే సాలిడ్ మాస్ ట్రీట్ ఇచ్చేందుకు ఈ యంగ్ హీరో రెడీ గా ఉన్నాడు. అయితే ఆ చిత్రమే మీటర్ కాగా ఈ చిత్రాన్ని రమేష్ కాడూరి దర్శకత్వం వహించగా ఈ సినిమా నుంచి వచ్చిన రీసెంట్ టీజర్ తో మంచి అంచనాలు నెలకొన్నాయి. ఇక లేటెస్ట్ గా అయితే ఓ మాస్ సాంగ్ షూట్ లో బిజీగా ఉన్నట్టుగా కిరణ్ అబ్బవరం తమ సెట్స్ నుంచి పోస్ట్ చేసాడు. డిఫరెంట్ కాస్ట్యూమ్స్ తో అయితే తాను కనిపిస్తుండగా బ్యాక్గ్రౌండ్ లో సాంగ్ డాన్సర్స్ కనిపిస్తున్నారు. మరి దీనికి అయితే మాస్ సాంగ్ లోడింగ్ అంటూ కాప్షన్ కూడా పెట్టాడు ఏఈ యంగ్ హీరో. మరి ఈ చిత్రానికి సంగీతం సాయి కార్తీక్ అందిస్తుండగా ఈ సాంగ్ ఎలా ఉంటుందో చూడాలి. అలాగే ఈ చిత్రం ఈ ఏప్రిల్ 7న రిలీజ్ కి సిద్ధంగా ఉంది.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500 037.Telangana state and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.